PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 44 సంచిక : 44 | విజయవాడ, శనివారం 14 సెప్టెంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Saturday 14 September 2024 | Rs

రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు మూసివేత

- మార్చిలో ఒకటి.. తాజాగా మరొకటి
- మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్‌తో కేంద్రం దాగుడుమూతలు

8



ఇండియా-సి 525/10

తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్

కుప్పకూలిన ఇండియా-డి

ఇండియా-ఎ బౌలర్ల ధాటికి 183కు ఆలౌట్

దీటుగా ఆడుతున్న ఇండియా-బి

దులీప్ ట్రోఫీ మ్యాచ్

8

ఉచిత పంటల బీమా ఎత్తివేత

- రైతులపై ప్రీమియం భారం
- ప్రైవేటు కంపెనీల హవా
- కౌలు రైతులకు ధ్రువపత్రాల మెలిక
- కేంద్రం ఆదేశాల ప్రకారమేనన్న కూటమి సర్కార్
- ఈ ఖరీఫ్‌నకు పాత విధానం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ఐదేళ్ల నుంచి కొనసాగుతున్న ఉచిత పంటల బీమాను టిడిపి కూటమి ప్రభుత్వం ఎత్తేసింది. వచ్చే రబీ నుంచి రైతులు తమ వాటా ప్రీమియాన్ని చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఇ-క్రాప్‌లో నమోదైన రైతులందరూ ఇన్సూరెన్స్‌కు అర్హులు కాగా ఇక నుంచి బీమా పథకాల్లో చేరడాన్ని ఐచ్ఛికం (ఆప్షనల్) చేసింది. రైతులు తమ బాధ్యతపై ఇష్టాఇష్టాలకనుగుణంగా సూచించిన అన్ని ధ్రువ పత్రాలూ సమర్పించి నిర్ణయించిన తుదిగడువు లోపు ఇన్సూరెన్స్ స్కీములలో చేరాల్సి ఉంటుంది. బ్యాంకులలో పంట రుణాలు తీసుకున్న రైతులకు సైతం ఇన్సూరెన్స్ తప్పనిసరి కాదు. రైతులు తమ ఇష్టా ఇష్టాలపై ఆధారపడి ఇన్సూరెన్స్‌లో చేరవచ్చు. క్రాప్ ఇన్సూరెన్స్‌పై ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసిన తాజా పర్చిన ఆపరేషనల్ గైడ్‌లైన్స్ ప్రకారం రాష్ట్రంలో పథకాలు అమలవుతాయని కూటమి ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. జిల్లాల క్లస్టర్ల వారీగా ఇన్సూరెన్స్ కంపెనీలను రాబోయే మూడు సీజన్లకూ ఎంపిక చేసింది. ఫసల్ బీమా (దిగుబడి ఆధారిత)లో కేవలం ఆరు జిల్లాలకే ప్రభుత్వరంగ కంపెనీలైన ఎఐసి, ఎస్‌బిఐ ఉన్నాయి. తతిమ్మా జిల్లాలకు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలను ఎంపిక చేశారు. వాటిలో ఫ్యూచర్ సంస్థకు ఎక్కువ జిల్లాలు కేటాయించారు. ఫ్యూచర్ గ్రూపులో హెరిటేజ్ భాగంగా ఉంది. వాతావరణ ఆధారిత బీమాకు తొమ్మిది జిల్లాలను ప్రభుత్వరంగ కంపెనీ ఎఐసికి అప్పగించగా తతిమ్మా జిల్లాలకు ప్రైవేటు సంస్థలను ఎంపిక చేశారు. ప్రైవేటు కంపెనీల వలన తమకు అన్యాయం జరుగుతోందని రైతులు ఆవేదన చెందుతున్నప్పటికీ కూటమి ప్రభుత్వం వినిపించుకోలేదన్న విమర్శలొస్తున్నాయి.

ఈ ఖరీఫ్‌నకు ఫ్రీ

2024 ఖరీఫ్ సీజన్‌కు మాత్రం పాత పద్ధతిని అమలు చేస్తున్నారు. ఇ-క్రాప్ డేటా ప్రకారం ఉచిత పంటల బీమా ఉంటుంది. రైతుల తరపున వారి వాటా ప్రీమియాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. తర్వాతి మూడు సీజన్లు... 2024-25 రబీ, 2025 ఖరీఫ్, 2025-26 రబీలకు కొత్త నిబంధనలు వర్తిస్తాయి. రైతులు ఖరీఫ్‌నకు 1.5 శాతం, రబీకి 2 శాతం ప్రీమియం చెల్లించాలి. ప్రభుత్వం ఏరియాల వారీగా నోటిఫై చేసిన పంటలకు బీమా వర్తిస్తుంది. ఉద్యానవన పంటల సంగతి ఉత్తర్వుల్లో తెలపలేదు. కాగా ఈ ఖరీఫ్‌నకు పాత విధానమే అయినప్పటికీ తాజాగా రెండేళ్లకు ఎంపిక చేసిన ఇన్సూరెన్స్ కంపెనీలే నిర్వహిస్తున్నాయి.

రెండేళ్ల ప్రతిపాదన

విపత్తుల వలన పంటలు నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు సమగ్ర పంటల బీమా అమలు చేస్తామని ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. ప్రభుత్వం వచ్చాక దానిపై అధ్యయనానికి మంత్రుల కమిటీని నియమించారు. మంత్రుల కమిటీ రెండేళ్లకోసారి పథకాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని సిఫారసు చేసింది. ప్రభుత్వ పెద్దలు ముందు నుంచీ రైతుల బాగస్వామ్యం అన్నారు. అలాగే పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ఈ నెల 4న రెండు జిఓలు, 9న గెజిట్ విడుదల చేసింది. వరదల మూలంగా ఈ విషయాలు వెలుగులోకి రాలేదు.



కౌలు రైతులకు నష్టం

బీమా పథకాల్లో కౌలు రైతులకు అవకాశం కల్పించినప్పటికీ భూమి పత్రాలు, ఇతర గుర్తింపు పత్రాలు, తప్పనిసరి చేయడంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. భూయజమానులు కౌలు రైతులకు అధికారికంగా అంగీకార పత్రాలు ఇచ్చేందుకు ఒప్పుకోవడం లేదు. ఓనర్ల సంతకాలు పెట్టాలన్న నిబంధన వల్లనే సిసిఆర్‌సి చట్టం అంతగా ఆచరణయోగ్యం కాలేదు. కూటమి ప్రభుత్వం సైతం కౌలు రైతులు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని పెట్టిన మెలిక తమను బీమాకు దూరం చేస్తుందన్న ఆందోళన వారిలో వ్యక్తమవుతోంది.

జిల్లాలు, ఎంపికైన ఇన్సూరెన్స్ కంపెనీలు 7



సీతారాం ఏచూరికి నివాళులర్పించిన అనంతరం ఆయన సతీమణి సీమా చిస్తి, కుమార్తె అఖిలను పరామర్శిస్తున్న సిఎం చంద్రబాబు, ఫొటోలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, ఇతర నాయకులు.

ఏచూరికి బాబు ఘన నివాళి

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘన నివాళులర్పించారు. విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో శుక్రవారం సాయంత్రం ఆయన ఢిల్లీ చేరుకున్నారు. అనంతరం ఏచూరి నివాసానికి వెళ్లి, ఆయన భౌతికకాయాన్ని సందర్శించారు. పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఏచూరి సతీమణి సీమా చిస్తి, కుమార్తె అఖిలను పరామర్శించారు. పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్‌తో పాటు అక్కడ ఉన్న ఇతర నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏచూరితో తనకున్న అనుబంధాన్ని బాబు గుర్తు చేసుకున్నారు. బడుగు, బలహీన, తాడిత, పీడిత వర్గాల అభ్యున్నతి కోసం ఏచూరి అవిరళ కృషి చేశారని పేర్కొన్నారు. ఏచూరి కమ్యూనిస్టు భావ జాలాన్ని నమ్మడమే కాకుండా జీవితంలో ఆచరించారని అన్నారు. గొప్ప రచయిత, రాజకీయవేత్త, ఆదర్శప్రాయుడు, అజాత శత్రువు, మన తెలుగువాడు సీతారాం ఏచూరి మృతి చెందడం ఎంతో బాధ కలిగిస్తోందని ముఖ్యమంత్రి సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, మాజీ ఎంపిలు కంభంపాటి రామ్మోహన్, కె.రవీంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

జెఎన్‌యులో తరలివచ్చిన విద్యార్థులు, ప్రొఫెసర్లు

నేటి ఉదయం ఢిల్లీలోని ఎకెజి భవన్‌కు భౌతిక కాయం తరలింపు

సాయంత్రం అంతిమయాత్ర ... అనంతరం ఎయిమ్స్‌కు అప్పగింత

7

17 నుండి ఆర్థికసాయం

- వరద బాధితులందరికి అందాలి
- సమీక్షలో సిఎం చంద్రబాబు



కండ్రికలో ఇంకా కష్టాల్లోనే వరద బాధితులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వరద బాధితులకు 17వ తేదీ నుండి ఆర్థిక సాయాన్ని పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ఆయన అధికారులు, మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులను నమోదుచేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, నష్టపోయిన ప్రతి ఒక్కరికి సాయం అందాలని చెప్పారు. సహాయక చర్యలపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని తెలిపారు. పరిహారం విషయంలో శాస్త్రీయంగా జాబితా రూపొందించాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసి, ఆర్థిక సాయం పంపిణీకి సిద్ధం కావాలని చెప్పారు. అధికారులు మాట్లాడుతూ వరదలో ఇళ్లు పూర్తిగా మునిగి నష్టపోయిన వారితో పాటు, మొదటి ఫ్లోర్‌లో ఉన్న వారికి కూడా సాయం అందివ్వనున్నట్లు చెప్పారు. రెండు నుండి ఆపై అంతస్తుల వారికి కొంతమొత్తం ఇవ్వనున్నట్లు తెలిపారు. దెబ్బతిన్న ద్విచక్ర వాహనాలకు పరిహారం ఇచ్చే ఆలోచన కూడా చేస్తున్నట్లు చెప్పారు. వరదల వల్ల 2,13,456 ఇళ్లు నీటమునిగినట్లు అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఇందులో 84,505 ఇళ్ల నష్టం అంచనా లెక్కలు పూర్తయ్యాయని వివరించారు. వేలాది ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు దెబ్బతిన్నాయని, 2,14,698 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, వాటికి పరిహారం అందించనున్నట్లు తెలిపారు మంత్రులు వంగలపూడి అనిత, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాదు, పి.నారాయణ, నాదెండ్ల మనోహర్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్లు, భవనాలపై సమీక్ష

వరదల్లో దెబ్బతిన్న రోడ్లతోపాటు సాధారణ రోడ్లకు సంబంధించి కూడా సిఎం సమీక్ష నిర్వహించారు. వరదల్లో తెగిపోయిన రోడ్లకు వెంటనే రిపేర్లు చేయాలని ఆదేశించారు. అందులోనూ ప్రాధాన్యత ఉన్న రోడ్లను, రద్దీ రోడ్ల పనులను ముందు చేయాలని సూచించారు. సాధారణ ప్రాంతాల్లోనూ రోడ్లపై గుంతలు పూడ్చాలని ఆదేశించారు.

ఢిల్లీ వెళ్లిన సిఎం

సమీక్షల అనంతరం శుక్రవారం సాయంత్రం సిఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్లారు, అక్కడ పలువురు కేంద్ర మంత్రులను కలవనున్నారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళులర్పించనున్నట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

మంకీపాక్స్ వ్యాక్సిన్

డబ్ల్యుహెచ్‌ఓ ఆమోదం

జెనీవా : ఆఫ్రికా దేశాల్లో కలకలం సృష్టిస్తున్న మంకీపాక్స్ వైరస్‌కు తొలి వ్యాక్సిన్ ఎంవిఎ-బిఎన్ కు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) ఆమోద ముద్ర వేసింది. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్‌ను అత్యవసరమైన కమ్యూనిటీలకు ఇవ్వనున్నారు. తమ ప్రీ క్వాలిఫికేషన్ జాబితాలో ఈ వ్యాక్సిన్‌ను చేర్చినట్లు డబ్ల్యుహెచ్‌ఓ శుక్రవారం ప్రకటించింది. వ్యాక్సిన్ తయారీదారు బవేరియన్ నార్డిక్ అందచేసిన సమాచారం, యురోపియన్ మెడిసిన్స్ ఏజెన్సీ ఇచ్చిన సమీక్ష ప్రాతిపదికన ప్రీ క్వాలిఫికేషన్ ప్రక్రియ చేపడతారు. వ్యాక్సిన్లను వేగంగా సమీకరించడం, పంపిణీ చేయడానికి ఉద్దేశించిందే ఈ ప్రీ క్వాలిఫికేషన్ ప్రక్రియ. క్రమంగా విస్తరిస్తున్న మంకీపాక్స్ వైరస్‌పై పోరాటంలో ఇది కీలక చర్య అని డబ్ల్యుహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అదనామ్ గెబ్రెయెసెస్ వ్యాఖ్యానించారు. అవసరమున్న అందరికీ సమానంగా పంపిణీ అయ్యేలా వ్యాక్సిన్ల ఉత్పత్తిని పెంచాల్సి వుందని ఆయన పిలుపునిచ్చారు. 18 ఏళ్ళు పైబడిన వారికి నాలుగు వారాల తేడాలో రెండు డోసులుగా ఈ వ్యాక్సిన్‌ను అందచేస్తారు

కేజ్రీవాల్‌కు బెయిల్

- పంజరంలో చిలుకలా వ్యవహరించొద్దు
- సిబిఐ తీరుపై సుప్రీం వ్యాఖ్య
- జైలు నుంచి విడుదల



విడుదల అనంతరం మాట్లాడుతున్న కేజ్రీవాల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు శుక్రవారం భారీ ఊరట లభించింది. సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో అయిదున్నర నెలల తరువాత ఆయన జైలు నుంచి బయటకు రానున్నారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీం ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. సిబిఐ అరెస్టును, అలాగే ఈ కేసులో ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించడాన్ని సవాలు చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన రెండు వేర్వేరు పిటిషన్లపై ఈ నెల 5న విచారణ పూర్తి చేసిన న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసి ఇప్పుడు వెలువరించింది. బెయిలు మంజూరుకు కొన్ని షరతులు విధించింది. రూ.10లక్షల పూచీకత్తు కట్టాలని, కేసు గురించి బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని, కేసు విచారణ కోసం ట్రయల్ కోర్టు ఎదుట హాజరుకావాలని, ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లకూడదని, అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయకూడదు వంటివి ఈ షరతుల్లో ముఖ్యమైనవి. ఎన్నికల ప్రచార సమయంలో కేజ్రీవాల్‌కు మే 10 నుంచి జూన్ 2 వరకు అంటే మూడు వారాల పాటు మధ్యంతర బెయిలు మంజూరు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంటు డైరక్టరేట్ కేసులో కేజ్రీవాల్‌కు బెయిలు మంజూరైనా ఆయనను జైలు నుంచి బయటకు రానీయకుండా చేయాలన్న కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా జూన్ 26న కస్టడీలో ఉండగానే సిబిఐ ఆయనను అరెస్టు చేసింది. కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదిస్తూ, సిబిఐ అరెస్టు అన్యాయమన్నారు. ఇడి కేసులో మిగతా 7లో

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ముంపు

- మాజీ సిఎం వైఎస్ జగన్



మాధవపురంలో పర్యటిస్తున్న మాజీ సిఎం జగన్

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ఏలేరు వరద ముంచెత్తి పెద్ద ఎత్తున నష్టం జరిగిందని మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ఏలేరు వరదల కారణంగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ముంపునకు గురైన ప్రాంతాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. పిఠాపురం మండలం మాధవపురం, యు.కొత్తపల్లి మండలం ఇసుకపల్లి, నాగులాపల్లి, రమణక్కపేట గ్రామాల్లో పర్యటించారు. వరద బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రమణక్కపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ, వాతావరణ హెచ్చరికలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. సెప్టెంబర్ ఒకటిన ఏలేరుకు 9,950 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తే దిగువకు కేవలం 300 క్యూసెక్కులను వదిలారని, సెప్టెంబర్ 2న కూడా భారీగా ఇన్‌ఫ్లో వస్తే మరో 300 క్యూసెక్కులను మాత్రమే కిందకు విడిచిపెట్టారని తెలిపారు. ఇలా 9వ తేదీ వరకూ వరద వస్తూనే ఉన్నా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించకుండా, నీటిని దిగువకు విడుదల చేయకుండా ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఇది మ్యాన్ మ్యాడ్ ఫ్లడ్స్ కాకపోతే ఏమిటని ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు గ్లోబెల్స్‌కు తమ్ముడు వరుస అవుతాడని జగన్ ఎద్దేవా చేశారు. అబద్ధాలను ఆయన మేనిఫ్యాక్చర్ చేస్తారన్నారు. రాష్ట్రంలో ఏం జరిగినా జగనే కారణం అంటున్నారని దుయ్యబట్టారు. ఇంతవరకూ ప్రభుత్వం రైతులకు ఇ-క్రాప్ నమోదు చేయలేదని, ఆర్‌బికె వ్యవస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. గ్రామ/వార్డు సచివాలయాలను నాశనం చేశారని, వలంటీర్ వ్యవస్థను కనుమరుగు చేశారని అన్నారు. ఉచిత పంటల బీమాను గాలికొదిలేశారని, ఇన్సూరెన్స్ ప్రీమియాలు వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడి సాయం ఏదని ప్రశ్నించారు. రూ.20 వేలు ఇస్తానని రైతులను, రూ.15 వేలు ఇస్తానని బడిపిల్లలను, ప్రతి నెలా రూ.1,500 ఇస్తానని మహిళలను, చంద్రబాబు మోసగించారని విమర్శించారు.



చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఏడుగురు దుర్మరణం
- 31 మందికి తీవ్ర గాయాలు
- మృతులకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

2

స్విస్‌లో రూ.2600 కోట్ల అదానీ సొమ్ము జప్తు

- ఖాతాలను సీజ్ చేసిన స్విట్జర్లాండ్ అధికారులు
- హిండెన్‌బర్గ్ వెల్లడి
- పడిపోయిన షేర్లు



న్యూఢిల్లీ : అదానీ అక్రమాలపై హిండెన్‌బర్గ్ మరో బాంబు పేల్చింది. స్విస్ బ్యాంక్ అకౌంట్లలో అదానీకి ఉన్న 31 కోట్ల డాలర్ల (దాదాపు రూ.2600 కోట్లు) సొమ్మును జప్తు చేశారు. స్విస్‌లోని ఆరు బ్యాంక్‌ల్లోని ఈ మొత్తాన్ని అక్కడి ప్రభుత్వ అధికారులు సీజ్ చేశారని అమెరికన్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ వెల్లడించింది. అదానీ గ్రూపు మనీలాండరింగ్‌కు పాల్పడిందని తెలిపింది. బివిఐ, మారిషెస్, బెర్ముడాల్లో అదానీ స్టాక్స్‌కు చెందిన నిధులను పెట్టుబడిగా పెట్టిందని హిండెన్‌బర్గ్ పేర్కొంది. దీంతో స్విస్ మీడియాలో అదానీ గ్రూప్ చాలా చర్చనీయాంశమైంది. బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్, మారిషస్, బెర్ముడాలో వివాదాస్పద నిధులలో అదానీ అనుబంధ సంస్థ ఫ్రంట్‌మాన్ ఎలా పెట్టుబడి పెట్టిందో ప్రాసిక్యూటర్లు సమాచారాన్ని అందించారని హిండెన్‌బర్గ్ వెల్లడించింది. ఈ సమాచారాన్ని స్విస్ క్రిమినల్ కోర్టు రికార్డుల నుండి పొందినట్లు పేర్కొంది. 2021 నాటికే అదానీపై మనీలాండరింగ్, సెక్యూరిటీల ఫోర్జరీ విచారణలో భాగంగా స్విస్ అధికారులు బహుళ స్విస్ బ్యాంక్ ఖాతాలలో ఈ సొమ్మును స్తంభింపజేసినట్లు వెల్లడించింది. దాదాపు మూడేళ్లుగా ఈ విచారణ సాగుతోంది. అదానీ గ్రూప్‌నకు సంబంధించిన మనీలాండరింగ్ కేసు చాలా తీవ్రమయ్యిందని తెలిపింది. నిధుల సమీకరణ కోసం రిటైల్ ఇన్వెస్టర్లను ఆశ్రయించాలని అదానీ గ్రూప్ ఆలోచిస్తున్న ప్రస్తుత సమయంలో హిండెన్‌బర్గ్ ఈ బాంబు పేల్చడంతో ఆ సంస్థ ప్రణాళికలపై మిగతా 7లో

పోర్ట్‌బ్లెయిర్ ఇక శ్రీవిజయపురం

- పేరు మార్చిన కేంద్రం

న్యూఢిల్లీ : కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన పేర్ల మార్పుల పరంపరలో తాజాగా అండమాన్, నికోబార్ దీవుల రాజధాని పోర్ట్‌బ్లెయిర్ చేరింది. పోర్టుబ్లెయిర్ పేరును శ్రీవిజయపురంగా మార్చుతున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. గత పదేళ్ల మోడీ ప్రభుత్వ పాలనలో ప్రజల స్థితిగతుల్లో ఎలాంటి మార్పు లేకపోయినా, పలు చారిత్రిక ప్రదేశాలు, మార్గాలు, విమానాశ్రయాల పేర్లను మార్చడంలో రికార్డు సృష్టించింది. పోర్టు బ్లెయిర్ పేరు మార్చడమంటే దేశాన్ని వలసవాద జ్ఞాపకాల నుంచి దేశాన్ని విముక్తి చేయడమేనని అమిత్‌షా సెలవిచ్చారు. దేశంపై వలసవాద ముద్రలను తుడిచేయడంలో ప్రధాని మోడీ దార్శనికతతో ఈ రోజు మనం పోర్ట్ బ్లెయిర్‌ను 'శ్రీవిజయపురం'గా మార్చాం' అని ఎక్స్‌లో అమిత్ షా పేర్కొన్నారు. 'మన స్వాతంత్ర్య పోరాటం సాధించిన విజయానికి, ఆ పోరాటంలో అండమాన్ నికోబార్ దీవులు పోషించిన ప్రత్యేక పాత్రకి ఒక ప్రతీకగా శ్రీవిజయపురం నిలుస్తుంది' అని ఆయన పేర్కొన్నారు. 'మన స్వాతంత్ర్య పోరాటంలోనూ, చరిత్రలోనూ అండమాన్‌నికోబార్ దీవులకు అసమానమైన స్థానం ఉంది.

డెంగీతో యువకుడు మృతి

ప్రజాశక్తి - విజయవాడ

బుడమేరులో వరద ప్రవాహ కాలనీల్లో జ్వరాల విజృంభణ కొనసాగుతోంది. పది రోజులుగా వరద నీరు నిలిచి ఉండడంతో పలువురు జ్వరాల బారిన పడుతున్నారు. డెంగీతో విజయవాడ జక్కంపూడి కాలనీకి చెందిన ఓ యువకుడు శుక్రవారం మరణించారు. మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. జక్కంపూడి కాలనీలో నివాసముంటున్న వల్లేపు రామయ్య కోటేశ్వర్రావు కుమారుడు జానీ క్రీస్తురాజు (19)కు కొద్దిరోజులుగా జ్వరం వస్తోంది. మందులు వాడినా తగ్గకపోవడంతో ఈ నెల 10వ తేదీన గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు డెంగీ జ్వరంగా నిర్ధారించారు. అక్కడ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శుక్రవారం మరణించారు. జానీ హోటల్ మేనేజ్‌మెంట్ చదువుతున్నారు.

18న క్యాబినెట్ సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం ఈ నెల 18న ఉదయం 11 గంటలకు సిఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరుగనుంది. ఈ నేపథ్యంలో ఆయా శాఖల హెచ్‌ఓడిలు ఈనెల 15 సాయంత్రం 4గంటలు లోగా ప్రతిపాదనలు పంపాలని అధికారులు కోరారు. క్యాబినెట్‌లో వరదల సహాయకచర్చలు, ఆపరేషన్ బుడమేరు , నూతన మద్యం పాలసీ, సిఆర్‌డిఎ అభివృద్ధి, నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చ ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

టిడిపిలోకి జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్

- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర టిడిపిలో చేరారు. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ టిడిపి కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో శుక్రవారం రాఘవేంద్రతో పాటు 7, 23, 31 వార్డుల కౌన్సిలర్లు కూడా టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ వర్షాలు కురిశాయని, ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించి బాధితులకు అండగా నిలిచిందని అన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వరదలోనూ బురద రాజకీయాలు చేశారని అన్నారు.

ఖర్చులో గందరగోళం

- ఒక్కో నెలలో ఒక్కో తీరు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా చేస్తున్న ఖర్చులో గందరగోళం నెలకొంటోంది. ఆర్థికశాఖ చేసే ఈ తరహా ఖర్చులు సాధారణంగా ప్రతి నెలలోనూ ఒకే మాదిరి ఉంటాయి. అయితే, కాగ్ పరిశీలనలో ఈ తరహా ఖర్చులో భారీ అంతరం ఉన్నట్లు గుర్తించారు. ఉద్యోగుల జీతాలు, పింఛన్లు, సామాజిక పింఛన్లు, సబ్సిడీలు, చేసిన రుణాలను చెల్లించే అసలుపై వాయిదాలు, వడ్డీ వంటివి రెవెన్యూ వ్యయం క్రిందకు వస్తాయి. ఇలా చేసిన వ్యయం ఈ ఏడాది తొలి నాలుగు నెల్లో 85 వేల కోట్ల వరకు ఉండగా, అందులో వడ్డీలు, జీతాలు, పింఛన్లు, సబ్సిడీలు వంటివి మినహాయించి మిగిలిన రెవెన్యూ వ్యయం కింద 34,152 కోట్లు ఖర్చు జరిగినట్లు గుర్తించారు. అయితే, ఈ వ్యయం ప్రతి నెలా ఒకే మాదిరి ఉండకపోవడం చర్చనీయాంశంగా మారింది. మే నెల్లో అత్యధికంగా 15 వేల కోట్లకుపైగా ఖర్చు చేయగా, జూలైలో ఒక్కసారిగా ఈ వ్యయం రూ.ఐదు వేల కోట్ల కన్నా తక్కువకు పడిపోయింది. గత ఏడాది నాలుగు నెలలకు 46 వేల కోట్లకుపైగా ఖర్చు చూపించగా, ఈ ఏడాది నాలుగు నెలల్లో 34,152 కోట్లు మాత్రమే వ్యయం జరిగినట్లు గుర్తించారు. ఎన్నికలు జరిగిన తొలి రెండు నెలల్లో రూ.24 వేల కోట్ల వరకు ఖర్చు కాగా, ఆ తరువాత రెండు నెలల్లో కేవలం రూ.10 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు తేలింది.

చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఏడుగురు దుర్మరణం
- 31 మందికి తీవ్ర గాయాలు
- మృతులకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా



ప్రజాశక్తి - బంగారుపాళ్యం (చిత్తూరు జిల్లా), అమరావతి బ్యూరో

చిత్తూరు జిల్లాలో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. 31 మంది గాయపడ్డారు. వారిలో తొమ్మిది మంది పరిస్థితి విషమంగా ఉంది. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. పోలీసుల కథనం ప్రకారం... బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్‌లో బెంగుళూరు నుంచి వైజాగ్ వెళ్తున్న లారీ అదుపు తప్పి డివైడర్‌ను దాటింది. తిరుపతి నుంచి బెంగుళూరు వెళ్తున్న ఆర్‌టిసి బస్సును ఢీకొంది.

ఈ ప్రమాదంలో సంఘటనా స్థలంలోనే ఏడుగురు మృతి చెందారు. వారిలో తిరుపతికి చెందిన ఆర్‌టిసి డ్రైవర్ మనోహరన్ (56), తిరుపతి జిల్లా పాకాల మండలం కంభాలమిట్టకు చెందిన ఎస్.విజయమ్మ (53), మహారాష్ట్రకు చెందిన హన్సిక యాదవ్ (6), తెలంగాణ రాష్ట్రం సిద్దిపేటకు చెందిన బాలరాజు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన లారీ డ్రైవర్ సోనుకుమార్ (31), చిత్తూరుజిల్లా జిడి నెల్లూరుకు చెందిన శంకర రెడ్డి (48) ఉన్నారు. మరొకరి పేర్లు తెలియాల్సి ఉంది. తీవ్రంగా గాయపడిన వారిలో శివ, రిక్కీ, చిరంజీవి, బాబురెడ్డి, మురళి, అస్మిత్ యాదవ్, పద్మావతి, లావణ్య, అమరనాథ్ ఉన్నారు. పలమనేరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పలమనేరు, పూతలపట్టు ఎంఎల్‌ఎలు అమరనాథ్‌రెడ్డి, మురళీమోహన్ పరామర్శించారు.

రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి : సిపిఎం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, వారికీ నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

గవర్నర్, సిఎం ప్రభృతుల దిగ్భ్రాంతి

ఈ ప్రమాదం పట్ల రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేశారు.

కర్నూలులో అమానుషం

- కుమారుడు కులాంతర వివాహం చేసుకున్నాడని తల్లిపై దాడి
- కరెంటు స్తంభానికి కట్టేసి చిత్రవధ
- దాడికి పాల్పడిన పదిమందిపై కేసు నమోదు

ప్రజాశక్తి - పెద్దకడబూరు, కర్నూలు కలెక్టరేట్

కర్నూలులో అమానుషం చోటు చేసుకుంది. సభ్య సమాజం తలదించుకునేలా ఓ తల్లిని కరెంటు స్తంభానికి కట్టేసి చిత్రవధ చేశారు. కుమారుడు కులాంతర వివాహం చేసుకున్న నేరానికి యువతి తరఫున వారు అమానుషంగా ప్రవర్తించారు. కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో గురువారం రాత్రి ఈ సంఘటన చోటు చేసుకుంది. కల్లుకుంట గ్రామానికి చెందిన దళిత ఈరన్న అదే గ్రామానికి చెందిన రజక యువతిని ప్రేమించి ఈ ఏడాది ఫిబ్రవరిలో కులాంతర వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి యువకుడి కుటుంబం గ్రామంలో నివసించడం లేదు. నాలుగు రోజుల క్రితం యువకుడి తల్లి, సోదరుడు గ్రామానికి వచ్చారనే సమాచారం తెలుసుకున్న అమ్మాయి కుటుంబ సభ్యులు గురువారం రాత్రి యువకుడి తల్లిపై దాడి చేశారు. అనంతరం కరెంటు స్తంభానికి కట్టేసి చిత్రవధ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని యువకుడి తల్లిని విడిపించారు. ఆమె ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన పదిమందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, నాయకులు పరమేష్, దేవదాసు శ్రీను, అబ్దుల్ శుక్రవారం పరామర్శించారు.



మహిళను స్తంభానికి కట్టేసిన పెత్తందారులు

కలెక్టరేట్ ఎదుట ప్రజా సంఘాల ధర్నా

దాడికి పాల్పడిన వారిని, దాడికి ఉసిగొల్పిన పెత్తందార్లను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ కర్నూలు కలెక్టరేట్ గాంధీ విగ్రహం ముందు కెవిపిఎస్, ప్రజాసంఘాలు శుక్రవారం ధర్నా నిర్వహించాయి. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వై నగేష్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి సి.గురు శేఖర్, కెవిపిఎస్ నాయకులు డి.విజయమ్మ మాట్లాడారు. అమ్మాయి తల్లిదండ్రులను పెత్తందార్లు రెచ్చగొట్టారని, యువకుడి తల్లిపై దాడి చేయకపోతే మిమ్మల్ని గ్రామ బహిష్కరణ చేస్తామని బెదిరించారని విమర్శించారు. దీంతో పెత్తందారులతో కలిసి అమ్మాయి బంధువులు దాడి చేసి అనంతరం కరెంటు స్తంభానికి కట్టేశారని తెలిపారు. ఘటనకు కారణమైన పెత్తందార్లపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఇళ్ల నాణ్యతపై విచారణ

- గృహ నిర్మాణశాఖ మంత్రి పార్థసారథి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణాల నాణ్యత పై సమగ్ర విచారణ జరుగుతోందని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసుపార్థసారథి చెప్పారు. విజయవాడలోని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం కాంట్రాక్టర్లు, గృహ నిర్మాణశాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోపాలు ఉంటే సంబంధిత కాంట్రాక్టర్లు సరిదిద్దుకోవాలని సూచించారు. లోపాలను సరిచేసేంతవరకు బిల్లులు చెల్లించేది లేదన్నారు.

కాంట్రాక్టు పొంది రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా పురోగతి లేని కాంట్రాక్టర్లు తక్షణమే పనులు మొదలు పెట్టి లక్ష్యాలను పూర్తి చేయాలని పూర్తి చేయాలని లేని పక్షంలో అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయం చేసుకుని నిర్మాణాల లక్ష్యాలను పూర్తి చేయాలని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

ఈ నెలాఖరులోగా 10వేల ఇళ్లకు స్లాబులు:

రాష్ట్రంలో టిడిపి కూటమి ఏర్పడి 100 రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో ఈనెల 20 నుంచి వారం రోజుల పాటు ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. అందులో భాగంగా వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లలో 10వేల ఇళ్లకు స్లాబులు పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర గృహ నిర్మాణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ మాట్లాడుతూ అక్టోబరు నెలాఖరుకు 50వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి మైదెన్ దివాన్, హౌసింగ్ ఎండి. రాజబాబు, సిఇ చీఫ్ ఇంజనీరు జివి ప్రసాద్, సూపరిండెంట్ ఇంజనీర్లు సి.జయరామాచారి,ఎన్.నాగభూషణం పాల్గొన్నారు.



ఏచూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంఎ గఫూర్, చిత్రంలో తులసీదాస్ తదితరులు

ఏచూరి బహుముఖ ప్రజ్ఞాశాలి

- దేశం ఒక గొప్ప నాయకుడ్ని కోల్పోయింది
- సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు ఎంఎ గఫూర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతిక, శాస్త్రీయ ఆలోచనలు ఇలా ఏ అంశంలో తీసుకున్నా నిర్దిష్టంగా అధ్యయనం చేసి మార్గదర్శకం చూపే సీతారాం ఏచూరి బహుముఖ ప్రజ్ఞాశాలి అని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ అన్నారు. సీతారాం ఏచూరి మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడ్ని కోల్పోయిందన్నారు. తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయంలో సీతారాం ఏచూరి సంస్మరణ సభ శుక్రవారం జరిగింది. ప్రజాశక్తి దినపత్రిక సంపాదకులు బి తులసీదాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొదట సీతారాం ఏచూరి చిత్రపటానికి పుష్పాంజలితో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మౌనం పాటించి ఏచూరికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎ గఫూర్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం దేశానికే ఊహించని పరిణామమని అన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక శక్తులను కూడగట్టడంలో ఏచూరి పాత్ర అద్వితీయమని అన్నారు. దేశంలో ప్రజాతంత్రవాదులు, లౌకిక వాదులు ఒక మంచి ఆత్మీయున్ని కోల్పోయారని పేర్కొన్నారు. జెఎన్‌యులో మూడుసార్లు విద్యార్థి నాయకునిగా ఎన్నికయ్యారని తెలిపారు. ఆయన మేధోసంపత్తి ఎంతోమందికి మార్గదర్శకంగా వుండేదని చెప్పారు. చాలామంది ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కూడా ఆయన వద్ద ఎంతో నేర్చుకునేవారన్నారు. పార్టీకి ప్రధాన కార్యదర్శి అయినా సాధారణ కార్యకర్తలతో ఎంతో ఆప్యాయంగా వుండేవారని అన్నారు. రాజ్యసభ సభ్యులుగా పార్లమెంట్‌లో ఆయన ప్రసంగం నిర్దిష్టంగా క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా వుండేదని, అందుకే ఆయన బెస్ట్ పార్లమెంటేరియన్‌గా గౌరవాన్ని పొందారని చెప్పారు. పార్టీ యంత్రాంగం ఆయన స్ఫూర్తితో ప్రజల్లోకి వెళ్లి బలమైన ఉద్యమాలను నిర్మించాలని కోరారు. బి.తులసీదాస్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి తెలుగువారు కావడం మనకు గర్వకారణమని అన్నారు. చిన్న వయస్సులో జాతీయస్థాయి ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఆయన అంతర్జాతీయ, ఆర్థిక, సామాజిక అంశాలలో పార్టీ సిద్ధాంతవైఖరిపై రాసిన పుస్తకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి అసిస్టెంట్ ఎడిటర్ కె గడ్డెన్న, చీఫ్ జనరల్ మేనేజర్ వై అచ్యుతరావు, జనరల్ మేనేజర్లు తోడరమల్, హరికిషోర్ మాట్లాడారు.

లౌకిక పార్టీలను కూడగట్టడంలో ప్రధాన పాత్ర

సీతారాం ఏచూరికి సిఐటియు నివాళి

దేశంలో బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక పార్టీలను కూడగట్టడంలో ఏచూరి కీలకపాత్ర పోషించారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ అన్నారు. సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సతాపసభ శుక్రవారం బాలోత్సవ భవన్లో జరిగింది. ఈ సందర్భంగా గఫూర్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు మాట్లాడారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ఏచూరి తనవంతు కర్తవ్యం నిర్వహించారని తెలిపారు. నేపాల్ కమ్యూనిస్టు ఉద్యమానికి సహకరించారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఐటియు అఖిల భారత నాయకులు నిషిత్ చౌదరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, కార్యదర్శులు కె.సుబ్బరావమ్మ, కె.ఉమామహేశ్వరరావు, అజయ్, ధనలక్ష్మి, ముజఫర్, ఆర్.వి.నరసింహారావు, రమాదేవి, మూర్తి తదితరులు పాల్గొన్నారు. సంతాప సభకు ఎ.వి.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

మత్స్యకార్మిక సంఘం సంతాపం

ఏచూరి మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర కమిటీ కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు సంతాపం ప్రకటించారు.



లక్ష్మీదేవమ్మ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఐద్వా సీనియర్ నేత ఎన్ఎస్ లక్ష్మీదేవమ్మ కన్నుమూత

- నేడు మహబూబ్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి భౌతికకాయం అప్పగింత

ప్రజాశక్తి-హైదరాబాద్ బ్యూరో



లక్ష్మీదేవమ్మ

ఐద్వా సీనియర్ నాయకులు ఎన్ఎస్ లక్ష్మీదేవమ్మ (85) అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో తన ఇంట్లో మరణించారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు అరుణ, సునీత, ఇద్దరు కుమారులు డాక్టర్ ఉదయ్, అర్జున్ ఉన్నారు. లక్ష్మీదేవమ్మ ఐద్వా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా పనిచేశారు. జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. కరువు, కాటకాల్లో ప్రజల ఇబ్బందిని గమనించి ఊరూరా తిరిగి విరాళాలు సేకరించి అంబలి కేంద్రాలు ఏర్పాటు చేసి వారి ఆకలి తీర్చారు. రాష్ట్ర కేంద్రానికి వచ్చిన తర్వాత కూడా ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులుగా, లీగల్ సెల్ కన్వీనర్‌గా పనిచేశారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నర్సింహారావు, జాన్‌వెస్లీ, టి.సాగర్ తదితరులు లక్ష్మీదేవమ్మ భౌతికకాయంపై పూలమాలలేసి నివాళులర్పించారు. ఆమె భౌతికకాయాన్ని శనివారం ఉదయం పది గంటల వరకు రామాంతపూర్‌లో ఉంచి, ఆ తర్వాత వైద్య పరిశోధనల నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి అప్పగించనున్నారు.

పలువురి సంతాపం

లక్ష్మీదేవమ్మ మృతి పట్ల సిపిఎం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర కమిటీలు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం ప్రకటించాయి. అమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపాయి. నిరంతరం ప్రజాశ్రేయస్సు, మహిళల అభివృద్ధి కోరుకునే లక్ష్మీదేవమ్మ మృతి వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం ఎపి రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. లక్ష్మీదేవమ్మ ఆదర్శ భావాలు కలిగిన నాయకురాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. లక్ష్మీదేవమ్మ గొప్ప పోరాటయోధురాలని మాజీ ఎంపి పి.మధు పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడారని తెలిపారు. లక్ష్మీదేవమ్మ మరణం బాధాకరమని ఐద్వా ఎపి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ప్రభావతి, డి.రమాదేవి, సీనియర్ నాయకులు కె.స్వరూపరాణి పేర్కొన్నారు.

జగన్ భద్రత కేసులో ఇంప్లీడ్ పిటిషన్‌పై హైకోర్టు ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి

తన భద్రత విషయంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌లో ఆ కేసుకు సంబంధం లేని మూడో వ్యక్తి ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు అంటే ఆటస్థలం కాదంటూ, పిటిషన్‌లోని అంశాలపై అభ్యంతరం వ్యక్తం చేయడంతోపాటు భారీగా జరిమానా విధించాల్సి వస్తుందని పిటిషనర్ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజా వలిని హెచ్చరించింది, ఈ నెల 27న విచారణలో ఇంప్లీడ్ పిటిషన్‌ను తేల్చుతామని జస్టిస్ బివిఎల్ చక్రవర్తి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంప్లీడ్ పిటిషన్‌ను జగన్ న్యాయవాది సుమన్ తీవ్రంగా వ్యతిరేకించారు. జూన్ 3నాటికి ఉన్న భద్రతను పునరుద్ధరించాలని జగన్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారణ జరిపింది. జగన్ సిఎం కాకపోయినప్పటికీ జెడ్ ప్లస్ భద్రతను కొనసాగిస్తున్నామని ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. కౌంటర్‌పై రిప్లై ఇచ్చేందుకు గడువు కావాలని జగన్ లాయర్ శశిధర్‌రెడ్డి కోరడంతో విచారణ ఈ నెల 27కి వాయిదా పడింది.

బోట్ల తొలగింపునకు కాకినాడ బృందం

- ఒడ్డుకు చేర్చేందుకుప్రయత్నాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ) : ప్రకాశం బ్యారేజీ వద్ద పడవల తొలగింపు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కాకినాడ నుంచి వచ్చిన 14 మంది నిపుణుల బృందం నేతృత్వంలో శుక్రవారం బోట్లను నదిలో నుండి బయటకు లాగేందుకు ఏర్పాట్లు చేసింది. ఒక్కొక్కటి 50 టన్నులకు పైగా బరువులాగే ఏడు శక్తిమంతమైన పడవలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. బ్యారేజీ గేట్ల వద్ద చిక్కుకున్న నాలుగు భారీ పడవలను బయటకు తీసేందుకు బందం తీవ్రంగా శ్రమిస్తోంది. నదిలో చిక్కుకున్న పడవలకు గొలుసులు కట్టి బయటకు లాగే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే విశాఖకు చెందిన డైవింగ్ టీంతో ఒక బోటును రెండుగా ముక్కలు చేశారు. రెండుగా కోసిన ఈ బోటును తొలుత బయటకు లాగేందుకు ఏర్పాట్లు చేశారు. అనంతరం బ్యారేజీ గోడలు, గేట్లకు నష్టం జరగకుండా మిగిలిన మూడు బోట్లనూ భారీ పడవల సాయంతో బయటకు తీసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మూడు రోజులుగా సాగుతున్న ఈ ప్రక్రియను వీలైనంత త్వరలో ముగిస్తామని అధికారులు తెలిపారు.



బోట్లను బయటకు లాగేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యం

'చట్రాపల్లి' ఆదివాసీలకు మోడల్ కాలనీ నిర్మించాలి

- ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

ప్రజాశక్తి - పాడేరు, సీలేరు (అల్లూరి జిల్లా)

కొండ చరియలు విరిగిపడి తీవ్రంగా దెబ్బతిన్న చట్రాపల్లి ఆదివాసీలకు మోడల్ కాలనీ నిర్మించాలని, అందరినీ ఆదుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా జికె వీధి మండలం గాలికొండ పంచాయతీ చట్రాపల్లిలో శుక్రవారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, అధ్యక్షులు ధర్మన్న పడాల్, జిల్లా ఉపాధ్యక్షులు చిరంజీవి, రాంబాబు, గాలికొండ ఎంపిటిసి బుజ్జిబాబు తదితరులతో కూడిన బృందం పర్యటించింది. బాధిత ఆదివాసీ కుటుంబాలను పరామర్శించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఆదివారం అర్ధరాత్రి కొండ చరియలు విరిగిపడడం, భారీ వర్షం వల్ల గ్రామంలో ఆరు ఇళ్లు, ఓ కిరాణా దుకాణం పూర్తిగా, నాలుగు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో కొర్రా కుమారి మృతి చెందారని, ముగ్గురు గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. మృతురాలి కుటుంబానికి రూ.25 లక్షలు, క్షతగాత్రులకు రెండున్నర లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 70 మేకలు, ఎనిమిది పశువులు, వందలాది కోళ్లు ఈ ఘటనలో చనిపోయాయని, వాటికి సంబంధించిన వారికి సాయం అందించాలని కోరారు. గ్రామంలో తక్షణం పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ఆరు నెలల పాటు గ్రామస్తులకు ఉచితంగా బియ్యం, కందిపప్పు, ఇతర నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని కోరారు. ఆధార్, రేషన్ కార్డులు, భూపట్టాలు, ఇతర ధ్రువపత్రాలను మళ్లీ ఇవ్వాలన్నారు. పునరావాస కేంద్రంలో నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గాలికొండ మాజీ సర్పంచ్ గెమ్మెలి మల్లేశ్వరి, చందర్రావు, కృష్ణచంద్ర, భూపతిరాజు పాల్గొన్నారు.



చట్రాపల్లిలో ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు

ఫిషరీష్ యూనివర్సిటీలో డిప్లమా అడ్మిషన్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : మత్స్య విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ, అనుబంధ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో 2024-25 విద్యాసంవత్సరానికి మత్స్య డిప్లమా కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఒ సుధాకర్ తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై, తక్కువ ఆర్థిక స్తోమత కలిగిన విద్యార్థులు త్వరగా ఉద్యోగంలో స్థిరపడేందుకు ఇది ఒక అవకాశమని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు యూనివర్సిటీ వెబ్‌సైట్ www.apfu.ap.gov.in ను సందర్శించాలని పేర్కొన్నారు.

వరద బాధితులకు మానవతా దృక్పథంతో సాయం

- బ్యాంకర్లు, ఇన్సూరెన్స్ కంపెనీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సంక్షోభ స్థితిలో ఉన్న వరద ముంపు ప్రాంతాల బాధితులకు మానవతా దృక్పథంతో సాయం అందించాలని ఇన్సూరెన్స్ కంపెనీలతో పాటు బ్యాంకులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. వరద నష్టాల క్లెయిమ్‌ల పరిష్కారం, రుణాల రీషెడ్యూలింగ్, రీ స్ట్రక్చర్, మారిటోరియం, కొత్త రుణాల మంజూరు, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేరు తదితర అంశాలపై శుక్రవారం ఆయన ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీమా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికి విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా న్యాయమైన సెటిల్‌మెంట్స్ జరిగేలా చూడాలని చెప్పారు. వాహనాలు, గృహాలు, వ్యాపార వాణిజ్య ఆస్తుల నష్టాలకు సంబంధించి జరిగిన నష్టాలపై వచ్చిన ప్రతి క్లెయిమ్‌నూ సరైన విధంగా అసెస్ చేసి పూర్తిస్థాయిలో సెటిల్‌మెంట్ చేయాలని అన్నారు. పదిరోజుల్లో ఈ ప్రక్రియ పూర్తిచేయాలని సూచించారు. రీషెడ్యూలింగ్, రీస్ట్రక్చర్ వెసులుబాట్లను కచ్చితత్వంతో అమలు చేయాలని చెప్పారు. కొల్లేటరల్ సెక్యూరిటీ వంటి నిబంధనలు లేకుండా చూడాలని, వడ్డీ విషయంలో అదనపు భారం లేకుండా చూడాలని కోరారు. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువుల రీపేర్ల విషయంలో కంపెనీలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, ప్లానింగ్ శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి సృజన తదితరులు పాల్గొన్నారు.

రూ 6.49 కోట్ల విదేశీ సిగరెట్లు స్వాధీనం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయవాడలోని కామినేని నగర్‌లో రూ 6.49 కోట్ల విలువచేసే 65లక్షల విదేశీ సిగరెట్లను రాష్ట్ర కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రాష్ట్ర కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలో తనిఖీలు చేశారు. కామినేని నగర్‌లో నిర్వహించిన తనిఖీలలో 649 అట్టపెట్టల్లో 3,24, 967 సిగరెట్ ప్యాకెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. అన్ని ప్యాక్‌లపై విదేశీ భాషలో పదాలు వున్నట్లు గుర్తించారు. ఆ సిగరెట్ ప్యాక్‌ల మీద చట్టబద్ధమైన హెచ్చరికలు, జాగ్రత్తలు, ప్యాకింగ్ తేదీ, గడువు తేదీ, ధర ఇలా ఏ అంశంపై స్పష్టత లేకపోవడంతో ఆ సిగరెట్లు అన్ని విదేశాలనుండి అక్రమంగా దిగుమతి చేసుకున్నట్లు నిర్ధారించారు.

గుండెపోటులో సిఎం కాన్వాయ్ ఎస్కార్ట్ కానిస్టేబుల్ మృతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ముఖ్యమంత్రి చంద్రబాబు బందోబస్తు విధుల కోసం అనంతపురం నుండి వచ్చిన ఓ కానిస్టేబుల్ శుక్రవారం మధ్యాహ్నం గుండెపోటుతో మరణించారు. నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సిఎం కాన్వాయ్ ఎస్కార్ట్ వాహనం విధుల్లో ఉన్న ఎఆర్ కానిస్టేబుల్ చంద్రానాయక్ (ఎఆర్ పిసి 3570)కు గుండెపోటు వచ్చింది. దీంతో తోటి సిబ్బంది ఆంధ్రా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చంద్రానాయక్ తన స్వస్థలం అనంతపురంలో ఎఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గన్నవరం విమానాశ్రయం వరకు సిఎం కాన్వాయ్‌లో ఎస్కార్ట్‌గా విధులు నిర్వహించేందుకు ఇటీవలే నగరానికి వచ్చారు. చంద్రానాయక్ మృతదేహాన్ని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు సందర్శించారు.

అతిసారతో ముగ్గురు మృతి

- నివేదిక కోరిన సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో అతిసారతో ముగ్గురు మరణించడంపై సిఎం చంద్రబాబునాయుడు సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఘటనకు గల కారణాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అక్కడి ప్రజల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించే ఏర్పాటు చేయడంతోపాటు ఆ ప్రాంతంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. అతిసార ప్రబలిన అభ్యుదయ కాలనీలో పరిస్థితులను ఎప్పటికప్పుడు వైద్యాధికారులు పర్యవేక్షించాలని సిఎం ఆదేశించారు.

వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక వేగవంతం

- సిఎస్ ఆదేశాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను వేగవంతంగా అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆర్థికేతర, స్వల్ప కాలంలో పరిష్కరించగలిగిన అంశాలను వేగవంతంగా పూర్తిచేసేందుకు ఆయా శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై సచివాలయంలో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో సత్వర పరిష్కారానికి అవకాశం ఉన్న ఆర్థికేతర అంశాలు, వివిధ ప్రజా సమస్యలు, ఇతర అంశాలను వంద రోజుల్లోగా పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వర్చువల్‌గా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్, దేవాదాయశాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ, జిఎడి అదనపు కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గండికోట నిండింది

- రాష్ట్ర మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కడప, అన్నమయ్య జిల్లాల్లో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, ఆయా ప్రాంతాల్లో తాగునీటిని అందించే గండికోట రిజర్వాయర్‌లో పూర్తిస్థాయిలో నీటిని నిల్వచేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి ఎం రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. గండికోట రిజర్వాయర్ పూర్తిస్థాయి సామర్థ్యం 26.8 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 25.5 టిఎంసిలు నీళ్లు వున్నాయని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గండికోట రిజర్వాయర్‌లో గత ఏడాది వరకూ మూడు టిఎంసిల నీరే నిల్వ చేసేవారని, తమ ప్రభుత్వం వచ్చాక పూర్తిస్థాయిలో నింపామని తెలిపారు. కృష్ణానదిలో వరద ప్రవాహం ఎక్కువగా వున్నందున ఈ ప్రాంతాల్లోని 150 చెరువులను కూడా నింపుతామని, రాయలసీమ ప్రాంతాలను కృష్ణాజలాలతో సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు.

విపత్తులో పారిశుధ్య కార్మికుల కీలకపాత్ర : పురందేశ్వరి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విపత్తు సమయంలో పారిశుధ్య కార్మికులు కీలక పాత్ర పోషించారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బుధవారం పారిశుధ్య కార్మికులను ఆమె సన్మానించారు. అనంతరం వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం చంద్రబాబు విజయవాడ కలెక్టర్ ఆఫీస్‌లోనే ఉండి పర్యవేక్షణ చేస్తూ తీసుకున్న చర్యలు ఆదర్శనీయమన్నారు. వరద బాధితులకు అండగా ప్రభుత్వం నిలిచిందని, వరద అనంతర చర్యలు కూడా వేగంగా జరగడం గొప్ప విషయమని అన్నారు.

మంచానపడ్డ మన్యం

- పార్వతీపురం ఏజెన్సీలో ఇంటింటా జ్వరపీడితులు
- కిటకిటలాడుతున్న ఆస్పత్రులు



కురుపాం సిహెచ్‌సిలో చికిత్సపొందుతున్న జ్వర పీడితులు

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

పార్వతీపురం మన్యం జ్వరాలతో మూలుగుతోంది. ప్రతి ఇంటా జ్వర పీడితులు ఉన్నారు. కొన్ని ఇళ్లలో ఇంటిల్లపాదీ జ్వరాలతో బాధపడుతున్నారు. కొన్ని గ్రామాల్లో చిన్నా, పెద్దా తేడాలేకుండా జ్వరబాధితులు మంచాన మూలుగుతున్నారు. కొందరు ఆస్పత్రుల్లో చేరి చికిత్స పొందుతున్నారు. జ్వరపీడితులతో మన్యం జిల్లాలోనూ, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోనూ ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులు కిటకిటలాడు తున్నాయి. వర్షాల నేపథ్యంలో పార్వతీపురం మన్యం జిల్లాలో గత నెల రోజులుగా జ్వరాలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. గ్రామాల్లో పేరుకుపోయిన అపారిశుధ్యాన్ని తొలగించకపోవడం, బ్లీచింగ్ చల్లకపోవడంతో జ్వరాలు ప్రబలుతున్నారని బాధితులు చెప్తున్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం బొద్దిడి గ్రామంలో ఐదేళ్ల బాలుడు కోలక తనీష్ వారం రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నాడు. ఆ బాలుడి రెండేళ్ల చెల్లెలు సమన కూడా జ్వరం బారిన పడింది. దీంతో, వీరి తల్లి 37 రోజుల చంటిబిడ్డను చంకన ఎత్తుకుని అతికష్టమ్మీద వీరిద్దరినీ కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. వారు మలేరియాతో బాధపడుతున్నట్టు వైద్యులు నిర్ధారించారు. ఇదే మండలం మంత్రజోల గ్రామానికి చెందిన పువ్వల కొండలరావు తీవ్ర జ్వరంతో మంచానపడ్డారు. ఆయన భార్య తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్నారు. వీరిద్దరూ ఆస్పత్రిలో చేరారు. ఈ గ్రామంలో మరో పదిమంది అనారోగ్యంతో మంచంపై ఉన్నట్టు గ్రామస్తులు తెలిపారు. గుమ్మలక్ష్మీపురం మండలం దబ్బలగూడలో తాడంగి చిరు, వర్షిణి, హేమశ్రీ సహా 15 మంది వరకు జ్వరాలతో మంచం పట్టారు. ఈ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల ఆరో తరగతి విద్యార్థిని కోలక చామంతి ప్రస్తుతం జ్వరంతో వణికిపోతోంది. కురుపాం మండలం పొడిగూడ గ్రామంలో ఇంకా పేరు కూడా పెట్టని నాలుగు నెలల పసికందు జ్వరంతో కంటి రెప్పలు కూడా ఎత్తలేని పరిస్థితిలో ఉంది. ఈ పసికందు నాలుగున్నరేళ్ల అక్క ప్రీతి కూడా జర్వంతో మంచం పట్టింది. కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థి ఎన్.చంద్రమౌళి, ఏనుగులవాడ పంచాయతీ పోరండంగూడ గ్రామానికి చెందిన మండంగి శ్వేత (ఇంటర్ విద్యార్థిని) ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సాలూరు మండలం తుండ, మామిడి, కరాసవలస, కొత్తవలస గిరిజన గ్రామాల్లో ఎక్కువమంది జ్వరపీడితులు ఉన్నారు. ఏజెన్సీలోని జియ్యమ్మవలస, కొమరాడ, పాచిపెంట మండలాల్లోని గిరిజన గ్రామాల్లోనూ జ్వరపీడితులు అధికంగానే ఉన్నారు. కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రెండు నెలల క్రితం వరకు రోజూ 150 నుంచి 200 వరకు ఓపి ఉండేది. గత నెలలో ప్రతి రోజూ 300 నుంచి 350 వరకు ఓపి నమోదు అయినట్లు ఆ ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ బి.శోభారాణి తెలిపారు. ఈ ఒక్క ఆస్పత్రిలోనే ఆగస్టులో 485 మంది జ్వరం బారినపడినట్లు గుర్తించారు. ప్రస్తుతం ఆస్పత్రికి వస్తున్న రోగుల్లో 60 శాతం మంది మలేరియా, వైరల్ జ్వరాల బారినపడిన వారే ఉన్నారని వైద్యులు చెబుతున్నారు. సాలూరు మండలం మామిడిపల్లి పిహెచ్‌సి పరిధిలో ఎక్కువ గిరిజన గ్రామాలే ఉన్నాయి. ఇక్కడ గత పది రోజుల్లో 300 మంది జ్వరపీడితులను నిర్ధారించారు. జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ అధికారులు తప్పుడు లెక్కలు చెప్తున్నారు. ప్రతి పిహెచ్‌సిలోనూ జ్వర పీడితుల కేసులు నమోదవుతున్నా, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఒ జగన్మోహన్‌రావు మాత్రం జులైలో 388, ఆగస్టులో 549, సెప్టెంబర్‌లో ఇప్పటివరకు 121 మలేరియా కేసులు నమోదైనట్లు చెబుతున్నారు. డెంగీ కేసులు నమోదు కాలేదని తెలిపారు.

కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న విజయనగరం వాసులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరానికి చెందిన 20 మంది యాత్రికులు కేదార్‌నాథ్‌లో చిక్కుకున్నారు. గతంలో విజయనగరం తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసిన డిప్యూటీ తహశీల్దార్ కె.శ్రీనివాసరావు, ఆయన భార్య సహా 20 మంది కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి యాత్రకు వెళ్లారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో కేదార్‌నాథ్ ఆలయం వద్ద వారంతా చిక్కుకున్నారు. వీరిని హెలికాప్టర్ సహాయంతో తీసుకొచ్చే ప్రయత్నం చేసినా...వాతావరణం అనుకూలించకపోవడంతో మరో రెండు రోజులు అక్కడే ఉండాలని అధికారులు సూచించడంతో వారంతా ఆందోళనకు గురవుతున్నారు.

ఈ నేపథ్యంలో విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడుకు వారు సమాచారం ఇచ్చారు. ఆయన కేంద్ర ఏవియేషన్ అధికారులతో సంప్రదింపులు జరిపారు. ప్రస్తుతం ప్రతికూల వాతావరణం ఉండడంతో వారి తరలింపు ఇబ్బందికరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఎటువంటి ప్రమాదమూ లేదని, వర్షం తెరిపిస్తే క్షేమంగా వచ్చేస్తారని శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు 'ప్రజాశక్తి'కి ఫోన్ ద్వారా సమాచారం అందించారు.

రప్పించేందుకు చర్యలు : లోకేష్

కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రికులను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి లోకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, కేంద్రప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతున్నామని పేర్కొన్నారు. వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉత్తరాఖండ్ ప్రభుత్వ సహకారాన్ని కోరామని తెలిపారు.

ఆయుష్ సేవల అభివృద్ధికి కేంద్రం హామీ

- మంత్రి సత్యకుమార్‌యాదవ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఆయుష్ సేవల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ..90.84 కోట్లు నిధులు విడుదల చేసేందుకు అంగీకరించిందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆయుష్ శాఖను బలోపేతం చేస్తామని చెప్పారు. ఆయుష్ వైద్యశాలల్లో మందులను సరఫరా చేయడంతో పాటు, నిర్మాణ దశలో ఆగిపోయిన 50 పడకల ఆసుపత్రులను పూర్తిచేయనున్నట్లు తెలిపారు. పాడుబడిన ఆయుష్ డిస్పెన్సరీల పునర్నిర్మాణానికి , వివిద ఆయుష్ పథకాలతో పాటు ఆసుపత్రులను మెరుగుపరిచేందుకు , నూతన ప్రభుత్వ ప్రకృతి వైద్య కళాశాలల నిర్మాణానికి నిధులు కోరడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 126 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను పటిష్టం చేసేందుకు కేంద్ర సాయాన్ని కోరినట్లు తెలిపారు. విశాఖలో 50 పడకల ఆయుష్ ఆసుపత్రికి రూ.8.50కోట్లు, కాకినాడలోని ఆసుపత్రికి రూ. 8కోట్లు, ఆరోగ్య మందిరాలకు రూ.5.75కోట్లు, ఆయుష్ కళాశాలలకు రూ.20 కోట్ల కేంద్ర నిధులు రానున్నాయని చెప్పారు.

'లాయల్'..లాకౌట్

- ముందస్తు నోటీసులు ఇవ్వకుండా మూసివేత
- వీధిన పడ్డ 600 మంది కార్మికులు



పరిశ్రమ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు ఎస్ఇజెడ్‌లోని 'లాయల్ టెక్స్‌టైల్' పరిశ్రమ ఈ నెల ఆరవ తేదీన లాకౌట్ ప్రకటించింది. దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ దిగ్గజం ఉన్నఫళంగా లాకౌట్ ప్రకటించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కార్మికులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా మూసివేయడంతో అందులో పనిచేసే కార్మికులు రోడ్డునపడ్డారు.

లాయల్ టెక్స్‌టైల్ పరిశ్రమ అనగానే టక్కున గుర్తొచ్చేది సాంకేతిక ఆవిష్కరణలు. జౌళి, పట్టు పరిశ్రమకు చేయూతనివ్వడమే లక్ష్యంగా 1986లో ఈ పరిశ్రమ పురుడు పోసుకుంది. 2011లో మేనకూరు ఎస్ఇజెడ్‌లో 'శ్రీ విశాల టెక్స్‌టైల్ మిల్స్ పేరిట లాయల్ పరిశ్రమను స్థాపించారు. స్థానికంగా అర్హత ఉన్న నిరుద్యోగ యువతకు అందులో శాశ్వత ఉద్యోగాలు ఇచ్చారు. ప్రస్తుతం 600 మంది కార్మికులు సుమారు 13 ఏళ్లుగా పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. నష్టాలు రావడంతో పరిశ్రమను మూసివేస్తున్నాయని ఈ నెల ఆరున యాజమాన్యం ప్రకటించింది. ఇదే విషయాన్ని నోటీసుల్లోనూ పేర్కొంది. అయితే దీని వెనుక చాలా వదంతులు వినిపిస్తున్నాయి. కొందరు పై స్థాయి ఉద్యోగులు చేసిన అవకతవకలను సాకుగా చూపి ఏకంగా పరిశ్రమనే మూసివేశారన్న వదంతులు వినిపిస్తున్నాయి. రుణాల ఎగవేతకు, కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలు, పిఎఫ్ మొత్తాన్ని ఎగవేసేందుకు ఈ డ్రామాకు తెరతీసిందని పలువురు ఆరోపిస్తున్నారు. కార్మికులకు తెలియకుండానే 300 మందికి నోటీసులు జారీ చేసినట్లుగా మోసపూరిత లేఖలను పరిశ్రమ యాజమాన్యం రాయించుకుందన్న ఆరోపణ ఉంది.

లాకౌట్‌పై విచారణ జరపాలి: అంగేరి పుల్లయ్య, సిఐటియు ఉపాధ్యక్షులు

లాభాల్లో నడుస్తున్న పరిశ్రమను నష్టాల పేరిట అర్ధాంతరంగా మూసివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పారిశ్రామిక వివాదాల చట్టంలోని అంశాలను ధిక్కరించి ఏకపక్షంగా పరిశ్రమను మూసివేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించడంలో కుట్ర కోణం దాగుంది. లాకౌట్ కారణంగా వీధినపడ్డ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలనీ, కార్మికులకు నెలల వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

మూసివేతను అడ్డుకోవాలి: విజయమ్మ, కార్మికురాలు



లాయల్ పరిశ్రమను పూర్తిగా మూసేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఒకవేళ తప్పదనుకుంటే మాకు రావాల్సిన ఆరు నెలల బకాయి, పీఎఫ్, గ్రాట్యూటీ చెల్లించాలి. పరిశ్రమపైనే మా బతుకులు ఆధారపడ్డాయి.

మెగా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- డిజిపి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజీపడదగిన కేసులకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు శనివారం నాడు దేశవ్యాప్తంగా జరుగనున్న మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని డిజిపి ద్వారకా తిరుమలరావు ఆదేశించారు. మెగా లోక్ అదాలత్‌పై జిల్లాల ఎస్‌పి, కమిషనర్‌లతో శుక్రవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమలరావు మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లలో రాజీపడదగిన కేసులను గుర్తించి లోక్ అదాలత్ ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. మెగా లోక్ అదాలత్‌పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. శనివారం జరిగే లోక్ అదాలత్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి ప్రత్యేక బహుమతులు ఇస్తామని తెలిపారు. ఎపిఎస్ ఆర్‌టిసి కూడా లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లు అడిషనల్ డిజిపిలు, రేంజ్ ఐజి, డిఐజిలు పాల్గొన్నారు.

అలుపెరగకుండా సేవలు

ఫైర్ సిబ్బందికి డిజి అభినందనలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వరద ప్రాంతాల్లో ఫైర్ సర్వీస్ ఉద్యోగులు అలుపెరగకుండా బాధితులకు అండగా నిలిచారని ఫైర్ డిజి మాదిరెడ్డి ప్రతాప్ తెలిపారు. తాడేపల్లిలోని తమ కార్యాలయంలో అగ్నిమాపక సిబ్బందిని శుక్రవారం ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ బుడమేరుకు వరదల్లో విజయవాడ నగరంలోని 32 వార్డులు దెబ్బతిన్నాయని చెప్పారు. వరద ప్రాంతంలో బాదితులకు అండగా వుంటూ పదిరోజులు పనిచేయడం అభినందనీయమని తెలిపారు. వరదల్లో చిక్కుకుపోయిన వృద్ధులు, పిల్లలు, మహిళలను ఆస్పత్రికి తరలించడంలో అగ్నిమాపక సిబ్బంది బాగా పనిచేశారని కొనియాడారు. లక్షా 25వేల మందికి అవసరమైన మందులు, భోజనం అందించారని చెప్పారు. 13 వేల మందిని వరదల నుంచి బయటకు తీసుకువచ్చామన్నారు. వరద వెళ్లిన అనంతరం బురదను పూర్తిగా శుభ్రం చేసేలా పనిచేశామని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా ప్రతిరోజూ ఎనిమిది వేల ఇళ్లను శుభ్రం చేశామన్నారు. ఫైర్ సిబ్బంది పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా అభినందించారని చెప్పారు.

4 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు : ఇఒ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబరు నాలుగు నుంచి 12 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఆ ఏర్పాట్ల పురోగతిని అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి వివిధ శాఖ అధికారులతో తిరుమల అన్నమయ్య భవనంలో ఇఒ శ్యామలరావు సమీక్షించారు. ఎనిమిదిన గరుడసేవ రోజున అదనపు పార్కింగ్ ప్రాంతాల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ పనుల పురోగతి, రవాణా, వసతి, నీరు, అన్నప్రసాదాల పంపిణీ, శ్రీవారి సేవకుల ఏర్పాటు, ఉద్యాన విభాగం అలంకరణలు, లడ్డూల నిల్వ, ఉత్తమ కళా బృందాల ఎంపిక, అదనపు మరుగుదొడ్ల తదితర అంశాలపై సమీక్షించారు. అనంతరం అధికారులతో కలిసి లడ్డూ కాంప్లెక్స్, పోటును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్ సిఇ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఇఇ-1 సుబ్రహ్మణ్యం, రవాణా విభాగం జీఎం శేషారెడ్డి, సిపిఆర్ఒ టి. రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న మాజీ సిఎస్ ఎల్‌వి సుబ్రహ్మణ్యం

తిరుమల శ్రీవారిని ఎపి మాజీ సిఎస్, టిటిడి మాజీ ఇఒ ఎల్‌వి సుబ్రహ్మణ్యం దర్శించుకున్నారు. అనంతరం తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో శుక్రవారం జరిగిన గణేశ నవాహ్నిక ఉత్సవాల్లో అదనపు ఇఒ వెంకయ్య చౌదరితో కలిసి పాల్గొన్నారు. విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ధర్మగిరి ప్రిన్సిపల్ కెఎస్ఎస్ అవధాని, విఎస్ఒ సురేంద్ర పాల్గొన్నారు.

గెలాక్సీ ఎస్ 24 అల్ట్రాపై రూ.20వేలు తగ్గింపు



న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా స్మార్ట్‌ఫోన్‌పై రూ.20వేల వరకు తగ్గింపు ప్రకటించింది. పరిమిత కాల వ్యవధి ఆఫర్‌లో భాగంగా రూ.1,09,999కి అందుబాటులో ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. దీని అసలు ధర రూ.1,29,999గా పేర్కొంది. ప్రత్యేక ధరలో రూ. 8000 ఇన్‌స్టంట్ క్యాష్ బ్యాక్‌తో పాటు రూ.12000 అదనపు అప్‌గ్రేడ్ బోనస్‌ను అందిస్తున్నట్లు పేర్కొంది. వినియోగదారులు 24 నెలల పాటు నో-కాస్ట్ ఈఎంఐ ప్రయోజనం సైతం పొందవచ్చని వెల్లడించింది.

ఆ ఆరోపణలన్నీ అవాస్తవాలే..

- సెబీ చీఫ్ మాధబి బుచ్ బుకాయింపు

న్యూఢిల్లీ : సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ) ఛైర్‌పర్సన్ మాధబి పురి బుచ్‌పై వచ్చిన తీవ్ర అవినీతి ఆరోపణలపై ఆమె ఎట్టకేలకు స్పందించింది. తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలని, అవమానకరమైనవిగా మాధబి పేర్కొన్నారు. ఈ మేరకు తన భర్తతో ధావల్ బచ్‌తో కలిసి ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. సెబీ నిర్దేశించిన అన్ని నియమాలు, మార్గదర్శకాలకు తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు.

భారత్‌లోకి ఫోర్డ్ మళ్లీ ప్రవేశం

న్యూఢిల్లీ : అమెరికాకు చెందిన ఆటోమొబైల్ కంపెనీ ఫోర్డ్ తిరిగి భారత మార్కెట్లోకి ప్రవేశించనుంది. తమిళనాడులోని చెన్నయ్ ప్లాంట్‌లో వాహన తయారీ చేపట్టాలని నిర్ణయించింది. ఇక్కడ తయారైన వాహనాలను విదేశాలకు ఎగుమతి చేయనున్నట్లు అక్కడి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చింది. 2021లో ఫోర్డ్ సంస్థ భారత్‌లో తయారీని నిలిపివేసింది. గుజరాత్‌లోని సనంద్ ప్లాంట్‌ను టాటా మోటార్స్‌కు అమ్మేసింది. కాగా.. ఇటీవల తమిళనాడు సిఎం స్టాలిన్ అమెరికాలో పర్యటించినప్పుడు.. ఫోర్డ్ యాజమాన్యంతో చర్చలు జరిపి తిరిగి సంస్థ కార్యకలాపాలను ప్రారంభించాలని కోరగా.. ఫోర్డ్ మోటార్స్ సమ్మతించింది.




వారివో మోటార్ నుంచి హైస్పీడ్ సిఆర్‌ఎక్స్ స్కూటర్

న్యూఢిల్లీ : విద్యుత్ ద్విచక్ర వాహన కంపెనీ వారివో మోటర్ ఇండియా కొత్తగా హైస్పిడ్ స్కూటర్ సిఆర్‌ఎక్స్‌ను విడుదల చేసింది. వినియోగదారులు విభిన్న రోజువారీ ప్రయాణ అవసరాలను తీర్చేలా దీన్ని డిజైన్ చేసినట్లు పేర్కొంది. ఈ అధునాతన ఇ-స్కూటర్ ధరను రూ.79,999గా నిర్ణయించినట్లు తెలిపింది. గంటకు గరిష్టంగా 55 కిలోమీటర్లు ప్రయాణించగలదని వెల్లడించింది. ఫైర్‌ప్రూఫ్, బ్లాస్ట్ ప్రూఫ్ బ్యాటరీ భద్రత ఫీచర్‌తో దీన్ని అందుబాటులోకి తెచ్చామని వారివో మోటార్ డైరెక్టర్ రాజీవ్ గోయెల్ తెలిపారు.

వడ్డీ రేట్ల తగ్గింపునకు తొందరేంలేదు

- ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత వెల్లడి



న్యూఢిల్లీ : వడ్డీ రేట్ల తగ్గింపునకు తొందరపడబోమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. దీంతో అక్టోబర్‌లో జరగనున్న ఆర్‌బిఐ మానిటరీ పాలసీ సమావేశంలో కీలక వడ్డీరేట్లను తగ్గిస్తారన్న నిపుణుల అంచనాలకు శక్తికాంత తాజాగా చెక్ పెట్టినట్లయ్యింది. సింగపూర్‌లో బ్రెట్టన్ వుడ్స్ కమిటీ నిర్వహించిన సదస్సులో శక్తికాంత మాట్లాడుతూ.. ద్రవ్యోల్బణాన్ని 2-6 శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎలాంటి ఆర్థిక పరిస్థితుల్లోనైనా ద్రవ్యోల్బణాన్ని నాలుగు శాతంగా ఉంచేలా ప్రణాళికలు వేసుకున్నామన్నారు. వరుసగా రెండో నెలలోనూ ద్రవ్యోల్బణం నాలుగు శాతం కంటే తక్కువగా చోటు చేసుకుందని గుర్తు చేశారు. అయినప్పటికీ కీలక వడ్డీరేట్ల తగ్గింపు అంశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోబోమని స్పష్టం చేశారు. పాలసీ విధానకర్తలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. కరోనా కారణంగా తగ్గిపోయిన ఆర్థిక కార్యకలాపాలు క్రమంగా పుంజుకుని వృద్ధిపథంలో కొనసాగుతున్నాయన్నారు. 2021-24 మధ్య కాలంలో భారత జిడిపి సగటున 7.5 శాతంగా ఉందని.. కాగా 2024 జూన్ త్రైమాసికంలో 6.5 శాతానికి పరిమితమయ్యిందన్నారు. ఇందుకు సార్వత్రిక ఎన్నికల వల్ల ప్రభుత్వ వ్యయాలు మందగించడమే కారణమన్నారు. కరోనా కాలంలో రుణాలపై వడ్డీ రేట్లను భారీగా పెంచి.. రెపోరేటును 6.5 శాతానికి చేర్చింది. కాగా.. గడిచిన ఏడాదిన్నర పైగా కాలంలో వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తోంది. హెచ్చు వడ్డీ రేట్లతో రుణాలు భారం కావడంతో రుణగ్రహీతలు గత కొంత కాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION

'E' Procurement Notice No.15/VMC/CDB/2024-25, Dt.13-09-2024

Repairs, fountains, walking track and play equipments, garden fencing, greenery (Total 10 works)- Est. Amount.253.95 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen @ www.tender.apeprocurement.gov.in.

S/d- For COMMISSIONER

ఐబిసి, 2016 క్రింద అమ్మకపు ప్రకటన

సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)

లిక్విడేటర్ యొక్క చిరునామా: 6-3-249/6, 402, 4వ అంతస్తు, 'అల్కాజర్ ప్లాజా & టవర్స్", రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 Email - cirp.sbil@gmail.com

ఇ-వేలం

ఇందుమూలంగా ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ 2016 మరియు అందులో పేర్కొన్న రెగ్యులేషన్స్ క్రింద సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా తేది.01 మార్చ్, 2024నాటి ఉత్తర్వు ఆధారంగా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్-2 ద్వారా నియమించిన లిక్విడేటర్ ద్వారా మెసర్స్ సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) CIN - U27100TG2007PLC 056809, దీని రిజిస్టర్డ్ ఆఫీసు: ప్లాట్ నెం.73, లేన్ నెం.5, రోడ్ నెం.72, ప్రశాసన్ నగర్, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500086, ఇండియా యొక్క ఆస్తుల అమ్మకం కొరకు బిడ్లను ఆహ్వానిస్తున్నారు.

సంబంధిత వివరాలు

రిజర్వు ధర	అప్షన్ ఏ: రూ.6.00 కోట్లు (వర్తించే పన్నులు మరియు సుంకాలను విజయవంతమైన బిడ్డరుదారు విడివిడిగా చెల్లించాలి) అప్షన్ బి: రూ.6.00 కోట్లు (వర్తించే పన్నులు మరియు సుంకాలను విజయవంతమైన బిడ్డరుదారు విడివిడిగా చెల్లించాలి) రెండు అప్షన్ల కోసం వేలం "ఎక్కడ ఎలా ఉన్నది', "ఉన్నట్లుగానే", "ఏదైనా ప్రాతపదికన" & నో రికోర్స్ ప్రాతపదికన' నిర్వహించబడుతుంది మరియు నగదు మరియు బ్యాంక్ బ్యాలెన్సులు/డిపాజిట్లు / మార్జిన్ మనీ మరియు కార్పొరేట్ రుణగ్రహీతని విజయవంతమైన ఇ-వేలంలో పాల్గొనేవారికి బదిలీచేసిన తేదీ వరకు మరియు వర్తించే అన్ని బకాయి ఇ-వేలం మొత్తాన్ని చెల్లించిన తేదీవరకు వాటిపై వడ్డీని బదిలీ చేయవద్దు. రెండు అప్షన్ల కింద, తదుపరి బిడ్ రూ.0.10 కోట్లు (బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం) మల్టిపుల్‌లుగా ఉంటుంది.
విక్రయించుటకు ఉద్దేశించిన ఆస్తుల విధానం	అప్షన్ ఏ: ఐబిబిఐ (లిక్విడేషన్ (ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 32ఏ మరియు 33(1)తో చదవగల రెగ్యులేషన్ 32(ఇ) ప్రకారం గోయింగ్ కన్సర్న్‌గా కంపెనీ విక్రయం. అప్షన్ బి: ఐబిబిఐ (లిక్విడేషన్ (ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 32ఏ మరియు 33(1)తో చదవగలరెగ్యులేషన్ 32(ఎఫ్) ప్రకారం గోయింగ్ కన్సర్న్‌గా కార్పొరేట్ డెటార్ వ్యాపారం(ల) విక్రయం.
ఈఎండి	అప్షన్ ఏ కోసం, ఈఎండి: రూ. 0.60 కోట్లను 8 అక్టోబర్, 2024 లోగా సమర్పించాలి అప్షన్ బి కోసం, ఈఎండి: రూ. 0.60 కోట్లను 8 అక్టోబర్, 2024 లోగా సమర్పించాలి ((ప్రతి ఇన్‌స్టాట్‌మెంట్‌కు సా.5:00 గంటల వరకు) (ప్రతి అప్షన్‌కు విడిగా ఉంటుంది)
వేలం తేది & సమయం	గురువారం, 10 అక్టోబర్, 2024 మ.12.00 నుండి 2.00 వరకు. 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో, అనగా వేలం ముగిసే ముందు చివరి 5 నిమిషాలలోపు బిడ్ చేసినట్లయితే ప్రతిసారి ఇ-వేలం ముగింపు సమయం 5 నిమిషాలు పొడిగించబడుతుంది.

రెండు అప్షన్లకు సంబంధించిన నియమాలు:

1) ఇ-వేలం ప్లాట్ ఫారమ్ www.auctionbazaar.com ద్వారా దిగువ సంతకందారు వారిచే విక్రయం చేయబడుతుంది (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)
2) ఇ-వేలం విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనల కొరకు www.auctionbazaar.com లేదా www.sai bhaskarironslimited.in లో అందుబాటులో ఉన్న పూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రాన్ని చూడండి లేదా లిక్విడేటర్, cirp.sbil@gmail.comకు ఇమెయిల్ పంపడం ద్వారా కూడా పొందవచ్చు ఫోన్ నెం.9959223615 లేదా శ్రీ ఎస్ ఉపేంద్ర రెడ్డి, ఇమెయిల్: supendrareddys @gmail.com కి ఇమెయిల్ పంపడం ద్వారా కూడా పొందవచ్చు, ఫోన్ నెం.7799278523.
3) ఇ-వేలం వివరాలు & పాల్గొనడం కోసం, శ్రీ రామ్ చంద రావు, ఫోన్ నెం.8978377228, శ్రీ శివ, ఫోన్ నెం.8886667111, మెయిల్: contact@ auctionbazaar.com వారిని సంప్రదించండి.
4) ఆసక్తిగల బిడ్డరుదారులు ఆసక్తి వ్యక్తీకరణ (ఇఓఐ) సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం:28.09.2024న సా.5:00 గం.లు ఐఎస్టీ వరకు.
5) తనిఖీ తేదీ & సమయం:14 సెప్టెంబర్, 2024 నుండి 28 సెప్టెంబర్, 2024 వరకు పనివేళల్లో.
6) అర్హత కలిగిన బిడ్డర్లు మాత్రమే ఇఎండి& ఇతర ఫారాలను చెల్లించడానికి చివరి తేదీ మరియు సమయం: 08.10.2024న సా.5:00గం.లు ఐఎస్టీకి.
7) ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను సందర్శించి, బిడ్‌ను సమర్పించవలసిందిగా అభ్యర్థించారు.
8) ఇ-వేలం యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను ఆమోదించడానికి లేదా రద్దుచేయడానికి లేదా పొడిగించడానికి లేదా సవరించడానికి లిక్విడేటర్‌కు హక్కు ఉంది.
9) ఇ-వేలం నోటీసులో ఏదైనా అనుబంధం / స్పష్టీకరణలు & సవరణలు లేదా ఈ ఇ-వేలం నోటీసుకు సంబంధించిన ప్రక్రియ పత్రం కార్పొరేట్ డేటార్ వెబ్‌సైట్ (www.saibhaskarironslimited.in)లో అప్‌లోడ్ చేయబడుతుంది. పబ్లిక్ ప్రకటన లేదా పేపర్ ప్రచురణ లేదా ఏదేని ఇతర విధానంలో ఉండదు.

సం/- డా.కొండపల్లి వెంకట్ శ్రీనివాస్
Reg. No. IBBI/IPA-001/IP-P00520/2017-18/10945
లిక్విడేటర్, సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్
Email cirp.sbil@gmail.com

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-08-2024

నమోదిత కార్యాలయం: 601 & 602, పెనిన్సుల బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్ ఎ, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400 013

డిసిబి బ్యాంక్

బహిరంగ ప్రకటన

అభరణాల వేలం కమ్ ఆహ్వాన నోటీసు

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు డిసిబి బ్యాంక్ లిమిటెడ్ నుండి అభరణాలు ఎదురుగా వారిచే పొందిన రుణసౌకర్యాలు మొత్తం బకాయిలు చెల్లించుటకు నోటీసులు జారీచేయబడినాయి. మొత్తం బకాయిలు చెల్లించుటలో వారు విఫలమైన కారణంగా తాకట్టుపెట్టిన అభరణాల వేలం నిర్బంధంగా మేము నిర్వహిస్తున్నాము. డిసిబి బ్యాంక్ లిమిటెడ్ ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా(లు) తొలగించుట/ వేలం తేది(లు) మార్చే అధికారం కలదు. **21.09.2024 & 23.09.2024**న **మ.12:00** గం.ల నుండి **మ.03:00** గం.ల వరకు వేలం **https://gold.samil.in** ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడును.

క్ర. సం	ఖాతాదారుని ఐడి	ఖాతాదారుని పేరు	ప్రాంతం/ప్రదేశం
1	105044252	పచ్చిగోళ్ల శివ శంకరం	ఆకివీడు
2	104683503	షేక్ హసీన	అనంతపురం
3	104994995	ఎస్.మాధవ	అనంతపురం
4	105803953	కాశీపోగుల లక్ష్మి	అనంతపురం
5	106621623	పామిరెడ్డి మదనమోహన్ రెడ్డి	అనంతపురం
6	106640797	ఇరుకుల హరీష్	అనంతపురం
7	106660024	షేక్ ఫారూక్	అనంతపురం
8	106690575	ఉడమల రామకృష్ణ	అనంతపురం
9	101941565	బుద్ధరాజు శాంతాదేవి	చిట్టివలస
10	106492824	పసుపులాటి శ్రీ రామ భార్	ఏలూరు
11	105030946	చేకూరి విద్య	గంగాధరపురం
12	103015358	ఎర్రబొత్తుల సురేంద్ర రెడ్డి	గుంటూరు
13	106349068	కాలువ రవి కుమార్	గుంటూరు
14	102801159	చేబ్రోలు రవి కిరణ్	కాకినాడ
15	104997185	మద్దాల రామకృష్ణ	కాకినాడ
16	104989993	శల్కాపురం సుభద్ర	కర్నూలు
17	106300201	రామపోగు కరుణ	కర్నూలు
18	106320663	గంధ జయలక్ష్మి	కర్నూలు
19	106647233	పోలికి షమీన	కర్నూలు
20	101282356	చల్లా శ్రీనివాసరెడ్డి	నల్లపాడు
21	102911406	వజ్రాల శివ నాగిరెడ్డి	నల్లపాడు
22	106636393	చల్లా లక్ష్మారెడ్డి	నల్లపాడు
23	101649665	వరద నాగలక్ష్మి	రాజమండ్రి
24	102690242	నాడిగట్ల సురేష్	రాజమండ్రి
25	106506180	వాసిరెడ్డి పద్మావతి	రాజమండ్రి
26	106695417	మొండి గణేష్	రాజమండ్రి
27	106012829	నూక చంద్రశేఖర్	శ్రీకాకుళం
28	106348824	సూరి కోటేశ్వరి	శ్రీకాకుళం
29	106560619	ఎస్.చిరంజీవి రెడ్డి	తిరుపతి
30	100969385	మెండు గోవర్ధన్ గణేష్	విజయవాడ
31	102785621	బైపుడి నాగేశ్వరరావు	విజయవాడ
32	103717132	బైపుడి అరుణకుమారి	విజయవాడ
33	102918464	ఆసరపల్లి మణికంఠ	విశాఖపట్నం
34	105088410	దాలై సుమిత్ర	విశాఖపట్నం
35	105623416	ఆరిశెట్టి శ్రవణ గౌరి	విశాఖపట్నం
36	105625616	తంపర సీతారామ్	విశాఖపట్నం
37	105882898	కోన సరస్వతి	విశాఖపట్నం
38	105042323	గౌడు సింహాచలం	విజయనగరం
39	105277510	నమ్మి గోపాలకృష్ణమూర్తి	విజయనగరం
40	105502836	షేక్ ఇబ్రహీం	విజయనగరం

షెడ్యూల్ వేలం తేది ముందు వరకు ఉన్న వడ్డీ మరియు చార్జీలుతో పూర్తి బకాయిలు చెల్లించే సౌలభ్యం సంబంధిత రుణగ్రహీతలు/తాకట్టుపెట్టిన వారికి చివరిగా ఒక అవకాశం ఇవ్వడమైనది విఫలమైతే ఈ అభరణాలు వేలం వేయడం జరుగుతుంది. ఒకవేళ వేలం సూచించిన వేలం తేదిలలో పూర్తికాలేకపోయినట్లయితే తదుపరి నోటీసు లేకుండా వేలం ఇతర రోజులు కొనసాగించబడును. బిడ్ల వేలం మరియు అంగీకారంలో పాల్గొనడం డిసిబి బ్యాంక్ యొక్క స్వంత అభీష్టానుసారం ఉంటుంది.
దయచేసి గమనించవలసింది ఏమనగా వేలం **"ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి ఆధారం", "ఏది ఏమైనా ఆ పద్ధతిగా"** మరియు **"ఎలాంటి మద్దతు లేకుండా"** జరుగును, అభరణాలకు సంబంధించి ఎలాంటి దావాలకు బాధ్యత వహించదు. వేలంలో పాల్గొనుటకు బిడ్డర్‌లు వివరణాత్మక నిబంధనలు & షరతుల కొరకు **https://gold.samil.in** చూడండి.

తేది: 14.09.2024

సం/- అధీకృత అధికారి
డిసిబి బ్యాంక్ లిమిటెడ్

సంపాదకీయం

'ఉక్కు' ఉసురు తీస్తారా?

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలోని బ్లాస్ట్ ఫర్నేస్-3 ను గురువారంనాడు మూసివేయడం 'ఉక్కు' ఊపిరి తీసే కుట్రగా స్పష్టమవుతోంది. గడచిన మార్చి నెలలోనే బ్లాస్ట్ ఫర్నేస్-1ను మూసివేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కోకింగ్ కోల్ కొరతగా ఉందనీ, వర్కింగ్ క్యాపిటల్ సమస్య ఉందన్న సాకుతో మరో ఫర్నేస్ మూసేయడం కుట్ర పూరితమే! కేవలం ఒక్క ఫర్నేస్ మాత్రమే ప్రస్తుతం పని చేస్తోంది. అది కూడా ఎన్ని రోజులు నడుస్తుందో చెప్పలేని పరిస్థితి. ప్రస్తుతం ఉన్న కోకింగ్ కోల్ నిల్వలు ఐదారు రోజులకు మాత్రమే సరిపోతాయనీ, కొత్తగా సరుకు రానట్లయితే ఆ ఫర్నేస్ కూడా మూసేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కార్మికులు బెంగటిల్లుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు 1982లో ఉత్పత్తి ప్రారంభించిన తరువాత ఎన్నడూ ఇలాంటి దుస్థితి తలెత్తలేదు. ప్రతి రోజూ మూడు ఫర్నేస్‌ల నుండి 20 వేల టన్నుల లిక్విడ్ స్టీల్ ఉత్పత్తికి 14 వేల టన్నుల కోకింగ్ కోల్ అవసరమనీ, సాధారణంగా 45 రోజులకు సరిపడా అంటే సుమారు 6.3 లక్షల టన్నులు నిల్వ చేసుకోవాలనీ అధికారులంటున్నారు. అలాంటిది ప్రస్తుతం 20 వేల టన్నుల కోకింగ్ కోల్ ఉన్నందున ఒక్కొక్కటిగా ఫర్నేస్‌లను మూసివేస్తున్నారు. మరోవైపున అదానీ యాజమాన్యంలోని గంగవరం పోర్టు కూడా స్టీల్ ప్లాంట్ ఎగుమతి దిగుమతుల్లో కిరికిరి పెట్టి మరిన్ని ఇబ్బందులకు కారణమవుతోంది. ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు మాత్రమే చాలా పరిమితమైన పరిమాణంలో ముడి సరుకును రవాణా చేసింది.

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రభుత్వ వాటాలు అమ్మేసి ప్రైవేటుకు అప్పగిస్తామని కేంద్ర ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ శాఖ (దీపమ్) కార్యదర్శి ప్రకటన వెలువడినప్పటి నుండి గడచిన మూడున్నరేళ్లకు పైగా ఉక్కు కార్మికులు నిలకడగా పోరాటం చేస్తున్నారు. విశాఖ, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలతోబాటు యావత్ రాష్ట్రంలోనూ వివిధ రూపాల్లో ఆందోళనలు జరిగాయి. సరిగ్గా రెండు నెలల క్రితం విశాఖ విచ్చేసిన కేంద్ర ఉక్కు శాఖామాత్యులు హెచ్‌డి కుమారస్వామి ప్లాంటు ప్రైవేటీకరణ జరగబోదని ఒకవైపున అంటూనే ప్రధాని అనుమతి లేనిదే ఆ మాట చెప్పే పూర్తి అధికారం తనకు లేదంటూ అశ్వత్థామ హత: కుంజర: అన్న రీతిలో మాట్లాడి వెళ్లారు. ఈ రెండు నెలల్లో ప్లాంటు పురోభివృద్ధికి చర్యలు లేవు సరికదా ఉద్యోగులు, కార్మికుల జీతాలు చెల్లింపునకు కూడా ఇబ్బందులు పెడుతున్నారు. ఉత్పత్తిని కునారిల్లజేస్తున్నారు. ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదనకు నిరసనగా ఈ నెల పదో తేదీన రాష్ట్ర వ్యాపిత ధర్నాల్లో కార్మిక వర్గానికి తోడుగా రైతులు, వ్యవసాయ కార్మికులు కూడా పాల్గొన్నారు. ఇలా విశాఖతోపాటు రాష్ట్రంలోనూ ఆందోళనలు సాగుతున్న నేపథ్యంలో ప్లాంటు ప్రైవేటీకరణకు పాలకులు సాహసించలేక ముడి సరుకు చాలదనీ, వర్కింగ్ క్యాపిటల్ లేదనీ సాకులు చెప్పి ఉక్కు కర్మాగారం ఉసురు తియ్యాలని చూస్తున్నారు. అలా అయితే ప్రైవేటుకు ఇవ్వడం తేలికవుతుందని కార్పొరేట్- మతతత్వ కూటమి సర్కారు ఎత్తుగడలా ఉంది.

కేంద్ర ప్రభుత్వ కుట్రలను వమ్ముచేసి అశేష త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవడం రాష్ట్ర ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం. అది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత కూడా! విశాఖ ఉక్కు మూడు ఫర్నేసులూ పని చేసేలా తగినంత కోకింగ్ కోల్ కేటాయింపులు సాధించాలి. దీర్ఘ కాలంగా పెండింగ్‌లోనున్న, ప్లాంటు మనుగడకు కీలకమైన సొంత ముడి ఇనుము గనులను కేటాయింపజేయాలి. ఉద్యోగులు, కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించడంతో సహా వర్కింగ్ క్యాపిటల్ తదితర సమస్యలనూ పరిష్కరించాలి. కేంద్రంలో టిడిపి మద్దతుపైనే ఆధారపడి ఎన్‌డిఎ సర్కారు మనుగడ సాగుతున్నందున దానిపై ఒత్తిడి తెచ్చి ఉక్కు ప్రైవేటీకరణను ఉపసంహరింపజేయడం తెలుగుదేశం పార్టీ విద్యుక్త ధర్మం. రాష్ట్ర ప్రభుత్వం, ప్రధానంగా ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం. కార్మికోద్యమాలు, ప్రజల సంఘీభావాలు మాత్రమే ప్రభుత్వాలపై ఒత్తిడి నిర్మించగలవు.

మహనీయుల మాట



**ఆహారం రుచిగా లేదని
ఫిర్యాదు చేసే ముందు
తినడానికి ఏమీ లేని
పేదవారి గురించి ఆలోచించు.**

- మదర్ థెరిస్సా

విమర్శ

వరదలో బురద రాజకీయం



> తెలుగుదేశం, వైసిపి పార్టీలు పరస్పరం బురద జల్లుకుంటున్నాయి. ఈ దుస్థితికి ఇద్దరి బాధ్యత ఉంది. మరోవైపు గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి చోద్యం చూస్తున్నది. కేంద్రంలోనే కాదు, రాష్ట్ర ప్రభుత్వంలోనూ గతంలోనూ, నేడు భాగస్వామిగా కూడా ఉన్నది. ప్రకృతి వైపరీత్యాలలో రాష్ట్రాలను ఆదుకొని, సహాయం చేయాల్సిన ప్రధాన బాధ్యత కేంద్రానిదే.

బుడమేరు, కృష్ణా నది వరదలు తగ్గాయి. బురద, మురుగు తగ్గలేదు. ప్రజలు తీవ్ర కష్టాల్లో ఉన్నారు. వరదలో ప్రధాన పార్టీల బురద రాజకీయం మాత్రం యథేచ్ఛగా సాగుతోంది. నిజాలను, తమ వైఫల్యాలను బురదలో కప్పేస్తున్నారు. గోదావరి, ఏలేరు, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో వరదలు విస్తరిస్తున్నాయి .

కృష్ణా నది, బుడమేరు వరదలతో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలు తీవ్రంగా నష్టపోయాయి. విజయవాడ నగరం నిండా మునిగింది. గత కొన్ని దశాబ్దాలుగా ఇంత నష్టం ఎప్పుడూ చూడలేదు. రెండు లక్షలకు పైగా కుటుంబాలు పూర్తిగా నీట మునిగాయి. సర్వస్వం కోల్పోయారు. పంట పొలాలు దెబ్బతిన్నాయి. అసంఘటిత కార్మికులు, వృత్తిదారులు, చిరు వ్యాపారులు సర్వనాశనమయ్యారు. చిన్న వ్యాపారాల మొదలు పరిశ్రమల వరకు కోలుకోలేని సంక్షోభంలో పడ్డాయి. ప్రతి కుటుంబంలో రూ.లక్ష తగ్గకుండా లక్షలాది రూపాయల వ్యక్తిగత సామగ్రి, ఆస్తి నష్టం జరిగింది. వ్యాపారం, పరిశ్రమలు, సంస్థల నష్టం అంచనాలకు మించిన రీతిలో వుంది. ప్రభుత్వమే రూ.6880 కోట్ల నష్టం జరిగిందని తక్షణ నివేదికలు రూపొందించింది. వాస్తవంగా ఈ అంచనా చాలా తక్కువ. వేలాది కోట్ల రూపాయల నష్టం జరిగింది. తక్షణ నష్టమే కాదు, ఒకజీవిత కాలానికి జరిగిన కష్టంగా కనబడుతోంది. కోలుకోవటానికి దీర్ఘకాలం పడుతుంది.

ప్రకృతి వైపరీత్యం.. పాలకుల వైఫల్యం..

ఒకే రోజులో అత్యధిక వర్షపాతం వల్ల బుడమేరుకు వరదలు వచ్చాయని ప్రభుత్వం చెబుతున్న మాట నిజమే. కృష్ణా నదికి 11.5 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావటం అసాధారణమే. ఇది కచ్చితంగా ప్రకృతి వైపరీత్యమే. అయితే పాలకులు, ప్రభుత్వాల వైఫల్యాలు దీనికి తోడు అయ్యాయి.

కృష్ణా నది తీరాన విజయవాడలో రిటైనింగ్ వాల్ (రక్షణ గోడ) నిర్మించబడింది. దీనివలన నష్టం పరిమితమయ్యింది. గోడ నిర్మాణంలో ఉన్న లోపాలవలన కొంత ప్రాంతం ముంపునకు గురైంది. ఆ లోపాలు సరిచేయాల్సిందే. తొలి నుండి సిపిఎం, ప్రజాసంఘాలు, ప్రజలు కృష్ణా కరకట్ట ఇళ్ళు తొలగించకుండా గోడ నిర్మాణం చేస్తే రక్షించవచ్చని ప్రతిపాదనలు ప్రభుత్వాల ముందు ఉంచాయి. ఆందోళనలు చేశాయి. అనేకమంది రక్షణ గోడ అడిగితే హేళన చేశారు. ఇప్పుడు తెలుగుదేశం, వైసిపి పార్టీలు ఆ గొప్పతనం తమదని పోటీ పడి చెప్పుకుంటున్నాయి. ప్రజా ఉద్యమాల ఒత్తిడి వలన ఈ గోడ నిర్మాణం సాధ్యపడింది. గోడ వలన కృష్ణా నదీ తీరాన ప్రజలను కొంతమేరకు రక్షించగలిగారు. గుంటూరు జిల్లా వైపు రక్షణ గోడలేదు. లంక గ్రామాలతో సహా ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాలలో అనేక గ్రామాలు కృష్ణ వరదలతో ముంపునకు గురయ్యాయి.



సిహెచ్. బాబూరావు

బుడమేరు ముంపు నివారణలో గత రెండు దశాబ్దాలుగా పాలించిన పార్టీలు, ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి. ముంపు నివారించే చర్యలను పూర్తిగా విస్మరించారు. అందుకే ఇది ప్రకృతి వైపరీత్యం మాత్రమే కాదు, పాలకుల తప్పిదం, వైఫల్యం కూడా.

ఖమ్మం, ఎన్టీఆర్ జిల్లా సరిహద్దుల్లో పుట్టి వాగులు, వంకలు కలిసి బుడమేరుగా రూపాంతరం చెందింది. విజయవాడ నగరం గుండా వెళ్ళి కొల్లేరులో కలుస్తుంది. ఆరు దశాబ్దాల క్రితమే బుడమేరు నీటిని రిజర్వాయర్ ద్వారా అడ్డుకట్ట వేసి సరైన రీతిలో వినియోగించుకోవచ్చని ప్రణాళికలు రూపొందించారు. అవి ఆచరణ రూపం దాల్చలేదు. ప్రజాప్రయోజనాలకు బుడమేరు నీటిని వినియోగించకుండా పాలకులు దానిని దు:ఖదాయినిగా మిగిల్చారు. బుడమేరు నీటిని కృష్ణా నదిలో కలిపే బుడమేరు డైవర్షన్ ఛానల్‌ను మరింత వెడల్పు, లోతు చేసే ప్రణాళికలు నత్త నడకన నడిచాయి. వెలగలేరు వద్ద ఉన్న రెగ్యులేటర్ నిర్వహణలోనూ లోపాలు ఉన్నాయి. విజయవాడ నగరంలో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు పోయే కాలవల నిర్మాణానికి 450 కోట్ల రూపాయలు మంజూరు చేసి దశాబ్ద కాలం గడిచినా, సగం కూడా ఖర్చు పెట్టలేదు, నిర్మాణాలు పాక్షికంగా జరిగి ఆగిపోయాయి. దీనితో వరద తగ్గినా మురుగునీరు బయటకి పోయే మార్గం లేదు. బుడమేరు దిగువకు కొల్లేరులో కలిసే వరకు ఉన్న అడ్డంకులు, ఆటంకాలు నివారించే విషయంలోను పాలకుల వైఫల్యాలు కళ్ళకు కట్టినట్లు కనపడుతున్నాయి. కొల్లేరు లోను పెద్దలు వేల ఎకరాలు ఆక్రమించి చేపల చెరువులు నిర్మించారు. ఆ యా ప్రభుత్వాల కాలంలో పాలక పార్టీల నేతలు బుడమేరును ఆక్రమించి, ప్లాట్లుగా వేసి దొంగ రిజిస్ట్రేషన్లు చేసి అమ్మేశారు. సిపిఎం అనేకసార్లు పాలక నేతల ఆక్రమణలను ఆపాలని ఆందోళనలు చేసింది. ఆయా ప్రభుత్వాలు స్పందించలేదు. రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించిన, పాలిస్తున్న పార్టీలు ఈ వైఫల్యాలు అన్నింటికీ సమాధానం చెప్పాలి. జరిగిన నష్టానికి, ప్రజల కష్టాలకు వారు నైతిక బాధ్యత వహించాలి.

క్షేత్ర స్థాయికి అందని సహాయం

వరదలలో ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగారు. ప్రభుత్వం స్పందించింది. రాష్ట్రంలోని యంత్రాంగాన్ని దించింది. ప్రజలను ఆదుకోవటానికి కొన్ని చర్యలు తీసుకున్నారు. ప్రచారం ఎక్కువ.

క్షేత్ర స్థాయిలో పని అవసరానికి తగిన విధంగా లేదు. ఈ వాస్తవాన్ని గమనించాలి. మరోవైపు పర్యావరణ మార్పుల వలన తక్కువ సమయంలో అత్యధిక వర్షపాతం పడటం ఊహించనిది కాదు. మూడు రోజులు ముందు నుండి వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా, ప్రభుత్వం ఎందుకు కదల్లేదు? తీవ్రతను ఎందుకు గుర్తించలేదు? వెలగలేరు రెగ్యులేటర్ వద్ద గేట్లు ఎత్తివేసిన తర్వాత కూడా వరద వస్తుందని బాధితులకు ముందుగా ఎందుకు హెచ్చరించలేదు? వారిని పునరావాస కేంద్రాలకు ఎందుకు తరలించలేదు? ప్రజలకు ముందస్తు సమాచారం ఎందుకు ఇవ్వలేదు? వరద నుండి తమను రక్షించాలని ఆర్తనాదాలు పెడుతున్నా పడవలు, ఇతర వాహనాలు తగినంతగా ఏర్పాటు చేయకపోవడం తీవ్ర తప్పిదం కాదా? ఇది కచ్చితంగా ఈ ప్రభుత్వ వైఫల్యమే. వరదను ఆపలేక పోవచ్చు, కానీ ప్రజలను, వారి ఆస్తులను కొంతలో, కొంత కాపాడే అవకాశం ఉంది. వరద అనంతరం అనేక సహాయ కార్యక్రమాలు జరిగినా, అవి క్షేత్ర స్థాయికి పూర్తి స్థాయిలో అందలేదు. వరదలో చిక్కుకున్న వారి ఇళ్ళకు ఆహారం, కనీసం మంచినీళ్లు కూడా కష్టకాలంలో అందించలేకపోవడం నేరం కాదా?

ఈ వైఫల్యాలకు బాధ్యత కూటమి ప్రభుత్వానిదే

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం బుడమేరు వరద ముంపు నివారణ చర్యలలో ఘోరంగా వైఫల్యం చెందింది. బుడమేరు ముంపును పూర్తిగా విస్మరించింది. ఇది ముమ్మాటికి నిజం. ప్రజల కష్టాలకు నైతికంగా వారూ బాధ్యత వహించాల్సిందే. కానీ వైసిపి ప్రభుత్వ వైఫల్యాల పేరుతో టిడిపి ప్రభుత్వం తన బాధ్యతను తప్పించుకోలేదు. వైసీపీకి ముందు తెలుగుదేశం రాష్ట్రాన్ని అనేక సంవత్సరాలు పాలించింది. ఆనాడు ముంపు నివారణ చర్యలు చేపట్టలేదు. మరోవైపు వరద హెచ్చరికల విషయంలోనూ ప్రస్తుతం తీవ్ర లోపాలు జరిగాయి. తెలుగుదేశం, వైసిపి పార్టీలు పరస్పరం బురద జల్లుకుంటున్నాయి. ఈ దుస్థితికి ఇద్దరి బాధ్యత ఉంది.

చోద్యం చూస్తున్న కేంద్రం, బిజెపి

మరోవైపు గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి చోద్యం చూస్తున్నది. కేంద్రంలోనే కాదు, రాష్ట్ర ప్రభుత్వంలోనూ గతంలోనూ, నేడు భాగస్వామిగా కూడా ఉన్నది. ప్రకృతి వైపరీత్యాలలో రాష్ట్రాలను ఆదుకొని, సహాయం చేయాల్సిన ప్రధాన బాధ్యత కేంద్రానిదే.

14 రోజులు గడిచినా వరద పర్యటనలు తప్ప, కేంద్రం చిల్లి గవ్వ విదల్చలేదు. బృందాలు, అంచనాల పేరుతో కాలయాపన చేయటం, ఆ తర్వాత నీరు కార్చటం కేంద్రానికి సహజ ప్రక్రియగా మారిపోయింది. తక్షణమే పది వేల కోట్ల రూపాయలు కేంద్రం సహాయం చేయాలని డిమాండ్ చేస్తున్నా, కేంద్ర పాలకులు నోరు మెదపటంలేదు. మోడీ విదేశీ పర్యటనలలో, అమిత్ షా కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో మునిగి తేలుతున్నారు. ఆంధ్రప్రదేశ్ గురించి పట్టించుకునే తీరిక వారికి లేదా? కేంద్రంలో, రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వంగా చెప్పుకుంటూ ఎందుకు స్పందించరు? ముఖ్యమంత్రి గళం విప్పాలి, కేంద్రంపై ఒత్తిడి పెంచాలి.

తెలుగుదేశం, వైసిపి ఒకరిపై మరొకరు విమర్శలు కురిపించు కుంటున్నారు. కేంద్రంపై ఒత్తిడి చేయడంలో విఫలం అవుతున్నాయి. ఈ విషయంలో ఇద్దరిదీ ఒకటే దారి. తక్షణ సహాయమే కాదు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు బాధితులకు సహాయం చేయడంలో నిబంధనలు సడలించాలి. బడా కార్పొరేట్లకు రుణ మాఫీ చేసే కేంద్రం. వరద బాధితులు, రైతులు, పొదుపు సంఘాలు, వ్యాపారులు, చిన్న పరిశ్రమలకు ఎందుకు మాఫీ చెయ్యదు? రుణాలు రీ షెడ్యూల్ చేయాలి. ఇన్సూరెన్స్ కంపెనీలు దెబ్బ తిన్న వాహనాలు, ఇతర సామగ్రికి పరిహారం పూర్తి స్థాయిలో ఇవ్వాలి. గృహ నిర్మాణం, వ్యవసాయం ఇంకా అనేక పథకాల ద్వారా కేంద్ర ప్రభుత్వం సహాయం అందించాలి. అంతేకాదు బుడమేరు ముంపు నివారణ శాశ్వత చర్యలకు కేంద్రమే బాధ్యత వహించాలి. దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలి.

భజన కాదు, బాధితులకు అండగా నిలవండి

కానీ దురదృష్టవశాత్తు తెలుగుదేశం, వైసీపీలు రాష్ట్ర ప్రజలను గందరగోళంలో పడేస్తున్నాయి. వాస్తవాలను మరుగు పరుస్తున్నాయి. ప్రకాశం బ్యారేజీని కూల్చేయడానికి కుట్ర పన్నారని ఒకరు, ముఖ్యమంత్రి ఇల్లు కాపాడుకోవడానికి బుడమేరు గేట్లు వదిలారని మరొకరు ఇలా పరస్పర విమర్శలతో నిండా మునిగిన ప్రజలకు ఊపిరాడకుండా చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రధాన మీడియా...ప్రజల ప్రయోజనాలను విస్మరించి, ఆయా పార్టీలకు భజన చేసే పనిలో ఉండటం విచారకరం. ఆ యా పార్టీల కార్యకర్తలు, అభిమానులు అందరూ ఆ యా ప్రభుత్వాలు, పార్టీలు తప్పులు చేసినా సమర్థించుకుంటూ, ఎదుటివారిపై విమర్శలతోనే సంతృప్తి పడటం సరికాదు. ప్రభుత్వాలు, పార్టీలు తప్పులు చేస్తే సరిదిద్దాలి. ఎత్తిచూపాలి. అప్పుడే ప్రజలకు, ఆ యా ప్రభుత్వాలకు, పార్టీలకు కూడా మేలు జరుగుతుంది. ప్రజా కోణంతో ప్రభుత్వాలను, పాలక పార్టీలను నిలదీయాలి. వరదలపై యుద్ధం ముగిసిందని నేతలు చెబుతున్నారు. యుద్ధంలో ఒక దశ ముగిసింది. అసలు జీవన సమరం ఇప్పుడే ప్రారంభమైంది. పాలకులు దీనిని గుర్తించాలి.

ప్రభుత్వాల తక్షణ వైఫల్యాలే కాకుండా, దీర్ఘకాలిక ప్రణాళికలు, వ్యవస్థల లోపం ఈ వరదలలో స్పష్టమవుతున్నది. ప్రత్యేకించి దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో ప్రధాన నగరాలన్నీ వరదలు, వర్షాలతో ముంపుకి గురవుతున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పర్యావరణంలో వచ్చిన మార్పుల దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరాల రక్షణకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి. వికసిత భారత్, విజన్ 2047 పేరుతో ఉదర గొట్టడం కాదు. వరదలు, ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజలను కాపాడే దీర్ఘకాలిక ప్రణాళికలు కావాలి. ప్రణాళికలే లేకపోవటం, ప్రణాళికలు ప్రజల దృష్టితో రూపొందించకపోవడం తీవ్ర లోపంగా కనబడుతోంది. కేంద్ర ప్రభుత్వాలు రూపొందించిన జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ స్మార్ట్ సిటీలు ఇతర అనేక పథకాలు పట్టణాలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించలేకపోయాయి. విపత్తులలో ఆదుకోవలసిన వ్యవస్థల వైఫల్యం మరోసారి నగ్నంగా బట్టబయలు అయింది.


ప్రకృతి వైపరీత్యాలకు అందరూ బాధితులే. కానీ పేదలు, సామాన్యులు, చిరు వ్యాపారులు, రైతులు, కూలీలు, కౌలు రైతులు మరింత తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం పేదల కొరకు నిర్మించిన ఇళ్లల్లో అత్యధిక భాగం బుడమేరు ముంపు ప్రాంతాల్లోనే నిర్మించడం శోచనీయం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బుడమేరు వరద ముంపునకు శాశ్వత చర్యలపై దృష్టి పెట్టాలి. కేంద్రం తక్షణం నిధులు విడుదల చేయాలి.

సిపిఎం, అనేక ఇతర ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు..ప్రజలను ఆదుకోవటానికి అన్ని విధాల కృషి చేస్తున్నారు. సిపిఎం నిర్వహిస్తున్న భోజన కేంద్రాలు ప్రజలకు ఆకలిని తీరుస్తున్నాయి. ఇప్పటికే 12 కేంద్రాలలో సుమారు లక్ష మందికి భోజనం పెట్టి బాధితులకు అండగా నిలిచారు. సిపిఎం ఒకవైపున ప్రభుత్వంపై ఒత్తిడి, మరోవైపున సేవా, సహాయ కార్యక్రమాలు సాగిస్తున్నది. రాబోయే కాలంలో ప్రజలందరూ ఏకమై తక్షణ సహాయం, దీర్ఘకాలిక పరిష్కారాలకై ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి.

/ వ్యాసకర్త సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు /

విశ్లేషణ

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి-కొన్ని పరిశీలనలు



> అభివృద్ధి అంటే సమాజంలో కొద్ది మంది అభివృద్ధి కాదు. రాష్ట్రంలోని 5 కోట్ల మందికి పైగా ప్రజలలో 18 శాతం దళితులు, 6 శాతం గిరిజనులు, 9 శాతం మైనారిటీలు, 48 శాతం పైగా వెనుకబడిన తరగతుల వారున్నారు. గ్రామీణ పేదలున్నారు. ఇప్పటికి 64 శాతం జనాభా గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తున్నారు. వీరందరి ఆర్థిక, సామాజిక, విద్యాపరమైన జీవన ప్రమాణాలలో పెరగాలంటే ఆర్థికాభివృద్ధితో పాటు, సమ్మిళిత, సుస్థిర, మానవాభివృద్ధి కూడా జరగాలి. రాజధానిగా అమరావతి కొనసాగిస్తూ, ఆ ప్రాంత అభివృద్ధితోపాటు, రాష్ట్రంలో ప్రాంతీయ సమతౌల్యం ఉండేలా సమగ్ర అభివృద్ధి జరగాల్సిన అవసరమున్నది.

విభజిత ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ఎలా సాధించాలి? అనే అంశంపై చర్చ జరుగుతూనే వుంది. ఉమ్మడి రాష్ట్రంగా వున్నప్పుడు అభివృద్ధి అంతా హైదరాబాద్ కేంద్రంగానే జరిగింది. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో కొంతవరకు విశాఖపట్నం మినహాయించి మిగతా జిల్లాలలోగాని, నగరాల్లోగాని పరిశ్రమలు పెరగలేదు. వ్యవసాయం అభివృద్ధి చెందలేదు. ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యా సంస్థలు, పత్రికలు వ్యాపారాలన్నీ హైదరాబాద్, దాని చుట్టుపక్కల కేంద్రీకృతమయ్యాయి. 2014 తరువాత ఏర్పడిన రెండు ప్రభుత్వాలు అభివృద్ధి పట్ల స్పష్టమైన వైఖరి లేకుండా పరిపాలించాయి. 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అనుసరించిన 'నయా ఉదారవాద నమూనా', 2019-24 మధ్య వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరించిన 'బటన్ నొక్కుడు' నమూనా-రెండూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడేవి కావని దశాబ్ద కాలం నిరూపించింది.

అభివృద్ధి అంటే?

భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా పెరిగిందని భారత ప్రభుత్వం ఊదరగొడుతున్నప్పటికీ, మానవాభివృద్ధిలో భారత దేశం గత దశాబ్ద కాలంలో ఎప్పుడూ 130-135 స్థానాల మధ్య కొనసాగుతున్నది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కూడా జాతీయ మానవాభివృద్ధిలో 12 లేక 13వ స్థానంలో ఉంటున్నది. అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధితో పాటు మానవాభివృద్ధి, ప్రాంతీయ అభివృద్ధి, సమ్మిళిత అభివృద్ధి, సుస్థిర అభివృద్ధిల మధ్య సమతౌల్యత సాధించినప్పుడే రాష్ట్రం స్థిరంగా ముందుకు వెళ్లటానికి అవకాశం ఉంటుంది.

అభివృద్ధా? సంక్షేమమా?



కె.యస్.లక్ష్మణరావు

విభజన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ముఖ్యమా? సంక్షేమం ముఖ్యమా? అనే చర్చ కొనసాగుతున్నది. 2014-19ల మధ్య చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని హడావిడి చేసింది. సమగ్ర అభివృద్ధి దృక్పథంతో ఆలోచనలు చేయలేదు. 2019-2024 మధ్య జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమం పేరుతో 'బటన్ నొక్కుడు' తప్పితే ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వేటినీ చేపట్టలేదు. ఇరిగేషన్, మౌలిక వసతులు, రోడ్లు మొదలగు వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు.

అభివృద్ధి, సంక్షేమం పరస్పర విరుద్ధ భావనలని, ఈ రెండింటిలో ఏదో ఒకదానిని మాత్రమే ప్రజలు ఎంచుకోవాలని పాలకులు చెబుతున్నారు. ఇది సరికాదు. అభివృద్ధి, సంక్షేమం వేర్వేరు కాదు. పరస్పర విరుద్ధమైనవి అంతకన్నా కాదు. సంక్షేమంతో కూడిన ఆర్థిక ప్రగతి వలన మాత్రమే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఆర్థికాభివృద్ధితోపాటు మానవాభివృద్ధి, సమ్మిళిత అభివృద్ధి, సుస్థిర అభివృద్ధిలపై ప్రత్యేక దృష్టి సారించవలసి ఉంటుంది.

ప్రాంతీయ అసమానతలు

రాష్ట్రంలో తీవ్రమైన ప్రాంతీయ అసమానతలు ఉన్నాయి. విభజన చట్టం...13 జిల్లాలలో ఏడింటిని (రాయలసీమ 4 జిల్లాలను, ఉత్తరాంధ్ర 3 జిల్లాలను) వెనకబడిన జిల్లాలుగా ప్రకటించింది. వీటితోపాటు ప్రకాశం జిల్లా కూడా చాలా వెనకబడి ఉన్నది. అభివృద్ధి చెందాయని భావించే జిల్లాలలో కూడా వెనకబడిన ప్రాంతాలు ఉన్నాయి. గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం ఆర్థిక, సామాజిక, విద్యా ప్రమాణాలలో వెనుకబడి ఉన్నది. గుంటూరు ఉమ్మడి జిల్లాలో బొల్లాపల్లి, వెల్దుర్తి మొదలగు మండలాలలో గుక్కెడు మంచినీళ్లు దొరకని పరిస్థితి. ఈ రెండు మండలాలకు 50 కిలోమీటర్ల దూరంలోనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉన్నది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎ.కొండూరు మండలాలలో గిరిజన తండాలలో మంచినీరు లేక సుమారు 2 వేల మంది కిడ్నీ జబ్బులకు గురై, ఇప్పటికే 200 మందికిపైగా మరణించారు. ఎ.కొండూరుకు 70 కిలోమీటర్ల దూరంలో కృష్ణా నది ఉన్నది. ఇటువంటి అనేక ఉదాహరణలు అన్ని జిల్లాలలో ఉన్నాయి.

విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ సమతౌల్యత సాధించటం ఒక పెద్ద సవాలుగా చెప్పొచ్చు. రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక కృషి జరగాలి. ఉమ్మడి రాష్ట్ర అనుభవాల దృష్ట్యా 'అభివృద్ధి వికేంద్రీకరణ నమూనా'ను అనుసరించవలసి ఉంటుంది. ఇరిగేషన్, పరిశ్రమలు మొదలగు వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఆంధ్రప్రదేశ్‌కు వరమైన 972 కిలోమీటర్ల పొడవైన ఇచ్ఛాపురం నుంచి తడ వరకు గల సముద్ర తీరాన్ని అభివృద్ధికి వినియోగించుకోవాలి. ఓడరేవులను ప్రభుత్వ రంగంలో అభివృద్ధి చేయాలి.

విభజన చట్టం, ప్రత్యేక హోదా

2014లో రాష్ట్ర విభజన చేయటానికి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం చేశారు. దీనిలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అనేక హామీలు ఇచ్చారు. ముఖ్యంగా పోలవరం నిర్మాణం, రాజధాని నిర్మాణాలకు నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు. 7 వెనుకబడిన జిల్లాలకు 'బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ' ఇస్తామని ప్రకటించారు. 11 జాతీయ విద్యా సంస్థలు ఏర్పాటు చేస్తామని, కడపలో ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నంలో ఓడరేవు, విశాఖలో రైల్వేజోన్, విశాఖపట్నం-విజయవాడలలో మెట్రో రైలు ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారు. వీటిలో ఏ ఒక్క హామీని మోడీ ప్రభుత్వం అమలు చేయలేదు. హామీల అమలులో మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా 5 కోట్ల ఆంధ్రులకు అన్యాయం చేసింది. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వినియోగించుకుని, విభజన హామీల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి.

ప్రత్యేక హోదా ఇస్తామని 2014 ఫిబ్రవరిలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ పార్లమెంట్‌లో స్పష్టమైన హామీ ఇచ్చారు. మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా రకరకాల కారణాలు చెప్పింది. ప్రత్యేక హోదా వల్ల పారిశ్రామిక రాయితీలు, పన్నుల మినహాయింపులు లభించి రాష్ట్రంలోకి పరిశ్రమలు రావటానికి అవకాశముండేది. పారిశ్రామిక అభివృద్ధి ద్వారానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా పూర్తిగా వెనుకబడి ఉన్నది.

నీటి పారుదల, వ్యవసాయం

ఆర్థిక వ్యవస్థలో ప్రాథమిక రంగం వ్యవసాయ రంగం. ఈ రంగం ద్వారానే తొలి అభివృద్ధి జరుగుతుంది. వ్యవసాయ రంగ అభివృద్ధికి నీటిపారుదల రంగం దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా, పెన్నా వంటి నదులతో పాటు అనేక చిన్న నదులు ఉన్నాయి. గత నెల రోజుల కాలంలో కృష్ణా, గోదావరి నదులకు వచ్చిన వరదల వల్ల వేలాది టి.యం.సిల నీరు సముద్రంలో వృథాగా కలసిపోయింది. అదే సమయంలో ఇంకా కోటి ఎకరాలకు ఆంధ్రప్రదేశ్‌లో సాగు నీరు అందించవలసి వుంది.

గత కొన్నేళ్లుగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి. ప్రాజెక్టుల నిర్మాణం నత్త నడక నడుస్తున్నది. గత ఐదేళ్లలో వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇరిగేషన్‌కు బడ్జెట్‌లో రూ.62 వేల కోట్లు కేటాయించి కేవలం రూ.32 వేల కోట్లు ఖర్చు చేసింది. ఉత్తరాంధ్రలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, రాయలసీమలో గాలేరు-నగరి, హంద్రీ-నీవా ప్రాజెక్టులు ఏ ప్రభుత్వం ఉన్నప్పటికి పూర్తి నిర్లక్ష్యం చేయబడ్డాయి. ప్రకాశం జిల్లాకు ప్రాణప్రదమైన వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే 5 లక్షల ఎకరాలకు నీళ్లు, 500 గ్రామాలకు మంచినీళ్లు లభిస్తాయి. చెరువులు, కుంటలు, చిన్న తరహా నీటి పథకాలను, ఎత్తిపోతల పథకాలను కూడా ప్రభుత్వాలు పట్టించుకోలేదు. కాల్వల ఆధునికీకరణ జరగలేదు.

విభజన చట్టంలో సెక్షన్ 90 ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం బాధ్యత వహించాలి. పునరావాసం, అటవీ అనుమతులు మొదలైనవన్నీ కేంద్రం బాధ్యత. 2017లో ప్రాజెక్టు నిర్మాణానికి 55 వేల కోట్లు అంచనా వేస్తే 33 వేల కోట్లు పునరావాసానికి ఖర్చు చేయాలి. ప్రాజెక్టు నిర్మాణం 72 శాతం పూర్తయిందని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికి పునరావాసం జరిగినది కేవలం 12 శాతం మాత్రమే. పోలవరం పునరావాసం, నిర్వాసితుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి.

వ్యవసాయ రంగంలో రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గిట్టుబాటు ధర, మార్కెటింగ్ సౌకర్యాలు, రుణాలకు సంబంధించి ప్రభుత్వ విధానాలు రైతాంగానికి అనుకూలంగా లేవు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో 70 శాతంపైగా కౌలు రైతులు ఉన్నారు. రాష్ట్రంలో కౌలురైతుల రక్షణకు చట్టాలు లేవు. 2019లో వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన కౌలురైతుల చట్టం కౌలు రైతుల ప్రయోజనాలను సమూలంగా దెబ్బతీసింది. ఈ చట్టాన్ని రద్దు చేయాలి. నూతన ప్రభుత్వం కౌలురైతులపై ప్రత్యేకంగా దృష్టిపెట్టవలసి ఉంది.

సమగ్ర అభివృద్ధి ఆవశ్యకత

అభివృద్ధి అంటే సమాజంలో కొద్ది మంది అభివృద్ధి కాదు. రాష్ట్రంలోని 5 కోట్ల మందికి పైగా ప్రజలలో 18 శాతం దళితులు, 6 శాతం గిరిజనులు, 9 శాతం మైనారిటీలు, 48 శాతం పైగా వెనుకబడిన తరగతుల వారున్నారు. గ్రామీణ పేదలున్నారు. ఇప్పటికి 64 శాతం జనాభా గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తున్నారు. వీరందరి ఆర్థిక, సామాజిక, విద్యాపరమైన జీవన ప్రమాణాలలో పెరగాలంటే ఆర్థికాభివృద్ధితో పాటు, సమ్మిళిత, సుస్థిర, మానవాభివృద్ధి కూడా జరగాలి. రాజధానిగా అమరావతి కొనసాగిస్తూ, ఆ ప్రాంత అభివృద్ధితోపాటు, రాష్ట్రంలో ప్రాంతీయ సమతౌల్యం ఉండేలా సమగ్ర అభివృద్ధి జరగాల్సిన అవసరమున్నది.

/ వ్యాసకర్త శాసనమండలి సభ్యులు, సెల్ : 8309965083 /
(జన విజ్ఞాన వేదిక రాష్ట్ర వార్షిక మహాసభ అనంతపురంలో సెప్టెంబర్ 14, 15 తేదీలలో జరుగుతున్న సందర్భంగా)

కృష్ణా వర్సిటీలో ఎంఎస్‌సి (ఫిజిక్స్) అడ్మిషన్లు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం లభ్యం

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్

కృష్ణా విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్‌లో ఎంఎస్‌సి (ఫిజిక్స్) అడ్మిషన్లు జరుగుతున్నాయి. ఈ మేరకు విశ్వవిద్యాలయ ఫిజిక్స్ విభాగం హెడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపిపిజి సెట్ - 2024 రాసినవారు అడ్మిషన్లు పొందేందుకు అర్హులు. బిఎస్‌సిలో ఫిజిక్స్ లేదా ఎలక్ట్రానిక్స్ చదివినవారు కూడా ఎంఎస్‌సి (ఫిజిక్స్) కోర్సులో చేరేందుకు అర్హులైనవారు పేర్కొన్నారు. ఈ కోర్సుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్నవారు ఇ-మెయిల్ hodphysics.krucas@gmail.com ద్వారా లేదా ఫోన్ నంబరు 8008513324 ద్వారా కానీ సంప్రదించవచ్చునని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వరద దెబ్బ

- విజయవాడ అర్బన్, రూరల్‌లో 195 కేంద్రాలపై ప్రభావం
- రికార్డులు, పిల్లల ఆటవస్తువులు, ఆహార పదార్థాలు నీటిపాలు
- కేంద్రాల క్లీనింగ్‌లోనూ జాప్యం



విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ లూనా సెంటర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో పాడైన ఫర్నిచర్, రికార్డులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కుళ్లిన గుడ్లు, నీట నానిపోయిన పౌష్టికాహార కిట్లు, బురదతో నిండిపోయిన గదులతో బుడమేరు వరద ప్రాంతాల్లో ముంపునకు గురైన అంగన్‌వాడీ కేంద్రాలు దర్శనమిస్తున్నాయి. ఈ కేంద్రాల్లో పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. పరిసరాలతో పాటు, గదుల్లోనూ దుర్గంధం అలముకుంది. ఇంత దారుణంగా ఉన్న కేంద్రాలను వాహనాలను పంపి శుభ్రపరచడంలోనూ జాప్యం జరుగుతోంది. పిల్లలకు ఈ నెలలో పౌష్టికాహారం పంపిణీపైనా ప్రభావం పడుతోంది.

4500 చిన్నారులపై ప్రభావం

విజయవాడ అర్బన్‌లో రాజీవ్‌నగర్, కండ్రిక సెక్టార్ పరిధిలో 35, వాంబే కాలనీ ప్రాంతంలో 25, సింగ్‌నగర్‌లో 28, కొత్త రాజరాజేశ్వరిపేటలో 7, చిట్టినగర్, మిల్క్‌ప్రాజెక్టు ప్రాంతాల్లో 23, భవానీపురం, విద్యాధరపురం ప్రాంతాల్లో 25 అంగన్‌వాడీ కేంద్రాలు, రామలింగేశ్వరనగర్‌లో 25, గొల్లపూడిలో 15, అంబాపురంలో 15 కేంద్రాలు నీట మునిగాయి. మొత్తం 173 కేంద్రాల్లో 4,500 మంది చిన్నారులు వీటిలో నమోదై ఉన్నారు. ఈ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు నెలవారీ కిట్లను వారి ఇళ్లకు పంపిణీ చేస్తున్నారు. ప్రీ స్కూల్ చిన్నారులకు మాత్రం కేంద్రాల్లో రోజువారీ వండి పెడుతున్నారు. వరద ప్రాంతాల్లో 13 రోజులుగా చిన్నారులకు ఆహారం అందని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో చిన్నారులకు స్వయంగా వారి ఇళ్ల వద్దకు కిట్లను అందించాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

కేంద్రాల్లో సర్వం వరద పాలు

మరుసటి రోజే కేంద్రాలను వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో ఒక్కో కేంద్రంలో సగటున 150 కిలోల బియ్యం, 50 కిలోల పప్పులు, 1250 కోడిగుడ్లు, 30 లీటర్ల వంట పరికరాలతో పాటు పోయాయి. కేంద్రం నిర్వహణకు సంబంధించి రికార్డులు పూర్తిగా తడిసిపోయాయి.

శుభ్రపరచడంలో జాప్యం

ముంపునకు గురైన కేంద్రాలు, పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. కేంద్రాల్లో గదులు బురదతో నిండిపోయాయి. ఈ కేంద్రాలను శుభ్రపరచడానికి అవసరమైన వాహనాలను పంపడానికి సచివాలయాల్లో సంప్రదించాలని సెక్టార్ అధికారులు అంగన్‌వాడీలకు సూచిస్తున్నారు. సచివాలయంలో అంగన్‌వాడీలు సంప్రదించాలని దానిపై తమకు ఎటువంటి సమాచారం లేదని వాహనాలను పంపేందుకు ఆయా సిబ్బంది నిరాకరిస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలు బురద దుర్గంధంతో నిండిపోయాయి. కేంద్రాలను శుభ్రపరచడానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని అంగన్‌వాడీలు కోరుతున్నారు.

కొనసాగుతున్న ఆహార పంపిణీ కేంద్రాలు



విజయవాడ పాయకాపురం రాధానగర్ కేంద్రంలో భోజనం చేస్తున్న బాధితులు

ప్రజాశక్తి - విజయవాడ : బుడమేరు వరద బాధిత ప్రాంతాల్లోని పలు ఇళ్లల్లో ఇంకా పొయ్యి వెలగడంలేదు. బాధితులు ఇంకా ఆహారం కోసం ఎదురుచూపులు చేస్తున్నారు. ప్రభుత్వం ఆహార పంపిణీని నిలిపివేయడంతో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు ఆహారం అందడంలేదు. ఈ నేపథ్యంలో ప్రజా, కార్మిక సంఘాలు, సిపిఎం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఆహార పంపిణీ కేంద్రాలు వారి కడుపునింపుతున్నాయి. ఎనిమిదో రోజు శుక్రవారం కూడా భోజనం పంపిణీ జరిగింది. పైపుల రోడ్డు, సింగ్ నగర్, వాంబే కాలనీ, రాజీవ్ నగర్, రాధా నగర్, న్యూ రాజరాజేశ్వరి పేట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆరు శిబిరాల్లో భోజన ఏర్పాట్లు చేశారు. ఎనిమిది కేంద్రాల్లో మొత్తం 85 వేల మందికిపైగా వరద బాధితులు, ఉద్యోగులు, కార్మికులు, పోలీసులు భోజనం చేశారు. భోజనం కేంద్రాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు పర్యవేక్షించారు. మరోవైపు ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టర్ మాజేటి కిరణ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం కూడా కొనసాగుతోంది. ఈ శిబిరంలో వందలాది మందికి వైద్య సేవలు అందించారు.

వరద బాధితులకు విరాళాలు వెల్లువ

ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వరద విపత్తుతో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన వరద బాధితులను ఆదుకోవడానికి దాతలు విరాళం అందించడానికి కొనసాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సచివాలయంలో శుక్రవారం కలిసి చెక్కులను అందించారు. భాష్యం పేరమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున భాష్యం రామకృష్ణ రూ.4కోట్లు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ తరపున పి సత్యనారాయణ రూ.3కోట్లు, ఎపి రైస్ మిల్లర్ల అసోసియేషన్ రూ.2కోట్లు, బెకామ్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ అధినేత బొల్లినేని కృష్ణమోహన్ రూ.1.25కోట్లు, తులసీ సీడ్స్ అధినేత తులసీ రామచంద్ర రూ.1కోటి, ఆ సంస్థ ఉద్యోగులు రూ.5.43లక్షలు అందించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్ రావు రూ.50లక్షలు, ఎన్‌జి రంగా యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్, రిటైర్డ్ ఉద్యోగులు రూ.50లక్షలు, డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధ్యక్షుడు ఎస్ వీరారెడ్డి, డైరెక్టర్ కెవిఎస్ రాజు రూ.50లక్షలు చొప్పున అందించారు. ఎపి విఆర్‌ఓ అసోసియేషన్, హైకోర్టు ఎంప్లాయీస్ అసోసియేషన్ ఒక రోజు బేసిక్ వేతనాన్ని ప్రకటించాయి. సప్తగిరి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ఏఎస్ఎన్ ప్రసాద్ రూ.32,49,000లు, ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్, ప్రకాశ్ కన్‌స్ట్రక్షన్ తరపున ఎస్ ప్రసాదరాజు రూ.25లక్షలు, తణుకు మాజీ ఎమ్మెల్యే వైటి రాజా కుమారుడు యలమర్తి అవినాష్ రూ.20లక్షలు, జయలక్ష్మి ఫెర్టిలైజర్స్ రూ.20లక్షలు, సిరి సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరిమిల్లి వివేకానంద రూ.10లక్షలు, చుండూరి మధుసూదన్ రావు రూ.10లక్షలు, శ్రీకాంత్ ఫ్లోర్ ఇండస్ట్రీస్, రామచంద్రా ఇంజనీరింగ్ కళాశాల నుంచి కె సాయి రోహిత్, మీసేవా ప్రతినిధులు రూ.5లక్షలు చొప్పున అందించారు. మాజీ సైనిక వెల్ఫేర్ అసోసియేషన్ నుంచి వెంకటరెడ్డి రూ.3.30లక్షలు, శివప్రసాద్ హార్ట్ క్లినిక్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున పి రోస్ సిరీష్, రూ.3 లక్షలు, కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్ రూ.3లక్షలు, సిపిఎం మాజీ ఎమ్మెల్యే పుత్తుంబాక భారతి మూడు బంగారు గాజులు అందించారు. అసోసియేషన్ ఫర్ ఏపి పెన్షనర్స్ సెటిల్డ్ నుంచి బిఎంవి బుచ్చిరాజు, ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, ఎస్ లక్ష్మీనారాయణ రూ.2లక్షలు చొప్పున అందించారు. తెనాలి వాకర్స్ క్లబ్ రూ.1.25లక్షలు, డి దశరథ రామనాయుడు రూ.1.23లక్షలు, ఆర్ నరసింహారెడ్డి రూ.1.20లక్షలు, కెబెంజ్ రాజశేఖర్ రూ.1.11లక్షలు అందించారు. పి రామమూర్తి రెడ్డి, ఎం సుబ్బారాయుడు, కోనేరు చైతన్యకృష్ణ, సీడ్స్ సొల్యూషన్స్ నుంచి కె శ్రీనివాస్, గుంటూరు జిల్లా ల్యాబ్ ఎక్స్‌రే ఓనర్స్ అసోసియేషన్ రూ.1లక్ష చొప్పున అందించారు. కె బాలసుబ్రహ్మణ్యం రూ.50వేలు అందించారు.

లోకేష్‌కు పలువురు అందజేత

వరద బాధితుల కోసం విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కు పలువురు విరాళాలు అందించారు. ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో ఇందుకు సంబంధించిన చెక్కులను అందించారు. తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ నేతృత్వంలో స్వచ్ఛందంగా ప్రజలు, దాతలు, వివిధ సంఘాలు, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థల నుంచి సేకరించిన రూ.1,63,77,261లు అందించారు. ఎపి ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.10లక్షలు, గుంటూరుకు చెందిన సిమ్స్‌గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎండి, సెక్రటరీ కరస్పాండెంట్ బీమనాథం భరత్ రెడ్డి, శివ శిరీష రూ.10లక్షలు, పిఎస్ఆర్ ఇన్‌ఫ్రా అధినేత బి శ్రీనివాసరావు రూ.5లక్షలు, విజయవాడకు చెందిన మొక్కపాటి సత్యనారాయణ రూ.2,42,764లు, కర్నూలుకు చెందిన పి రాజశేఖర్, ఆరుషి ఇన్‌ఫ్రా అండ్ డెవలపర్స్ అధినేత యెద్దుల సత్యనారాయణ రూ.1లక్ష చొప్పున, మంగళగిరికి చెందిన దివి వీచేశ్వరరావు రూ.50వేలు విరాళాలు అందించారు. వి ద పీపుల్ ఇండియా, ఎస్ఎజి, ఎస్ఎఫ్ఐ సభ్యులు, లండన్ కింగ్స్ కళాశాల అలుమ్ని సభ్యులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు విజయవాడలోని కలెక్టరేట్ కార్యాలయంలో అందించారు.

వైసిపి నేతలకు ఊరట

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

టిడిపి కార్యాలయం, చంద్రబాబు నివాసంపై దాడి కేసులో వైసిపి నేతలు దేవినేని అవినాష్, జోగి రమేష్, లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, గవాస్కర్‌లకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. మూడు వారాల పాటు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని వైసిపి నేతలకు సూచించింది. పాస్‌పోర్టులను 48 గంటల్లో అప్పగించాలని ఆదేశించింది. టిడిపి కార్యాలయం, చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ వైసిపి నేతలు దేవినేని అవినాష్, జోగి రమేష్‌లు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుధాన్షు దులియా, జస్టిస్ అమానుల్లా ధర్మాసనం విచారించింది. వైసిపి నేతల తరపున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, నీరజ్ కిషన్ కౌశల్, న్యాయవాది అల్లంకి రమేష్ వాదనలు వినిపించారు. 2021లో టిడిపి కార్యాలయంపై దాడి జరిగిన సమయంలో అక్కడ వైసిపి నేతలు ఎవరూ లేరని, అయితే ప్రభుత్వం మారగానే టిడిపి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు. మూడేళ్ల తరువాత ఈ కేసులో లేనివారిని కొత్తగా నిందితులుగా చేర్చారని తెలిపారు. 307 లాంటి హత్యాయత్నం కేసులు పెట్టారని, కక్ష సాధింపు చర్యల నుంచి రక్షణ కల్పించాలని కోరారు. వారి వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు ధర్మాసనం వైసిపి నేతల అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ముందస్తు బెయిల్‌పై విచారణను వాయిదా వేసింది.

జమ్మూకాశ్మీర్‌లో ఎదురుకాల్పుల్లో ఆరుగురు మృతి.. వీరిలో ఇద్దరు సైనికులు

శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్‌లో శుక్రవారం రెండు ఎన్‌కౌంటర్లు చోటుచేసుకున్నాయి. కిస్తవార్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సైనికులు మరణించారు. మరో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు. ఈ ఘటనలో మరో ఇద్దరు సైనికులు కూడా గాయడినట్లు సమాచారం. కరువాలో మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు.

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)వారి కోర్టులో
ఎస్.ఓ.పి.నెం.7/2024

బిట్వీన్:
1) నాగళ్ళ శ్రీదేవి
2) నాగళ్ళ లక్ష్మీ అశ్వని కుమార్
3) నాగళ్ళ సుధశ్రీ ..... పిటీషనర్స్

మరియు

సెరా శానిటరీ వేర్ లిమిటెడ్, రిజిష్టర్డ్ ఆఫీస్: GIDC ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, KADI ` 382715, మెహసాన జిల్లా,నార్త్ గుజరాత్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ అసిస్టెంట్స్ కంపెనీ సెక్రటరీ ..... రెస్పాండెంట్

పై నెంబరు గల పిటీషన్‌ను పిటీషనర్లు పిటీషన్ షెడ్యూలులో ఉదహరించిన షేర్ తాలూకా మొత్తమును తీసుకొనుటకు గాను (లేటు) నాగళ్ళ వీర వెంకట నాగ మోహన మురళీరావు అలియాస్ ఎన్.వి.వి.ఎన్.ఎమ్. మురళీరావు కు వారసులుగా వారసత్వపు సర్టిఫికెట్‌ను ఇప్పించమని కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా, శ్రీ కోర్టు వారు సదరు పిటీషన్‌ను ది.03-10-2024వ తేదీకి జనరల్ నోటీస్ అమలు నిమిత్తం వాయిదా వేసియున్నారు.కావున సదరు పిటీషన్‌పై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల స్వయంగా గాని, లేదా మీ తరపున అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై, ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొన వలెను.అట్లా హాజరు కాని యెడల శ్రీ కోర్టువారు పిటీషనర్లు కోరినట్లుగా వారసత్వపు సర్టిఫికెట్‌ను జారీ చేయగలరని యిందుమూలముగా యావన్మందికి తెలియజయేడమైనది.

(బై కోర్టు ఆర్డర్)

గుడివాడ, ఇట్లు,
ది.13-09-2024. ఎన్.సాంబశివరావు, అడ్వకేట్, గుడివాడ. సెల్ నెం.9493689408.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయము, విజయవాడ

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు **ది. 18-09-2024, బుధవారం, సాయంత్రం 04.00 గం॥లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది. 18-09-2024, మధ్యాహ్నం 02.00 గం॥లలోపు తమ గుర్తింపుకార్డును చూపి రూ. 5,000/- లు** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయి రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చులు కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బయాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్రమ. సం.	లోను ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో
		ఎనికేపాడు బ్రాంచి	
1.	189816540003076	పమిడిముక్కల జగదీష్	17.0
		గవర్నర్‌పేట, విజయవాడ బ్రాంచి	
1.	014516540000709	నంది వెంకట లక్ష్మి నారాయణ	30.00
2.	014516540000711	నంది వెంకట లక్ష్మి నారాయణ	35.80
3.	014516630000278	నంది వెంకట లక్ష్మి నారాయణ	24.05
4.	014516630000082	తాడిపర్తి వినయ్ కుమార్	28.5
		ఇబ్రహీంపట్నం బ్రాంచి	
1.	102716630000660	జరపాల గీతాపవార్	15.5
2.	102716540001397	తెలగతోటి సింగయ్య	21.8
		ఇబ్రహీంపట్నం విటిపిఎస్ బ్రాంచి	
1.	633106540005724	సైకం సురేంద్రబాబు	46.7

తేది. 12-09-2024, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, విజయవాడ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌పేట -1 బ్రాంచి (34640), డి.నెం. 33-21-23, మంజు టవర్స్, ఐకాన్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, సీతారాంపురం, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు / కో-అప్లికెంట్స్ / తనఖాదారులు : ఋణగ్రహీతలు : మెస్సర్స్ శ్రీలక్ష్మీ సీడ్స్ & పెస్టిసైడ్స్, ప్రొప్రయిటర్ : శ్రీ మాణిక్యాల సతీష్‌కుమార్, డి.నెం. 7-56, ఎస్‌బిఐ దగ్గర, కాజా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522503. **హామీదారు : శ్రీ మాణిక్యాల సతీష్ కుమార్,** తండ్రి : మాణిక్యాల లక్ష్మయ్య, డి.నెం. 8-41, యాదవ రామాలయ వీధి దగ్గర, కాజా గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522503

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారి బకాయి వసూలు కొరకు శ్రీ మాణిక్యాల సతీష్ కుమార్ గారికి చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-05-2024** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 31-07-2024**న అధీకృత అధికారి సూచనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 15-05-2024** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం. 1 కి చెందిన సమానమైన తనఖా : పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, మంగళగిరి మండలం, కాజా గ్రామ పంచాయితీ ఏరియా, డి.నెం. 134/3 (సమీప డి.నెం. 8-129/1 & 8-41) వద్ద 283.60 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలమునకు తూర్పు వైపున 134.06 చ॥గ॥లు లేదా 112.09 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** కె. శ్రీనివాసరావు గారికి చెందిన స్థలము - 30.03 అ॥, **దక్షిణం :** యం. వెంకటరావు గారికి చెందిన ఆస్తి - 37.00 అ॥, **పడమర :** యం. మురళీ గోపి గారికి చెందిన ఆస్తి - 32.09 అ॥, **ఉత్తరం :** చావా తారకరామారావు గారికి చెందిన ఆస్తి - 39.05 అ॥, **విస్తీర్ణం : పై సరిహద్దుల మధ్య 134.06 చ॥గ॥లు లేదా సమానమైన 112.09 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే.**

ఐటమ్ నెం. 2 (నడవ స్థలము) : గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ డిస్ట్రిక్ట్, మంగళగిరి మండలం, కాజా గ్రామ పంచాయితీ ఏరియా, డి.నెం. 134/3 వద్ద 26.47 చ॥గ॥లు లేదా 22.13 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము (సమీప డి.నెం. 8-129/1 & 8-41) **హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం. 1కి చెందిన ఆస్తి హద్దు - 6.00 అ॥, **దక్షిణం :** యం. మురళీ గోపి గారికి చెందిన ఆస్తి - 40.00 అ॥, **పడమర :** పంచాయితీ బజారు - 6.00 అ॥, **ఉత్తరం :** చావా తారకరామారావు గారికి చెందిన ఆస్తి - 39.05 అ॥.

ఐటమ్ నెం. 1 మరియు ఐటమ్ నెం. 2 రెండు ఆస్తుల చుట్టూ ఉన్న ప్రాంతంతో కలిపి మొత్తం విస్తీర్ణం 160.53 చ॥గ॥లు లేదా 134.22 చ॥మీ॥లు.

తేది : 12-09-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డు కమర్షియల్ బ్యాంక్)
AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK
నమోదిత కార్యాలయం : 19-ఎ, ధులేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302 001 (సిఐఎన్:L36911RJ1996PLC011381)

సెక్యూరిటైజేషన్ యాక్ట్ ఆఫ్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా **ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** (ఇకమీదట "బ్యాంక్"గా సూచిస్తారు, దీని వ్యక్తీకరణకు అర్థం మరియు గతంలో ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌లో మరియు దానితో విలీనం చేయబడింది, ఏప్రిల్ 01, 2024 నాటినుండి ఆర్‌బిఐ ఆమోదానికి అనుగుణంగా) ద్వారా ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ రుణగ్రహీతలు ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ నుండి ఆస్తిపై రుణాన్ని పొందారు, ఇది ఇప్పుడు ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనం చేయబడింది. కాబట్టి, రుణ సౌకర్యాల కింద అడ్వాన్స్‌డ్ చేసిన మొత్తాలను డిమాండ్ చేయడానికి బ్యాంక్ పూర్తిగా అర్హత కలిగిఉంది మరియు ఈ డిమాండ్ నోటీసుకు అనుగుణంగా అన్ని లేదా ఏదైనా చెల్లింపులు ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ పేరున చేయబడతాయి. రుణగ్రహీతలు తమ రుణం యొక్క సమానమైన నెలవారీ వాయిదాలు (ఇఎంఐలు) చెల్లించడంలో విఫలమయ్యారు మరియు రిజర్వ్ బ్యాంక్‌ఆఫ్ ఇండియాచే జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం వారి రుణ ఖాతా నాన్‌పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. రుణగ్రహీతలు రుణానికి సంబంధించి స్థిరాస్తిని సెక్యూరిటీ అందించారు, వాటి వివరాలు క్రింద వివరించబడ్డాయి. రుణ వివరాలు మరియు బకాయి మొత్తాలు మరియు రుణగ్రహీతలు బ్యాంక్‌కు తేదినాటికి చెల్లించవలసిన మొత్తాలు కూడా క్రింద సూచించబడ్డాయి. దిగువ సంతకందారులు బ్యాంక్ అధీకృత అధికారి అయినందున, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (ది సర్ఫేసి చట్టం) క్రింద నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ సెక్యూటర్ దిగువ రుణగ్రహీతలపై చర్యను ప్రారంభించినట్లు రుణగ్రహీతలు అదే విధంగా సాధారణంగా ప్రజలకు తెలియజేయడం జరిగింది. దిగువ రుణగ్రహీతలు ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 60(అరవై) రోజులలోపు వారి పేర్లకు ఎదురుగా పేర్కొన్న బకాయిలను తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటుగా తిరిగిచెల్లించడంలో విఫలమైతే, దిగువ సంతకందారులు ఆస్తిని స్వాధీనం చేసుకునే అధికారం & దానిని విక్రయించే అధికారంతోసహా సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద సెక్యూర్డు క్రెడిటర్‌కు సంక్రమించిన ఏదేని లేదా మరిన్ని అధికారాలను వినియోగిస్తారు. ఇక్కడ దిగువ వివరించిన ఆస్తితో వ్యవహరించవద్దని సాధారణంగా ప్రజలకు సూచించబడింది.

క్ర సం.	రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / హామీదారు / తాకట్టుదారు పేరు	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం
1	**రుణ ఖాతా నెం: 23660000270070** **1) శ్రీ/శ్రీమతి షేక్ అశోక్,** నివాసం: నెం.2-56, పాటిబండ్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522402. **2) శ్రీ/శ్రీమతి షేక్ షహనాజ్,** నివాసం: నెం.2-56, పాటిబండ్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522402.	**13(2) నోటీసు తేదీ:15-05-2024** **02 మే, 2024** నాటికి **రూ.8,93,270/-** (రూపాయలు ఎనిమిది లక్షల తొంభై మూడు వేల రెండు వందల డెబ్బై మాత్రమే)
	తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆర్‌డి, పెదకూరపాడు ఉపజిల్లా, పెదకూరపాడు మండలంపాటిబండ్ల గ్రామపంచాయత్ ఏటిబండ్ల గ్రామ సర్వే నెం.డోర్ నెం.368-2ఏ, డోర్‌నెం.2-56,అసెస్‌మెంట్ నెం.567/1 విస్తీర్ణం 96-8చ.గ.ల ధాబా ఇల్లు 370చ.అ.ల ఆర్‌సిసి ఇల్లు మరియు 50 చ.అ.ల ఏసిసి కలిగిన స్థిరాస్తి మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** పంచాయతీ బజార్, **పడమర:** ముత్యాల బాల సైట్, **ఉత్తరం:** షేక్ అన్వర్ పాషా ఇలు, **దక్షిణం:** షేక్ అల్తాఫ్ షరీఫ్ ఇల్లు	
2	**రుణ ఖాతా నెం: 23660000593482** **1) శ్రీ/శ్రీమతి పెరికల రాజు,** నివాసం నెం:10-213, విజ్ఞాన్ పురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522529, **2) శ్రీ/శ్రీమతి పెరికల లూర్థు మేరీ,** నివాసం నెం:10-213, విజ్ఞాన్ పురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522529	**13(2) నోటీసు తేదీ: 15-05-2024** **02 మే, 2024** నాటికి **రూ.11,33,529/-** (రూపాయలు పదకొండులక్షల ముప్పైమూడు వేల ఐదు వందల ఇరవై తొమ్మిది మాత్రమే)
	తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: గుంటూరు ఆర్‌డి, ఫిరంగిపురం సబ్-జిల్లా, ఫండియారం గ్రామపంచాయతీ, ఫిరంగిపురం గ్రామం, సర్వే డి.నెం.608/ఏ1, అసెస్‌మెంట్ నెం.2226, డోర్ నం.15-52, విస్తీర్ణం104 చ.గ.ల ఆర్‌సిసి ధాబా ప్రస్తుతం పెర్కల రాజు, తండ్రి (లేట్) పి.ప్రకాశం, చెప్పిన ఆస్తి. ఫాస్ట్ షెడ్యూల్. ఫ్లింత్ ప్రాంతం 100 చ.అ.ల ఏసిసి 100 చదరపు అల.ల విస్తీర్ణపు స్థిరాస్తి మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** పెరికల ప్రసాద్ 55 అ.లు, **పడమర:** పంచాయతీ సిమెంట్ రోడ్ 55 అ.లు, ఉత్తరం: నెమలికంటి ఆనంద సైట్ 17 అ.లు, **దక్షిణం:** గుంటూరు నుండి నరసరావుపేట హైవే రోడ్డు 17 అ.లు.	
3	**రుణ ఖాతా నెం:22660001118602** **1) శ్రీ/శ్రీమతి కుండేటి సుధాకర్ బాబు,** నివాసం: ఇంటి నెం:2-183-1, శివాలయం బ్యాక్ సైడ్, వుయ్యూరు, 2వ లైన్, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521165. **2) శ్రీ/శ్రీమతి కుండేటి రమ్య,** నివాసం: ఇంటి నం:2-183-1, శివాలయం వెనుక వైపు, వుయ్యూరు, 2వ లైన్, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521165	**13(2) నోటీసు తేదీ: 15-05-2024** **02 మే, 2024** నాటికి **రూ.12,85,177/-** (రూపాయలు పన్నెండులక్షల ఎనభైఐదు వేల నూటడెబ్బై ఏడు మాత్రమే)
	తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: కుందేరు గ్రామం, కుందేరు గ్రామ పంచాయతీ ప్రాంతం, కంకిపాడు మండలం, కంకిపాడు సబ్-రిజిస్ట్రీ, కృష్ణ జిల్లాలోని డోర్ నెం.1-93/1 గల అసిస్ట్ నెం.895, ఆర్ఎస్ నెం.12-10లోని 86.00చ.గ.లు, 552 చ.అ.ల విస్తీర్ణపు స్థలంపై స్థిరాస్తి ఆర్‌సిసి బిల్డింగ్ కలిగిన స్థిరాస్తి మొత్తంభాగం మరియు సరిహద్దులు: **తూర్పు**: 10అ.ల వెడల్పు ఉమ్మడి దారి, **పడమర:** కుండేటి వెంకటేశ్వరరావు మరియు భాస్కరరావు ఆస్తి, **ఉత్తరం**: కుండేటి రఘునాధరావు ఆస్తి, **దక్షిణం:** వేణుకూరు రావు ఆస్తి.	

ప్రదేశం:గుంటూరు & కృష్ణా, తేది: 14-09-2024 సం/- అధీకృత అధికారి, ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank — బ్రాంచ్ చిరునామా : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు - 560 068.

దిగువ సంతకందారుడు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు / రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ / లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది / డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	గుగులోతు చిన్న హుస్సేన్ / గుగులోతు మణి / LBJAP00005212798	తొర్రగుంట పాలెం గ్రామం, చిల్లకల్ల పంచాయతీ, జగ్గయ్యపేట మండలం, జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లాలోని ఆర్.ఎస్. నెం. 34/1, అసిస్ట్ నెం.1315, డోర్ నెం. 7-451 లోగల ఆర్‌సిసి బిల్డింగ్‌తోసహా ఎక 0.04 సెంట్లు, 475 లింకలు లేదా 216.6 చ.గ.ల విస్తీర్ణపు సైటు కవరుచేస్తున్న రుణ పత్రం / ఆస్తి పత్రంలో వివరించి నట్లుగా. సరిహద్దులు : ఉత్తరం : కొడాలి నాగేశ్వరరావు ఆస్తి, దక్షిణం : దారి, తూర్పు : కొడాలి నాగేశ్వరరావు ఆస్తి, పడమర : రంగ రావు ఆస్తి / లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 11.09.2024.	17/04/2024 Rs. 10,95,042.00/-	జగ్గయ్యపేట్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు) / హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది : సెప్టెంబర్ 13, 2024 అధీకృత అధికారి
ప్రదేశం : జగ్గయ్యపేట్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
JM FINANCIAL
కార్పొరేట్ గుర్తింపు నంబరు : యు67190ఎంహెచ్2007పిఎల్‌సి74287
రిజిస్టర్డు ఆఫీసు చిరునామా : 7వ అంతస్తు, సినెర్జి, అప్పాసాహెబ్ మరాఠె మార్గ్, ప్రభాదేవి, ముంబయి-400025
T: +91 22 6630 3030 | F: +911 22 6630 3223 | www. Jmfinancialarc.com

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద, ది పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అనునది జెఎంఎఫ్ఏఆర్‌సి (జెఎం)(ఇందు తదుపరి అసైనీగా పిలువబడును) పేరున అసైన్‌మెంట్ అగ్రిమెంట్ **తేది మార్చి 29, 2023 ("ది అసైన్మెంట్ అగ్రిమెంట్")** ఆధారంగా ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 ("షార్ఫసీ యాక్ట్") యొక్క సెక్షన్ 5(1) క్రింద దానిపై అన్ని హక్కులు, టైటిల్& ఇంటెరెస్ట్‌తోపాటు దాని కొరకు దిగువచూపిన సెక్యూరిటీ ఇంటెరెస్ట్‌తోపాటు (దిగువ పేర్కొన్న రుణాలుతోసహా) రుణంను పొందియున్నారు. క్రింది సంతకందారు జెఎం అసైనీ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి అధీకృత అధికారి, దిగువ రుణగ్రహీతలు("సదరు రుణగ్రహీతలు")ను పై దానికి సంబంధించి. ఇందు దిగువ కూడా ఇవ్వబడినట్లు, వారికి సదరు డిమాండ్ నోటీసులు జారీచేసి, పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ, ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుచున్నది, మరోమారు సదరు రుణగ్రహీతలు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా జెఎంకు ఇందు దిగువ పేర్కొన్న మొత్తాన్ని చెల్లించునాటికి దానిపై తదుపరి వడ్డీతోసహా సదరు రుణగ్రహీత నిర్వహించిన ఇతర పత్రాలు/ వ్రాతలతో చదువగల ఏవేని రుణ అగ్రిమెంట్స్ క్రింద చెల్లించాల్సినవి పూర్తిగా చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, దిగువ ఆస్తులు సదరు రుణగ్రహీతలకు సంబంధించి జెఎంకు తాకట్టుపెట్టబడినవి.

రుణగ్రహీతలు / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తాలు ఎన్‌పిఏ తేదితో	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి)
(ఎల్‌సి నం. 02400006484 ఆఫ్ విజయవాడ (బ్రాంచి) గౌతమ బుద్ధ ఎడ్యుకేషనల్ సొసైటీ (రుణగ్రహీత), శివకుమార్ అన్నబత్తుని (సహ-రుణగ్రహీత-1), సామ్రాజ్యం నల్లూరి (సహ-రుణగ్రహీత-2), ప్రసాద రావు ఎన్ (సహ-రుణగ్రహీత-3), అన్నబత్తుల పుష్ప (సహ-రుణగ్రహీత-4)	**17.08.2024 / రూ. 3,15,78,649/-** (రూపాయలు మూడు కోట్ల పదిహేను లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల నలభై తొమ్మిది మాత్రమే) (ఎన్‌పిఏ (09.09.2023)	**"షెడ్యూలు : ఏ : (స్థిరాస్తి వివరణ) :** గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ తెనాలి పరిధుల్లో నెలపాడు గ్రామంలో గల జి+2 అంతస్తుల భవనముతో కలిగియున్న ఎక.4.00 సెంట్లుఉగాను ఎక.2.50 సెంట్ల విస్తీర్ణంలో నిర్మించిన "ఎ.ఎస్.ఎన్.ఫార్మసీ కాలేజ్" పేరు & స్టైల్ క్రింద ఏదైతే ఆర్.సి.సి. రూఫ్ బిల్డింగ్‌లో డోర్ నం.లు453/1, 458/1,2 లో 2 ఐటెంలుతో కలిగియున్న ఎక.4.00సెంట్లు విస్తీర్ణపు సైటు. **సరిహద్దులు: షెడ్యూలు : ఐటెం నం. 1 :** డాక్యుమెంట్ నం.లు 1622/1992 తేది: 21.05.1992 (చ.గ.లు-5953-2) ఆధారంగా, రిజిస్టర్డు రీలింక్విష్‌మెంట్ డీడ్ ద్వారా అన్నబత్తుని సత్యనారాయణ డిగ్రీ కాలేజి యొక్క కరెస్పాండెంట్‌కు చెందిన డి.నం.453/1 లో ఎక.1.23సెంట్ల విస్తీర్ణం. **తూర్పు :** పూర్ణచంద్ర రావుకు చెందిన ల్యాండ్, **పడమర:** చందు పరమయ్య & ఇతరులకు చెందిన ల్యాండ్, **ఉత్తరం :** సర్కార్ డొంక, వ్యవసాయ కాలువ, **దక్షిణం :** గంట జగన్‌మోహన రావు, పి. గంగాధర శాస్త్రికు చెందిన ల్యాండ్. **ఐటెం నం. 2 :** రిజిస్టర్డు సేల్ డీడ్ దీని డాక్యుమెంట్ నం.లు 1396/1992 తేది: 11.05.1992 (చ.గ.లు-13406.8) ఆధారంగా అన్నబత్తుని సత్యనారాయణ డిగ్రీ కాలేజి, కరెస్పాండెంట్‌కు చెందిన డి.నం.458/1,2లో ఎక.2.77సెంట్ల విస్తీర్ణం. **తూర్పు :** గంటా జగన్ మోహన్ రావుకు చెందిన ల్యాండ్, **పడమర:** శ్రీహరి సదాశివ శర్మకు చెందిన ల్యాండ్, **ఉత్తరం :** ఉమ్మలనేని విజయ భాస్కర రావు & జస్తి చంద్ర శేఖర రావుకు చెందిన ల్యాండ్, **దక్షిణం :** తలశీల కోటేశ్వర రావుకు చెందిన ల్యాండ్. **షెడ్యూలు : బి : (స్థిరాస్తి వివరణ) :** గుంటూరు జిల్లా (డోర్ నం.7-1) యొక్క ఎస్ఆర్ఓ తెనాలి పరిధుల్లో తెనాలి, గంగనమ్మపేట, ఆంజనేయ నగర్ లోగల టి.ఎస్.నం.19/7, 19/8, 19/8, 18/3 లో 1043.2/3చ.గ.లు లేదా 872.62చ.మీ.ల విస్తీర్ణంలో ఉత్పన్నమైన ఎ.ఎ.సి.సి. రేకుల షీటు షెడ్. **సరిహద్దులు : తూర్పు :** కె. కుసుమ కుమారి ఆస్తి, **పడమర :** జాషి తాతయ్య మొ॥వారి ఆస్తి, **ఉత్తరం :** మోటమర్రి సీతా రమమ్మ మొ॥వారి ఆస్తి, **దక్షిణం :** 30' అ.ల వెడల్పు రోడ్డు తిరిగి **పడమర:** మోటమర్రి సీతా రామమ్మ, మొ॥వారి ఆస్తి, తిరిగి **ఉత్తరం :** సిద్దబత్తుని నారాయణ రావు, మొ॥ వారి ఆస్తి..

ఒకవేళ సదరు రుణగ్రహీతలు పై చెప్పిన జెఎంకు చెల్లింపులుచేయుటలో విఫలం చెందినట్లైతే, వర్తించు రూల్స్ మరియు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్ పై జెఎం చర్యలు తీసుకొంటుంది, అది పూర్తిగా సదరు రుణగ్రహీతల పూర్తి బాధ్యత పైననే జరుగుతుంది. సదరు రుణగ్రహీతలు జెఎం యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేనిదే ఏదేని విధంగా అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా పై సదరు ఆస్తులను బదిలీచేయుట నుండి నిషేధింపబడినారు. సదరు చట్టం మరియు రూల్స్‌యొక్క ఏవేని నియమాలను ఎవరైనా ఉల్లంఘించినచో, చట్టం క్రింద నియమాల ప్రకారం జైలు మరియు/లేదా జరిమానాకు బాధ్యులగుదురు

తేది : 14.09.2024, ప్రదేశం : తెనాలి, ఆం.ప్ర. సం/- (అధీకృత అధికారి), జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)
GRIHUM HOUSING FINANCE
నమోదిత కార్యాలయం : 602, 6వ అంతస్తు, జీరో ఒన్ ఐటి పార్క్, ఎస్ఆర్.నం.79/1, ఘోర్పాడి, ముంధ్వా రోడ్డు, పూణె-411 036. శాఖా కార్యాలయం యూనిట్ : 2వ అంతస్తు, ప్లాట్ నం.16, డో.నం. 40-6/2-16, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ఎదురు, మొగల్‌రాజపురం, విజయవాడ - 520 010

ఇ-వేలం - విక్రయ నోటీసు
సర్ఫేసీ యాక్ట్ క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయం

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ది "యాక్ట్") క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ వేలం విక్రయ నోటీసు. దిగువ వివరించిన స్థిరాస్తులు **గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడిన పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 17 నవంబర్, 2023 నుండి గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది మరియు వాస్తవంలో జి ఇ మనీ హౌసింగ్ ఫైనాన్స్ పబ్లిక్ అన్‌లిమిటెడ్ కంపెనీ తో విలీనం చేయబడింది)** (ఇకపై యాక్ట్ ప్రకారం **"సెక్యూర్ క్రెడిటార్"** గా సూచించబడుతుంది) కి తనఖా పెట్టబడ్డాయని రుణగ్రహీత/సహ రుణగ్రహీత/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు ప్రత్యేకంగా సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది. యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్ యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ యాక్ట్ యొక్క 13(12) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోవడమైనది. సెక్యూర్డ్ అసెట్స్‌ను **30/09/2024న "ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏమైనా ఉంది"** ప్రాతిపదికన ఇ వేలం ద్వారా విక్రయించబడుతుంది. అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నియమాల కొరకు ఇ-వేలం ప్లాట్‌ఫారం అందించిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com వద్ద సంప్రదించగలరని సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది. దయచేసి జిహెచ్ఎఫ్ఎల్/సెక్యూర్డ్ క్రెడిటార్స్ అందించిన లింక్ వెబ్‌సైట్ అనగా.. www.grihumhousing.com లో చూడగలరు.

క్ర సం.	ప్రతిపాదన నం. ఖాతాదారు పేరు (ఎ)	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం (బి)	స్వాధీనత స్వభావం (సి)	ఆస్తి వివరణ (డి)	రిజర్వు ధర (ఇ)	ఇఎండి (ఆర్‌పి 10 శాతం) (ఎఫ్)	ఇఎండి సమర్పణ తేది (జి)	బిడ్ పెంపుదల (హెచ్)	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం (ఐ)	వేలం తేది మరియు సమయం (జె)	తెలిసిన భారాలు/ఏవైనా కోర్టు కేసులు (కె)
1	**లోన్ నం. : HM/0053/H/17/100171 తంగెళ్ల మురళీకృష్ణ (రుణగ్రహీత), తంగెళ్ల కళ్యాణి (సహ రుణగ్రహీత)**	**నోటీసు తేది : 13/09/2023, మొత్తం బకాయి : రూ. 28,74,122.51/-** (ఇరవై ఎనిమిది లక్షల డెభై నాలుగు వేల ఒక వందా ఇరవై రెండు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) 13/09/2023 నాటికి చెల్లింపుతో పాటు రియలైజేషన్ వరకు @ 15.80 శాతం వడ్డీ.	భౌతికం	ఆంధ్రప్రదేశ్-520003, కృష్ణాజిల్లా, విజయవాడ, రామకృష్ణాపురం, సమంతపుడి వారి వీధి, వెంకటేశ్వరస్వామి గుడి, మున్సిపల్ వార్డు నం.21, పట్టా నం.983, డో.నం.42-4-134 రీ.సర్వే నం.42/6 తనఖా ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ కొలత 1359.9 చ.అ.లు. **హద్దులు : తూర్పు :** మల్లిపెద్ది వెంకటేశ్వర్లు మరియు కె.జి.అయ్యార్ ఇల్లు, **పడమర :** గరికపాటి వెంకటేశ్వరరావు ఇల్లు, **ఉత్తరం :** కె.పురుషోత్తం ఇల్లు, **దక్షిణం :** దగ్గుబాటి శశిధర్ ఇల్లు.	**రూ. 26,77,304/-** (ఇరవై ఆరు లక్షల డెభై ఏడు వేల మూడు వందల నాలుగు రూపాయలు మాత్రమే)	**రూ. 2,67,730.4/-** (రెండు లక్షల అరవై ఏడు వేల ఏడు వందల ముప్పై రూపాయల నాలుగు పైసలు మాత్రమే)	27/09/2024, సా.5 గం.కి ముందు	10,000/-	23/09/2024 (11AM – 4PM)	30/09/2024 (11 AM- 2PM)	లేదు

ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు సెక్యూర్డ్ క్రెడిటర్ శాఖ మరియు వేలం ప్రాపర్టీలను సందర్శించి, తన స్వంత విచారణ చేసి, అదనపు ఛార్జీలు, భారాలు మరియు ఏవైనా థర్డ్ పార్టీ ఆసక్తులను నిర్ధారించుకోవాలని మరియు బిడ్‌లను సమర్పించే ముందు అన్ని అంశాలలో తనను తాను/ఆమెను/తానే సంతృప్తి చెందాలని సూచించారు. ఆస్తి పన్నులు, విద్యుత్/నీటి బకాయిలు మరియు ఏవైనా ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ధమైన బకాయిలు, ఏదైనా ఉంటే విజయవంతమైన బిడ్డర్ నిర్ధారించి చెల్లించాల్సిన ఆస్తికి జతచేయబడుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు తమను తాము పోర్టల్‌తో నమోదు చేసుకోవాలి మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ముందుగానే పొందవలసి ఉంటుంది, ఇది వేలం సేవా ప్రదాత) సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చిరునామా : ప్లాట్ నం.68, 3వ అంతస్తు, గోరావ్, హర్యానా-122003 నుండి ఇ-బిడ్డింగ్‌కు తప్పనిసరి. హెల్ప్ లైన్ నం.:7291981124,25,26 సపోర్ట్ ఇ మెయిల్ ఐడి : Support@bankeauctions.com సంప్రదించాల్సిన వ్యక్తి : ధర్ని పి., ఇ మెయిల్ ఐడి : dharani.p@c1india.com సంప్రదించాల్సిన నం.: 9948182222. కాబోయే బిడ్డర్లు వారి నుండి మాత్రమే ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను పొందవచ్చని దయచేసి గమనించండి. ఉద్దేశించిన కొనుగోలుదారు/బిడ్‌దారు "పూనావల్ల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్", బ్యాంక్-ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ఖాతాలో ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా బయానా (ఇఎండి) మొత్తాన్ని సమర్పించాలి. ఖాతా సంఖ్య-000651000460 మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్- ICIC0000006, 20, ఆర్.ఎన్. ముఖర్జీ రోడ్- కోల్‌కతా-700001 ఏదైనా జాతీయం చేయబడిన లేదా షెడ్యూల్ చేయబడిన బ్యాంకులో 27/09/2024న లేదా అంతకు ముందు డ్రా చేయబడింది మరియు https://www.bankeauctions.com వద్ద తమ పేరు నమోదు చేయించుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు సర్వీస్ సర్వీస్ ప్రొవైడర్ నుండి ఇ వేలం శిక్షణ పొందండి. వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్న తర్వాత, కొనుగోలుదారు/బిడ్‌దారు కింది పత్రాల కాపీలను అప్‌లోడ్ చేసి, ఇ మెయిల్ పంపి స్వీయ-ధృవీకరించిన హార్డ్ కాపీని పొందవలసి ఉంటుంది. **చిరునామా - 2వ అంతస్తు, ప్లాట్ నెం.16, డో.నం.40-6 /2-16 ఎదురు, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ మొగల్‌రాజపురం, విజయవాడ, మొబైల్ నెం. +91 9567626050 ఇ-మెయిల్ ఐడి : rahul.r1 @grihumhousing.com**

తదుపరి వివరాలు షరతులు మరియు నిబంధనల కొరకు దయచేసి https://www.bankeauctions.com & www.grihumhousing.com ఇ వేలంలో భాగం అయ్యేందుకు సందర్శించండి సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద రుణగ్రహీత/సహ రుణగ్రహీత/తనఖాదారు(లు)/హామీదారు(లు)కు 15 రోజుల నోటీసుగా కూడా పరిగణించాలి.

తేది : 14.09.2024, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడింది)

గుమ్మా సాంబశివరావు, గంటేడ గౌరునాయుడులకు 27న జాషువా సాహిత్య పురస్కారం

ప్రజాశక్తి- గుంటూరు

గుంటూరులో ఈ నెల 27న జరిగే జాషువా జయంతి సభలో ప్రముఖ సాహితీవేత్త, పుస్తక సమీక్షకులు గుమ్మా సాంబశివరావు, 'పాడుదమా స్వేచ్ఛాగీతం' గేయ రచయిత గంటేడ గౌరునాయుడులకు గుర్రం జాషువా సాహిత్య పురస్కారం–2024 ప్రదానం చేయనున్నట్లు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం గుంటూరు బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన, విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు తదితరులు జాషువా జయంతి సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాషువా జయంతి సభలో మాజీ ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, ఎంవిఎస్ వర్మ, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

ఎనికేపాడు బ్రాంచి
ఎటి & పోస్ట్, ఎనికేపాడు, వయా రామవరప్పాడు, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా. ఎ.పి.- 521108. ఫోన్ : 0866-2842358

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎనికేపాడు బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : శ్రీ వరికూటి రాంబాబు మరియు శ్రీమతి వరికూటి మాణిక్యం,** డి.నెం. 6-69, ఆర్.ఎస్.నెం. 199/2, రైస్ గోడౌన్ దగ్గర, ఎనికేపాడు గ్రామం & గ్రామ పంచాయితీ, దైవ సహాయం చర్చి, విజయవాడ రూరల్ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా - 521108, ఆంధ్రప్రదేశ్ వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 12,88,569.88/- (అక్షరాలా పన్నెండు లక్షల ఎనభై ఎనిమిది వేల ఐదు వందల అరవై తొమ్మిది రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి వడ్డీతోపాటు 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 01-07-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము **తేది. 10-09-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 12,88,569.88/- (అక్షరాలా పన్నెండు లక్షల ఎనభై ఎనిమిది వేల ఐదు వందల అరవై తొమ్మిది రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

శ్రీ వరికూటి రాంబాబు గారి పేరిట ఆంధ్రప్రదేశ్, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, దైవ సహాయం చర్చి, ఎనికేపాడు గ్రామం & గ్రామ పంచాయితీ, రైస్ గోడౌన్ దగ్గర, ఆర్.ఎస్.నెం. 199/2, సమీప డోర్ నెం. 6-69 వద్ద గల నివాస భవనం. **ఆస్తికి హద్దులు : తూర్పు :** శ్రీ కోనేరు భాస్కరరావు గారి ఆస్తి, **దక్షిణం :** శ్రీ డి. సమాధానం గారి ఆస్తి, **పడమర :** 13 అ॥ వెడల్పు జాయింట్ పాసేజ్, **ఉత్తరం :** శ్రీ అరకపల్లి అప్పారావు గారి ఆస్తి.

తేది : 10-09-2024 సం/- అధీకృత అధికారి,
స్థలం : ఎనికేపాడు, విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L85110KA1987LC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన

అనుబంధం IV-A రూల్ 9 (1) కి సంబంధించిన నిబంధనలను చూడండి (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూల్ 9 (1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకపు నోటీసు

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా / ఛార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, విజయవాడ** బ్రాంచి వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి **తేది. 30-09-2024న "ఎక్కడ ఉన్నది అక్కడే","అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే"** అనే ప్రాతిపదికపై అమ్మకం జరుపబడును. **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారిచే **శ్రీ వక్కలగడ్డ పిచ్చేశ్వరరావు (ఋణగ్రహీత), శ్రీమతి నాగ మణి వక్కలగడ్డ** (సహ-ఋణగ్రహీత), తేది 13-09-2024 నాటికి చెల్లించవలసిన **బకాయి మొత్తము రూ. 31,63,328/- (అక్షరాలా ముప్పై ఒక్క లక్షల అరవై మూడు వేల మూడు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతోసహా, **రిజర్వు ధర : రూ. 20,50,000/- (అక్షరాలా ఇరవై లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)** మరియు **ధరావత్తు సొమ్ము రూ. 2,05,000/- (అక్షరాలా రెండు లక్షల ఐదు వేల రూపాయలు మాత్రమే)**

స్థిరాస్తి వివరములు :

షెడ్యూల్ : కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం & పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 87/2 వద్ద మొత్తం 387.2 చ॥గ॥ల విస్తీర్ణంలో స్థలం నందు నిర్మించిన శ్రీ లక్ష్మీ రెసిడెన్సీ నందు అవిభక్త వాటా 30.00 చ॥గ॥ల విస్తీర్ణంతో పాటు ప్లింత్ ఏరియా 750 చ॥అ॥లు, కామన్ ఏరియా 100 చ॥అ॥లు కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లతో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2కి హద్దులు : **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** మాచిన కృష్ణమూర్తి గారి ఆస్తి, **పడమర :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఈ ఫ్లాట్‌కి మరియు ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1కి మధ్య జాయింట్ గోడ, **ఉత్తరం :** కన్నెగంటి హనుమంతరావు గారి ఆస్తి. **స్థలమునకు హద్దులు : తూర్పు :** మాచిన కృష్ణమూర్తి గారి ఆస్తి, **పడమర :** 30 అ॥ వెడల్పు పంచాయితీ బజారు, **దక్షిణం :** శ్రీ సాయి రెసిడెన్సీ, **ఉత్తరం :** కన్నెగంటి హనుమంతరావు గారి ఆస్తి. **Encumbrance Nil**
Property Co-Ordinates : 16.476883, 80.674866

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : **(www.canfinhomes.com)** నందు ఇవ్వబడినవి. దయచేసి ఈ క్రింది లింక్‌ను దర్శించండి **http://www.canfinhomes.com/searchauction.aspx.** ఈ-వేలంలో పాల్గొనుటకు లింక్ : **Link for Participating in e-auction www.bankeauctionwizard.com**

తేది : 13-09-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

BEFORE THE HON'BLE THE DEBTS RECOBERY TRIBUNAL AT VISAKHAPATNAM
(Gr & 1st Floor, Sri Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020)

O.A.No.217 of 2024

Between :
Punjab National Bank, Rep. by it's Chief Manager, Circle Sastra Center, Vijayawada ... **Applicant**

And
M/s. RADHA MADHAV AUTOMOBILES PRIVATE LIMITED, (CIN NO.U34102AP) Rep by its Managing Director, Sri Maganti Subrahmanyam ... **Defendants**

NOTICE TO DEFENDANTS
M/s. RADHA MADHAV AUTOMOBILES PRIVATE LIMITED, (CIN NO:U34102AP) Rep by its Managing Director, Sri Maganti Subrahmanyam
D.No.5-110, National Highway No.5, Prasadampadu (Village), Vijayawada-521108 (PAN NO: AADCR0141D) ... **D1**
And also address at :
Door No.27-33-46, Gudavalli Vari Street, Vijayawada, Krishna Dist-520002.
Mr. Maganti Subrahmanyam, S/o. Late Maganti Venkateswarlu,
R/o. D.No.40-15-8/2, Nandamurivariveedhi Street, Brindavan Colony, Labbipet, Vijayawada, Krishna District, AP-520010. ... **D2**

SUMMONS/NOTICE BY WAY OF PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED FOR SHOULD NOT BE GRANTED

WHEREAS THE applicant has instituted an application U/s 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10.30 am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **09-10-2024** to answer the claim.

2. A copy of the application is enclosed herewith. The copies of the annexure are also enclosed. You ae directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
5. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this 13th day of September 2024

Signature of the Officer Authorised to issue Summons

మంత్రి కొల్లు పాస్‌పోర్టు పునరుద్ధరణ

- హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి–అమరావతి

క్రిమినల్ కేసులతో ప్రమేయం లేకుండా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రకు పాస్‌పోర్టు పునరుద్ధరించాలని ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారిని హైకోర్టు శుక్రవారం ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. విచారణను వాయిదా వేస్తూ జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

శ్రీధర్‌కు పాస్ పోర్టు జారీకి నిరాకరణ

తనపై క్రిమినల్ కేసు ఉందని కారణంగా పాస్‌పోర్టు ఇవ్వడం లేదంటూ విజయవాడకు చెందిన చలసాని శ్రీధర్ దాఖలు చేసిన కేసులో మధ్యంతర ఉత్తర్వులు జారీకి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు నిరాకరించారు. పాస్‌పోర్టు జారీ లేదా పునరుద్ధరణ చేయాలన్నప్పుడు క్రిమినల్ కేసులో ఎన్ఓసి విధిగా పొందాలని కేంద్రం చేసిన వాదనలను పరిగణనలోకి తీసుకున్నారు. విచారణను వాయిదా వేశారు.

ఇబ్రహీంపట్నం పిఎస్‌లో నటి జెత్వాని ఫిర్యాదు

ప్రజాశక్తి – ఇబ్రహీంపట్నం

ముంబయికి చెందిన సినీనటి కాదంబరి జెత్వాని తన తల్లిదండ్రులు, న్యాయవాదులతో కలిసి శుక్రవారం రాత్రి ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్‌కు వచ్చారు. తనను, తన తల్లిదండ్రులను కొంతమంది పోలీసు అధికారులు, వ్యక్తులు ఇబ్రహీంపట్నంలో బంధించి శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేసినట్లు సిఐ చంద్రశేఖర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన తీరును ఆయనకు వివరించారు.



ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్‌లో సిఐతో మాట్లాడుతున్న నటి జెత్వాని


న్యాయ సలహా అనంతరం ఎఫ్ఐఆర్: సిఐ చంద్రశేఖర్

పారిశ్రామికవేత్త కుక్కల విద్యాసాగర్, కొంతమంది తనను, తన తల్లిదండ్రులను, సోదరుడిని వేధింపులకు గురిచేసినట్లు జెత్వాని ఫిర్యాదు చేశారని సిఐ చంద్రశేఖర్ తెలిపారు. దీనిపై న్యాయ సలహా తీసుకున్న అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని తెలిపారు. ఈ ఘటనపై విచారణ కొనసాగుతోందన్నారు.

'అనంత'లో నేడు, రేపు జెవివి వార్షిక మహాసభ

ప్రజాశక్తి–అనంతపురం ప్రతినిధి

జన విజ్ఞాన వేదిక 17వ రాష్ట్ర వార్షిక మహాసభ అనంతపురం జెఎన్‌టియు ఫంక్షన్ హాల్‌లోని భాగ్యలక్ష్మి హాల్‌లో శని, ఆదివారం జరగనుంది. ఆలిండియా పీపుల్స్ సైన్సు నెట్‌వర్క్ మాజీ నాయకులు, ఆస్ట్రోఫిజీషియన్ సవ్యసాచి ఛటర్జీ ఈ మహాసభను ప్రారంభించనున్నట్లు జెవివి రాష్ట్ర అధ్యక్షులు గేయానంద్ తెలిపారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్, విశిష్ట అతిథిగా ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.అనిత హాజరుకానున్నారు. వీరితోపాటు ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు తదితరులు పాల్గొననున్నారు. 'సైంటిఫిక్ టెంపర్ –ఛాలెంజెస్' అన్న అంశంపై సవ్యసాచి ఛటర్జీ శనివారం ఉదయం ప్రారంభోపన్యాసం చేయనున్నారు. 'భారత రాజ్యాంగం అమలు తీరు తెన్నులు' అన్న అంశంపై మధ్యాహ్నం జరిగే సదస్సులో విఠపు బాలసుబ్రమణ్యం పాల్గొని ప్రసంగించనున్నారు. 'ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి –తీరు తెన్నులు' అన్న అంశంపై ఆదివారం ఉదయం ఎమ్మెల్సీ లక్ష్మణరావు ప్రసంగించనున్నారు. ఈ మహాసభను జయప్రదం చేయడానికి అవసరమైన ఏర్పాట్లను జెవివి రాష్ట్ర అధ్యక్షులు గేయానంద్ పరిశీలించారు. 400 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరుకానున్నారు.



సభకు సిద్ధమైన హాలు

శాస్త్రీయత ఉట్టిపడేలా ఫ్లెక్సీలు ఏర్పాటు

ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించేందుకు కృషి చేస్తున్న జన విజ్ఞాన వేదిక 17వ వార్షిక మహాసభలోనూ శాస్త్రీయత ఉట్టిపడేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తోంది. వేదికపైన ఏర్పాటు చేసిన బ్యానర్‌లోనే శాస్త్రీయ గుర్తులు కనిపించే విధంగా ఏర్పాటు చేయడం ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. మహిళలపై హింస, అసమానతలు తదితర అంశాలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

ఇసుక అక్రమ మైనింగ్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక అక్రమ మైనింగ్ వ్యవహారంలో విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఇసుక అక్రమ మైనింగ్ వ్యవహారంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) తీర్పును సవాలు చేస్తూ జెపి పవర్ వెంచర్స్ దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మైష్ ధర్మాసనం విచారణ జరిపింది. విచారణ సందర్భంగా పలు అంశాలను ధర్మాసనం లేవనెత్తింది. షోకాజ్ నోటీసులు, ఎఫ్ఐఆర్‌లు అన్ని ఈ ఏడాది జులై, ఆగష్టులోనే ఎందుకు ఉన్నాయని ధర్మాసనం ప్రశ్నించింది. ఎక్కువ షోకాజ్ నోటీసులు అన్నీ ఒకే తరహాలో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తాము ఆదేశాలు జారీ చేసిన తరువాత కూడా... జులై, ఆగష్టు వరకు నోటీసులు జారీ చేయడం, కేసులు నమోదు చేయడంలో ఎందుకు తాత్సారం చేశారని ధర్మాసనం ప్రశ్నించింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాతే కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు మొదలు పెట్టినట్లు కోర్టుకు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు తెలిపారు. ఇప్పటి వరకు తొమ్మిది మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, అక్రమ మైనింగ్‌ని దాదాపు అరికట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది తెలిపారు.

ఈ వ్యవహారంలో తమపై ఎక్కడా కేసు నమోదు చేయలేదని, తమపై అక్రమ మైనింగ్ ఆరోపణలు లేవని జెపి వెంచర్స్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. మైనింగ్ జరిపినప్పుడు తప్పక సమాధానం చెప్పాల్సిందే ధర్మాసనం స్పష్టం చేసింది. తాము ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు ప్రభుత్వ న్యాయవాది తెలిపారు.

ఇసుక అక్రమ మైనింగ్ వ్యవహారంలో అన్ని రకాల ఉల్లంఘనలు జరిపారని న్యాయవాది దండా నాగేంద్రకుమార్ దాఖలు చేసిన పిటిషన్‌లో జెపి వెంచర్స్ పై భారీ జరిమానాను ఎన్జిటి విధించింది. ట్రిబ్యునల్ ఆదేశాలను సుప్రీంకోర్టులో జెపి పవర్ వెంచర్స్ సంస్థ సవాలు చేసింది. జెపి వెంచర్స్ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణలో భాగంగానే రాష్ట్రంలో అక్రమ మైనింగ్ నిలుపుదల చేయాల్సిందే అని ధర్మాసనం గతంలో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అక్రమాలపై తదుపరి చర్యలు కూడా తీసుకోవాలని ఆదేశించింది. ఎలాంటి చర్యలు తీసుకున్నారో తాజా నివేదికను నవంబర్ 14లోపు దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం మరోసారి ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 18న చేపట్టనున్నట్లు ధర్మాసనం పేర్కొంది.

బ్రిటీష్ దౌత్యవేత్తలపై రష్యా బహిష్కరణ వేటు

మాస్కో : గూఢచర్యానికి పాల్పడిన ఆరుగురు బ్రిటీష్ దౌత్యవేత్తలను రష్యా బహిష్కరించింది. బ్రిటన్ ఎంబసీ సిబ్బంది గూఢచర్యం, విధ్వంసకర కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ (ఎఫ్ఎస్‌బి) పేర్కొంది. రష్యా సుస్థిరతకు విఘాతం కలిగిస్తూ, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు రెచ్చగొట్టే కార్యకలాపాల్లో బ్రిటన్ చురుకుగా పాల్గొంటోందని విమర్శించింది. ఈ మేరకు ఎఫ్ఎస్‌బి ఒక ప్రకటన జారీ చేసింది. అంతర్జాతీయ సైనిక–రాజకీయ పరిస్థితులను రెచ్చగొట్టడంలో లండన్ పాత్రను ధృవీకరిస్తూ తమకు కొన్ని పత్రాలు లభించాయని తెలిపింది. అలాగే రష్యాను వ్యూహాత్మకంగా ఓడించే ప్రయత్నంలో భాగంగా రష్యాలో విధ్వంసకర విధానాలకు బ్రిటన్ మద్దతిస్తోందని పేర్కొంది.

తూర్పు యూరప్, సెంట్రల్ ఆసియా డైరెక్టరేట్ (ఇఇసిఎడి)లో విదేశీ, కామన్వెల్త్ కార్యాలయం ఈ కార్యకలాపాలన్నింటికీ నాయకత్వం వహిస్తోందని ఎఫ్ఎస్‌బి పేర్కొంది. ఉక్రెయిన్ ఘర్షణలు ప్రారంభమైన తర్వాత, మాస్కోకు వ్యతిరేకంగా పనిచేసే స్పెషల్ సర్వీస్‌గా ఇఇసిఎడి మారిపోయిందని ఎఫ్ఎస్‌బి పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆ కార్యాలయం కింద బ్రిటన్ దౌత్యవేత్తల కార్యకలాపాలు భద్రతా ముప్పుగా పరిగణిస్తున్నట్లు రష్యా తెలిపింది.

ఈ నేపథ్యం, పైగా బ్రిటన్ అనుసరించే ఘర్షణాయుత చర్యలను పరిగణనలోకి తీసుకుని మాస్కోలోని బ్రిటీష్ ఎంబసీలో రాజకీయ విభాగంలోని ఆరుగురు ఉద్యోగుల అక్రిడిటేషన్లను రద్దు చేసినట్లు మాస్కో అధికారులు ప్రకటించారు. త్వరలోనే వారి కార్యాలయాలను కూడా తొలగించాలని కోరనున్నట్లు తెలిపారు.

స్టీల్‌ప్లాంట్‌పై కేంద్రం మొండి వైఖరి తగదు

ప్రజాశక్తి – ఉక్కునగరం (విశాఖపట్నం)



వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్రం మొండి వైఖరి తగదని, తక్షణమే ప్రయివేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు మంత్రి రాజశేఖర్, డి ఆదినారాయణ, నాయకులు నీరుకొండ రామచంద్రరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1310వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఐఎన్‌టియుసి కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ పోరాటాల ద్వారానే స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోగలమన్నారు. కార్మికుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.

కర్మాగారంలో ఉత్పత్తి జరగనివ్వకుండా తీవ్ర నష్టాల్లోకి నెట్టాలని మోడీ సర్కారు చేస్తున్న ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలన్నారు. సొంత గనులు, వర్కింగ్ క్యాపిటల్ కేటాయించాలని, ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం మాట్లాడిన నాయకులంతా మరోసారి గట్టిగా గళం విప్పి కార్మికుల పక్షాన నిలవాలని కోరారు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై - 600 015
రీజినల్ కార్యాలయం : డో.నం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురు, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520 008

అనుబంధం-IV-A {రూల్ 8 (6) నిబంధనను చూడండి} ఇ-వేలం కం విక్రయం కొరకు పబ్లిక్ నోటీసు (అనుబంధం-IV-A) (రూల్ 8 (6))

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) **167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600 015** వద్ద దీని కార్పొరేట్ కార్యాలయం మరియు **డో.నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురు, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008** వద్ద ఉన్న దీని శాఖా కార్యాలయానికి తనఖా పెట్టిన స్థిరాస్తి యొక్క విక్రయం. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ఇకపై 'చట్టం') క్రింద అయితే, హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధికృత అధికారి ("ఎఓ") కింది రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టంలోని యు/ఎస్ 13(2) జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తి/స్తులను స్వాధీనం చేసుకున్నారు. బకాయిల మొత్తం రూ. 19,45,376/- రియలైజేషన్ కొరకు "ఎక్కడ ఆధారం మరియు ఏది ఆధారం" అనే దానిపై విక్రయించే హక్కుతో వెబ్‌సైట్ **www.bankeauctions.com** లో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువసంతకందారు విక్రయం చేయబడుతుంది.

క్ర సం.	రుణగ్రహీత(లు) / సహ రుణగ్రహీత(లు) / హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ తేది
1	1. శ్రీ కొట్టి సుబ్బారావు మండెపుడి, తండ్రి. శ్రీ ఆదినారాయణ...రుణగ్రహీత 2. శ్రీ. త్రివేణి మండెపుడి... సహ రుణగ్రహీత నివాసం : డో.నం.12-115, కుమ్మరి వీధి, ఈపురపాలెం, చీరాల, ప్రకాశం జిల్లా, ఎపి-523166	07.03.2024, రూ. 19,58,800/-	23-07-2024	Rs. 21,65,856	10-Oct-2024, 1100 hrs -1400 hrs
		బిడ్ పెంపుదల మొత్తం : 10,000	31-08-2024 తేది నాటికి బకాయి మొత్తం రూ. 19,45,376/-	బయానా (ఇఎమ్‌డి) రూ. 2,16,585/-	ఇఎమ్‌డి చివరి తేది : 17-అక్టోబరు-2024, సా.5 గం. వరకు; ఇ-వేలం తేది మరియు సమయం 18-అక్టోబరు-2024, 11.00 గం.-13.00 గం.

స్థిరాస్తి / సెక్యూర్డ్ అసెట్ వివరణ : గుంటూరు జిల్లా, చిలకలూరిపేట ఎస్ఆర్ఓ పరిధిలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ మున్సిపల్ వార్డు నం.37, మూల్యాంకనం నం.1020002004, ఆర్.ఎస్.నం.319/2 లో ఉన్న డో.నం.37-371 పరిధి 72.5 చ.గ.లు. లేదా 60.61 చ.మీ.లు. ఆర్.సి.సి.ఆస్తి 562 చ.అ.లు. ఉన్న హద్దులు : సరిహద్దులు : తూర్పు : టి.బ్రహ్మ స్వాములు ఆస్తి, పడమర : డి.శ్రీనివాసరావు ఆస్తి, ఉత్తరం : ఎ.ఆంజనేయులు ఆస్తి, దక్షిణం : బజారు.

చెల్లింపు మోడ్ : 'హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్'కు అనుకూలంగా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అన్నీ చెల్లింపులు విజయవాడలో చెల్లించబడతాయి లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చెల్లించబడతాయి. ఎకౌంట్ వివరాలు క్రింది విధంగా : ఎ) ఎకౌంట్ పేరు : హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు : హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నం.HHFLTDAPVWDBENZA338 డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్ : HDFC0004989

ఆన్‌లైన్ ఇ-వేలం యొక్క నియమాలు & నిబంధనలు : 1. ఆస్తి అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే ప్రాతిపదికన" విక్రయించబడుతుంది. అటువంటి అమ్మకం ఏలాంటి హామీలు మరియు నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి/అసెట్స్ వివరాలు (అనగా., విస్తీర్ణం మరియు కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంత వరకు ఇ-వేలం అమ్మకం ప్రకటనలో సూచించబడినవి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ ఏవేని లోపాలు, తప్పులుకు జవాబుదారు కారు. వాస్తవ విస్తీర్ణం మరియు కొలతలు మారవచ్చును. 3. ఇ-వేలం అమ్మకం ప్రకటన సాధారణ ప్రజలు వారి బిడ్స్‌ను దాఖలు చేయుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా జారీచేయబడింది మరియు దానికి సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని నిబద్ధత లేదా ఏదేని బాధ్యత తీసుకోరు. ఆసక్తిగల బిడ్డరుదారులుకు సలహా ఇవ్వడమేమనగా, బిడ్స్ దాఖలుచేయుటకు ముందుగానే ఆస్తికి సంబంధించిన టైటిల్ [illegible] ... షరతులను క్షుణ్ణంగా చదివి మరియు అర్థంచేసుకొని బిడ్స్ దాఖలుచేయవలెను. **24. తదుపరి వివరాలు మరియు సందేహాలు కొరకు, సంప్రదించండి: అధికృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎం. రామకృష్ణ మూర్తి, మొబైల్ నం.9515154512. 25.** పై పేర్కొన్న తేది/ప్రదేశంలో వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)ను అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తాసఖాదారు/హామీదారులుకు ఇది 30(ముప్పై) రోజుల ముందస్తు ప్రకటనగా భావించవలెను.

తేది : 14-09-2024, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు / హెచ్చరికలు : బిడ్డరుదారులు వారంతటవారుగా చివరి క్షణాల్లో బిడ్‌వేయుటను నివారించండి. అట్టి విషయాలలో బిడ్డరుచే ఏవేని లాప్స్/ఫెయిలూర్ (ఇంటర్నెట్ ఫెయిలూర్, పవర్ ఫెయిలూర్ మొ॥)వంటికి సర్వీస్ ప్రొవైడర్ బాధ్యులు కారు. అట్టి విషయాలలో వారే స్వంతంగా ఏర్పాట్లు చేసుకోవలెను. అట్టి విషయంలో బిడ్డరుదారులను కోరునది ఏమనగా, బ్యాక్-అప్ పవర్ సప్లైగా ఏర్పాట్లను చేసుకొని గెలుపొందిన బిడ్డరుదారుగా పాల్గొవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

కెనరా బ్యాంక్ (భారత ప्रభుత్వ రంగ సంస్థ) सिंडिकेट Syndicate

అసెట్ రికవరి మేనేజ్‌మెంట్ బ్రాంచ్
గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, ఎంసిహెచ్ నెం. 10-3-163 & 10-3-163/ఏ, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్ - 500 026
Ph. No. 040-27725283,27725285, EMAI ID: cb2752@canarabank.com

Ref: 7700-BR/2752-13/09/2024 **అమ్మకపు ప్రకటన** Date: 13/09/2024

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని, స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమజిగూడ యొక్క అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి, తరువాత కెనరా బ్యాంక్ యొక్క ఎఆర్ఎం బ్రాంచ్‌కు బదిలీచేయబడినది, వాటిని మెసర్స్ జయంత్ కన్స్ట్రక్షన్స్, ఇ.నెం.4-89, వికాస్ నగర్ కాలనీ, దిల్‌సుఖ్‌నగర్ పబ్లిక్ స్కూల్ పక్కన, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500 060. అలాగే ఇక్కడ: మెసర్స్ జయంత్ కన్స్ట్రక్షన్స్, 1-5-598/2/404, ఫ్లాట్ నెం.404, వైష్ణవి మౌక్తికా అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం. 6, న్యూమారుతీ నగర్, కమ్యూనిటీ హాల్ దగ్గర, హైదరాబాద్-500035. శ్రీమతి అట్లూరి స్రవంతి భర్త ఏ చంద్ర శేఖర్, ఇ.నెం.1-5-598/2/404, ఫ్లాట్ నెం.404, వైష్ణవి మౌక్తికా అప్ట్స్, రోడ్ నెం.6, న్యూ మారుతీ నగర్, కమ్యూనిటీ హాల్ దగ్గర కొత్తపేట, హైదరాబాద్-500035. శ్రీ అట్లూరి చంద్ర శేఖర్ తండ్రి ఏ.భగత్ సింగ్, ఇ.నెం. 1-5-598/2/404, ఫ్లాట్ నెం.404, వైష్ణవి మౌక్తిక అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం. 6, న్యూ మారుతీ నగర్, కమ్యూనిటీ హాల్ దగ్గర కొతపేట్, హైదరాబాద్-500035 నుండి కెనరా బ్యాంక్ యొక్క స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమజిగూడకు బకాయిలు రూ. 1,27,97,554.71/- (30.06.2024 నాటికి కాంట్రాక్చువల్ బకాయిల) రికవరీ కొరకు" 30-09-2024న "ఎక్కడ ఏలా ఉన్నది మరియు "అక్కడ అలాగే ప్రతిపాదికన" విక్రయించబడును.

వేలం తేది & సమయం : 30.09.2024ను ఉ. 11.30 గం.ల నుండి మ. 12.30 గంల. వరకు
ధరావత్తును 27.09.2024న సా.5.00 గం.లకు లేదా ఆలోగా డిపాజిట్ చేయాలి

స్థిరాస్తికి సంబంధించి వివరాలు మరియు పూర్తి వివరణ

లాట్ 1 : గన్నవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలోని సేల్ డీడ్ నెం.7244/2011 ప్రకారం శ్రీమతి ఎ స్రవంతి పేరునగల పొట్టిపాడు గ్రామం & జి.పి., ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-521286లోని ఆర్ఎస్ నెం.371లోగల 484 చదరపు గజాలు (వాస్తవానికి 399 చదరపు గజాలు) విస్తీర్ణంతో డోర్ నెం 3-71తోల స్థలం మరియు బిల్డింగ్ యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు : ఉత్తరం : పి వెంకట సుబ్బయ్య మనవడు శ్రీ కిషోర్‌కి చెందిన సైటు, దక్షిణం: పంచాయితీ రోడ్డు, తూర్పు : పి వెంకట సుబ్బయ్య మనవడు శ్రీ కిషోర్‌కి చెందిన సైటు, పడమర : పంచాయతీ రోడ్డు.

రిజర్వ్ ధర : రూ. 91,14,000/- **ధరావత్తు : రూ. 9,11,400/-**

లాట్ 2 : తిరువూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధిలో సేల్ డీడ్ నెం. 3983/2010 ప్రకారం శ్రీమతి ఏ.స్రవంతి వారిపేరునగల నెమలి గ్రామం & జిపి, గంపలగూడెం మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-521 401లోని సర్వే నెం. 95/3లోగల కూల్చివేసిన ఇంటి నెం. 3-149/ఏ తో 2904 చ.గ.ల విస్తీర్ణపు స్థలం & బిల్డింగ్ మొత్తం భాగం మరియు సరిహద్దులు : ఉత్తరం: శ్రీ బెల్లం నాగేశ్వర్ రావుకు చెందిన ఖాళీ స్థలం, దక్షిణం : శ్రీ గరిడేపల్లి రామకృష్ణకు చెందిన ఖాళీ స్థలం, తూర్పు: గ్రామపంచాయతీ రోడ్డు, పడమర : పామర్తి వెంకటక్‌కు చెందిన ఖాళీ స్థలం.

రిజర్వ్ ధర : రూ. 1,12,16,000/- **ధరావత్తు : రూ. 11,21,600/-**

[illegible]

తేది : 13-09-2024, ప్రదేశం : హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్







సీతారాం ఏచూరి నివాసంలో ఆయన భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న కేరళ సిఎం విజయన్, కేరళ గవర్నర్ అరిఫ్ మహమ్మద్ ఖాన్, బిజెపి అధ్యక్షులు జెపి నడ్డా, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, తీస్తా సెతల్వాద్

ఏచూరికి జెఎన్‌యు ఘన నివాళి

- వర్షాన్ని సైతం లెక్కచేయక భారీగా తరలివచ్చిన విద్యార్థులు, ప్రొఫెసర్లు
- నేటి ఉదయం ఢిల్లీలోని ఎకెజి భవన్‌కు భౌతిక కాయం తరలింపు
- సాయంత్రం అంతిమయాత్ర ...
- అనంతరం ఎయిమ్స్‌కు అప్పగింత

ప్రజాశక్తి- న్యూఢిల్లీ బ్యూరో

విద్యార్థి ఉద్యమ నేత, దేశం గర్వించదగ్గ కమ్యూనిస్టు ఉద్యమ నేతల్లో ఒకరైన సీతారాం ఏచూరికి జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జెఎన్‌యు) ఘనంగా నివాళు లర్పించింది. పూలతో అలంకరించిన పేటికలో ఆయన భౌతిక కాయాన్ని ఎయిమ్స్ నుంచి జెఎన్‌యుకు తీసుకొచ్చి స్టూడెంట్స్ యూనియన్ హాలులో శుక్రవారం సాయంత్రం ఉంచారు. జోరుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యార్థులు , ప్రొఫెసర్లు , వివిధ పార్టీల నేతలు పెద్దయెత్తున తరలి వచ్చి ఆ మహా నేతకు నివాళు లర్పించారు. 'లాల్ సలామ్ లాల్ సలామ్ కామ్రేడ్ సీతారాం ఏచూరి' , 'ఏచూరి అమర్ రహే' అన్న నినాదాలతో జెఎన్‌యు ప్రాంగణం ప్రతిధ్వనించింది. ఏచూరికి జెఎన్‌యుతో విడదీయరాని అనుబంధం ఉంది. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జెఎన్‌యులో ఏచూరి సాగించిన పోరాటం ఆయన రాజకీయ జీవితానికి నాంది పలికింది. జెఎన్‌యు విద్యార్థి సంఘ ఎన్నికల్లో మూడు పర్యాయాలు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. . ఏచూరి జెఎన్‌యు లో చదివినప్పుడు, ఆ తరువాత కూడా తరచూ యూనివర్సిటీని సందర్శించేవారు. పలు చర్చల్లో పాల్గొనేవారు. ఆయనతో బాటు చదివి అక్కడే ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న సహచరులు, మిత్రులు, వివిధ రంగాల్లో స్థిరపడిన వారు వచ్చి ఏచూరికి తుది వీడ్కోలు పలికారు. తన పోరాటం సాగించిన యూనివర్సిటీ క్యాంపస్‌లోనే ఏచూరి వీడ్కోలు పలికినప్పుడు అక్కడ గంభీరమైన వాతావరణం నెలకొంది.

సాయంత్రం 4 గంటలవరకు జెఎన్‌యులో నివాళు లర్పించే కార్యక్రమం కొనసాగింది. ఆ తరువాత ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రుల సందర్శనార్థం వసంత్ కుంజ్‌లోని నివాసానికి తరలించారు. రాత్రి అక్కడే ఉంచి శనివారం ఉదయం 11 గంటలకు ప్రజల సందర్శనార్థం మూడు దశాబ్దాలుగా పని చేసిన పార్టీ కేంద్ర కార్యాలయం ఎకెజి భవన్‌కు తరలిస్తారు. మధ్యాహ్నం 3 గంటల కు అక్కడి నుంచి ఎయిమ్స్ వరకు అంతిమ యాత్ర సాగుతుంది. అనంతరం ఆయన కోరుకున్న విధంగా భౌతిక కాయాన్ని ఎయిమ్స్‌కు కుటుంబ సభ్యులు అప్పగిస్తారు. జెఎన్‌యుకు భౌతిక కాయాన్ని తరలించినప్పుడు సిపిఎం నేతలు మాజీ జెఎన్‌యు విద్యార్థి నేత విజూ కృష్ణన్, పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి,నీలోత్పల్ బసు, ఎంపీలు జాన్ బ్రిట్టాస్, ఎ ఎ రహీం, ఎ. విజయరాఘవన్, ఎస్‌ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు విపి సాను, ఉపాధ్యక్షుడు నితీస్ నారాయణన్, ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

వసంత్ కుంజ్ నివాసానికి తరలించారు. ఏచూరికి నివాళులర్పించేందుకు సిపిఎం, వివిధ వర్గ సంఘాల నాయకులు ఇక్కడికి వచ్చారు. ఏచూరి భార్య సీమా చిస్తి, ఆయన పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్, బృంద కరత్, ఎంఎ బేబి, ఎ. విజయరాఘవన్, నీలోత్పల్ బసు, కేంద్ర కమిటీ సభ్యులు ఇపి జయరాజన్, పికె శ్రీమతి, సీనియర్ నేత పి. కరుణాకరన్, ఎంపిలు జాన్ బ్రిటాస్, వి. శివదాసన్, ఎఎ రహీమ్ కూడా ఏచూరి నివాసానికి చేరుకున్నారు. కేరళ సిఎం పినరయి విజయన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ ఏచూరి నివాసానికి వెళ్లి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా నివాళులర్పించారు. కేంద్ర ఆరోగ్య మంత్రి, బిజెపి జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జెపి నడ్డా, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ఏచూరి నివాసానికి వెళ్లి నివాళు లర్పించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్, తెలంగాణ నేత జూలకంటి రంగారెడ్డి నివాళి అర్పించారు.



జెఎన్‌యులో ఏచూరి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ప్రొఫెసర్లు

హాస్య ప్రియుడు ఏచూరి

పుస్తకాలంటే ఏచూరి చెవి కోసుకుంటారు. ఆయన మంచి హాస్య ప్రియుడు కూడా. పాత హిందీ చలనచిత్ర గీతాలంటే ఎంతో ఇష్టం. 80వ దశకానికి అనేక దశాబ్దాల ముందు వచ్చిన దాదాపు అన్ని పాటల రచయితలెవరో, సంగీత దర్శకులెవరో ఆయనకు బాగా గుర్తుండేదని స్నేహితులు చెబుతారు. ఏచూరి లెక్కలేనన్ని హిందీ పాటలను సేకరించారు. పార్టీ వివిధ పత్రికలకు సంపాదకుడిగా వ్యవహరించినప్పుడు కూడా ఆయన వ్యవహార శైలి మారలేదు. ఆయన పలు రాజకీయ వ్యాసాలను ప్రచురించడమే కాకుండా నవలాకారులు, కవులు, కళాకారులతో ప్రయోగాత్మకంగా ఇంటర్వ్యూలు చేసే వారు. జెఎన్‌యు విద్యార్థి విభాగం అధ్యక్షులుగా ఏచూరి గోడ పత్రికలకు శ్రీకారం చుట్టారు. చివరి వరకూ ఆయన తన రచనా వ్యాసంగాన్ని మానలేదు. ముఖ్యమైన అంశాలపై వెంటనే జోక్యం చేసుకునే వారు. పార్లమెంటేరియన్‌గా రెండు దశాబ్దాల రికార్డు కలిగిన ఏచూరి గాంభీర్యానికి నిదర్శనంగా నిలిచింది. ఇతరుల విషయంలో ఏచూరి వ్యవహార శైలి రాజకీయ నేతల గౌరవానికి పాత్రమైంది. బెంగాలీ, మరాఠీ వంటి ప్రాంతీయ భాషలలో కూడా ఆయన మాట్లాడేవారు.

కార్మిక పక్షపాతి ఏచూరికి సిఐటియు నివాళి

న్యూఢిల్లీ : సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల సిఐటియు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. కార్మిక వర్గం, దోపిడీకి గురయ్యే ప్రజల సంక్షేమానికి కట్టుబడిన నేత ఏచూరి అని కొనియాడింది. ప్రముఖ మార్క్సిస్ట్ తత్వవేత్తల్లో ఒకరని పేర్కొంది. 2005 నుండి 2017 వరకు రెండు పదవీ కాలాలు రాజ్యసభ సభ్యునిగా పని చేసిన కాలంలో పార్లమెంట్‌లో కార్మిక వర్గం తరపున తన గళాన్ని సమర్ధవంతంగా వినిపించారని పేర్కొంది. వివిధ రంగాలకు చెందిన కార్మికుల సమస్యను లేవనెత్తిన ఆయన పాలక పక్షం అనుసరించే ప్రజా వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన, కేంద్ర ప్రభుత్వం అనుసరించే నయా ఉదారవాద విధానాల ఫలితంగా జరుగుతున్న అవినీతి కుంభకోణాలను చాలావరకు వెలికితీయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకుంది. పాలక వర్గం పెంచి పోషించే అన్ని రూపాల్లోని మతోన్మాదాలపై ఆయన పోరాడారు. తన క్రియాశీల రాజకీయ జీవితమంతా సోషలిజం విలువలు, ఆదర్శాలకే ఆయన కట్టుబడ్డారు. జాతీయంగా, అంతర్జాతీయంగా శాస్త్రీయ సోషలిజాన్ని పరిరక్షించేందుకు జరిగిన సైద్ధాంతిక పోరాటానికి నాయకత్వం వహించారు. వివిధ భాషల్లో అద్భుతమైన వక్త అయిన ఏచూరి మేధావులతో ఎలా మాట్లాడేవారో అంతే చక్కగా, వివరంగా సామన్య కార్మికులతో మాట్లాడి వారి బాధలు తెలుసుకునేవారు. చక్కని చతురోక్తులతో మాట్లాడడం ఆయన స్వంతం.

సీతారాం ఏచూరి మృతికి ఘనంగా నివాళు లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియచేసింది. ఆయన మృతికి సంతాప సూచకంగా వారం రోజుల పాటు సిఐటియు పతాకాన్ని అవనతం చేసింది.

విద్యా వ్యవస్థలో మార్పుల కోసం తపించిన యోధ

- జెఎన్‌యులో అందరూ స్నేహితులే
- ఏ స్థాయికి చేరినా సహచరులను మరువని ఏచూరి

న్యూఢిల్లీ : విద్యా వ్యవస్థలో సామాజిక మార్పునకు విద్యార్థి నేతగానూ, ఆ తర్వాత సిపిఎం నేతగానూ సీతారాం ఏచూరి ఎనలేని కృషి చేశారు. నిరుపేదలకు, అణిచివేతకు గురైన సామాజిక తరగతులకు కూడా ఉన్నత విద్యా అవకాశాలు హక్కుగా సిద్ధించాలని పరితపించి, ఆ దిశగా పోరాడిన యోధ ఆయన. 1973లో న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చేరిన ఆయన అప్పటి నుంచే విద్యా వ్యవస్థలోని లోపాలును గుర్తించి ఏచూరి ఉద్యమాలకు నడుంబిగించారు. అప్పట్లో తరగతు లను 'పాత క్యాంపస్'లో నిర్వహించే వారు. ఆ భవనం నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌కు చెందినది. నూతనంగా నిర్మిస్తున్న క్యాంపస్‌లో డార్మెటరీలు ఉన్నాయి. వాటికి దేశంలోని నదుల పేర్లు పెట్టారు. నిర్మాణంలో ఉన్న నూతన శాశ్వత క్యాంపస్‌కు చేరుకోవడానికి పాత క్యాంపస్ నుండి పది నిమిషాల సమయం పట్టేది. జవహర్‌లాల్ నెహ్రూను నిరంతరం గుర్తు చేయడం కోసం యూనివర్సిటీ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు చేశారు. నెహ్రూతో అనుబంధం ఉన్న ఆధునిక జాతీయ, అంతర్జాతీయ ఆత్మను మరింత ముందుకు తీసికెళ్లేందుకు జెఎన్‌యు కంకణం కట్టుకుంది.

మిత్రులతో చర్చా గోష్టులు

ఇలాంటి వాతావరణంలో ఏచూరి వివిధ సబ్జెక్టులకు చెందిన విద్యార్థులతో సమావేశమయ్యే వారు. విద్యాభ్యాసం ఎలా చేయాలో, ప్రపంచంలో ఎలా మెలగాలో చర్చించుకునే వారు. యూనివర్సిటీలో వివిధ నేపథ్యాలు కలిగిన, వివిధ ప్రాంతాలకు చెందిన, వేర్వేరు భాషలు మాట్లాడే విద్యార్థులు ఉండే వారు. తెలుగు వాడైన సీతారాం ఏచూరి (అందరూ ఆయనను సీత అని పిలిచే వారు) హిందీ, ఆంగ్ల భాషలను అనర్గళంగా మాట్లాడే వారు. సెయింట్ స్టీఫెన్స్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ఏచూరి, ఆర్థిక శాస్త్రాన్ని బాగా బోధించే ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌ను ఎంపిక చేసుకోలేదు. దానికి బదులుగా జెఎన్‌యుని ఎంచుకున్నారు. ఎందుకంటే అందులో ఆర్థిక శాస్త్రాన్ని కొత్త కోణంలో బోధించే వారు. ఏచూరి ప్రారంభంలో ఏ రాజకీయ విద్యార్థి విభాగంతోనూ సంబంధాలు నెరపలేదు. అయితే రాజకీయ పరమైన ప్రశ్నలపై ఆసక్తి చూపే వారు. మిత్రులతో రాత్రంతా రాజకీయాలపై చర్చించే వారు. ఆ చర్చల్లో జాతీయ, అంతర్జాతీయ అంశాలెన్నో ప్రస్తావనకు వచ్చేవి.

విద్యార్థి రాజకీయాలతో అనుబంధం

ఆ తర్వాత కొద్ది కాలానికే ఏచూరి జెఎన్‌యులో విద్యార్థి రాజకీయాలతో అనుబంధం ఏర్పరచుకున్నారు. క్యాంపస్‌లో ఎస్‌ఎఫ్ఐ ప్రాబల్యం అధికంగా ఉండేది. ఆ సమయంలోనే క్యాంపస్‌లో 'ఫ్రీ థింకర్స్' అనే సంస్థ ఏర్పడింది. రాజకీయాలతో, పార్టీలతో సంబంధం లేని వారందరూ అందులో భాగస్వాములయ్యారు. అయినప్పటికీ ఎస్‌ఎఫ్ఐ, ఎఐఎస్‌ఎఫ్ కూటమిగా ఏర్పడి విద్యార్థి సంఘం ఎన్నికలలో విజయం సాధించాయి. ఏచూరిని ఏఐఎస్‌ఎఫ్‌లో చేర్చేందుకు కొందరు ప్రయత్నించారు. అయితే ఆ సంస్థ ఇందిరా గాంధీకి మద్దతు ఇస్తోందన్న అభిప్రాయం బలపడడంతో ఆ ప్రయత్నాలు ఫలించలేదు. అనంతరం ఏచూరి ఎస్‌ఎఫ్ఐలో చేరారు.

ఆ సంఘం రాజకీయ సిద్ధాంతం, కార్యక్రమం ఆయనను ఆకర్షించాయి. ఎస్‌ఎఫ్ఐలో చేరినప్పటికీ ఇతర సంఘాలకు చెందిన విద్యార్థులతో ఆయన స్నేహం అలాగే కొనసాగింది.

అటు చదువు...ఇటు ఆందోళన

ఏ సంఘానికి చెందిన వారైనా ఏచూరి వారితో కలిసి టీ తాగేవారు. సినిమాలు చూసే వారు. వివిధ పుస్తకాలపై చర్చించే వారు. ఆయన వాదనలు పదునుగా ఉండేవి. తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసేందుకు ఎన్నడూ సిగ్గుపడే వారు కాదు. అభిప్రాయ బేధాన్ని వ్యక్తిగతంగా తీసుకునే వారు కాదు. ఎప్పుడూ నవ్వుతూ ఉండే ఏచూరికి అనేక మంది స్నేహితులుగా మారిపోయారు. సామాజికంగా, ఆర్థికంగా అట్టడుగున ఉన్న అభ్యర్థులకు ప్రవేశాలలో ప్రాధాన్యత కల్పించేలా యూనివర్సిటీ తన విధానాలను మార్చుకోవాలంటూ 1974లో విద్యార్థి సంఘం సమ్మె చేసింది. 'చదువు...పోరాటం సాగించు' అన్న యూనియన్ పిలుపుతో విద్యార్థులు లైబ్రరీకి, ప్రదర్శన స్థలానికి మధ్య పరుగులు పెడుతుండే వారు. ఏచూరి కూడా లైబ్రరీలో చదువుకొని, ఆ తర్వాత అడ్మినిస్ట్రేటివ్ భవనం ఎదుట ప్రదర్శనలో పాల్గొనే వారు. అప్పుడు యూనివర్సిటీ ఛాన్సలర్‌గా ఉన్న మాజీ దౌత్యవేత్త జి. పార్థసారథి విద్యార్థుల డిమాండ్లను అంగీకరించారు. జెఎన్‌యు పరిసరాల డిఎన్‌ఏలో సామాజిక మార్పు దానితోనే ప్రారంభమైంది. ఆ సందర్భంగా జరిగిన విజయోత్సవంలో ఏచూరి కూడా భాగస్వామి అయ్యారు.

ఎంత ఎదిగినా ఒదిగే ఉంటూ...

అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో 1976లో ఏచూరి జెఎన్‌యు విద్యార్థి సంఘానికి ఏచూరి అధ్యక్షుడు గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఆయన అత్యంత వేగంగా ఎస్‌ఎఫ్ఐ నాయకత్వ నిచ్చెనను అధిరోహించారు. అనంతరం సిపిఎంలోనూ అగ్ర స్థానానికి చేరుకున్నారు. ఇదేమీ ఆశ్చర్యం కలిగించలేదు. ఎందుకంటే ప్రజలతో మమేకం కావడానికి, వారికి నేతృత్వం వహించడానికి ఆయన మేధస్సు, నైపుణ్యం తోడ్పడింది. ఏ స్థాయిలో ఉన్నా ఏచూరి తన స్నేహితులను ఆదరించే వారు. వారితో ముచ్చటించే వారు. వారి పట్ల ప్రేమాభిమానాలు కనబరిచే వారు.

మిత్రునికి తుది సందేశం

జెఎన్‌యులో విద్యాభ్యాసం చేసినప్పటి నుండి ఏచూరికి జ్ఞాన్ ప్రకాష్ అనే స్నేహితుడు ఉండే వారు. ఆయన రచించిన ఓ పుస్తకానికి సంబంధించిన హిందీ అనువాదాన్ని విడుదల చేసిన సందర్భంగా గత నెల 18న ఏచూరి ఓ నోట్ పంపారు. పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరవుదామని అనుకున్నానని, అయితే కాటరాక్ట్ ఆపరేషన్ జరగడంతో రాలేకపోయానని, బయట తిరగవద్దని వైద్యులు సలహా ఇచ్చారని జ్ఞాన్ ప్రకాష్‌కు తెలియజేశారు. అదే తన మిత్రుడికి ఏచూరి పంపిన చివరి సందేశం. జ్ఞాన్ ప్రకాష్ అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.



ఎస్‌ఎఫ్ఐ 6వ మహాసభ ప్రారంభోత్సవ సూచికగా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఏచూరి




దేశద్రోహం కేసులు బనాయించి మోడీ సర్కార్ వేధించినప్పుడు విద్యార్థులకు ఏచూరి అండగా నిలిచారు. ఈ క్రమంలోనే జెఎన్‌యులో జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఏచూరి.

ఆత్మీయుల జ్ఞాపకాల్లో ఉత్తమ కామ్రేడ్

న్యూఢిల్లీ : కామ్రేడ్ సీతారాం ఏచూరి ఈ లోకాన్ని ఖాళీ చేసి వెళ్ళిపోయారు. మనల్ని మనమే కొనుక్కుంటున్న గ్లోబలైజేషన్ కాలంలో, మనల్ని మనకి మిగల్చడానికి యుద్ధం చేసి వెళ్ళిపోయారు. స్నేహితులూ, అభిమానులూ ఇంకా కోలుకోలేదు. ఏచూరిది సైద్ధాంతిక బలం మాత్రమే అయితే అంత ఎఫెక్ట్ ఉండకపోయేది. ఏచూరిది అందమైన హృదయం, ఆత్మీయమైన ఆలింగనం, చల్లని కరస్పర్శ. వెరసి ఉత్తమ కామ్రేడ్‌కి ఒక ఫోటో కాపీ. ఏచూరి నిష్క్రమణ చేసిన గాయానికి స్నేహితులు, సన్నిహితులు ఏచూరి జ్ఞాపకాలనే మందుగా రాసుకుంటున్నారు. వాటిని మనతో పంచుకుంటున్నారు.

స్నేహితులకు మాత్రమే తెల్సిన పంచ్ అది...




సిపి చంద్రశేఖర్

"'ఏదైనా సందర్భం వచ్చినప్పుడు...'వై ఏచూరి?' అంటే. 'వై నాట్ ఏచూరీ' అని నవ్వుతూ కౌంటర్ ఇచ్చేవాడు" అని ఆయన సన్నిహిత మిత్రుడు ప్రొఫెసర్ సిపి చంద్రశేఖర్ తన యూనివర్శిటీ రోజులను గుర్తుచేసుకున్నారు. అపర మేధావిగా, గొప్ప ప్రజాస్వామ్యవాదిగా వెలుగొందిన ఏచూరిలో సన్నిహితులకు మాత్రమే తెలిసిన హ్యూమర్ టచ్ ఇది. విషయం పట్ల అవగాహన కల్పించడంలో ఎంత ముందు ఉంటాడో, ఆ వాతావరణంలో జోష్ నింపడంలోనూ అంతే ముందు ఉంటాడు.

ఏచూరి పేరు సీత

కామ్రేడ్ ఏచూరిగా, కామ్రేడ్ సీతారాంగా ప్రపంచానికి పరిచయం. కానీ ఆప్తులకు మాత్రం అతనెప్పుడూ 'సీతా'నే. స్నేహితులంతా ప్రేమగా సీతా... అనే పిలుస్తారు.' సీత' శాస్త్రీయ దృక్పథం ఎప్పుడూ ఛాంపియన్‌గా ఉండేది. మా తరానికి గొప్ప రాజకీయ, మేధో సంపత్తిని అందించడంలో కీలకపాత్ర పోషించాడు' అని జెఎన్‌యులో చదివేటప్పుడు ఏచూరితో హాస్టల్ రూమ్ పంచుకున్న ఆనంద్ కుమార్ అన్నారు.

స్టన్ అయిపోయాం...



గౌహర్ రజా

"నాకు ఇప్పటికీ బాగా గుర్తు. అది 1970. నేనప్పుడు ఐఐటి ఢిల్లీలో చదువుతున్నాను. విద్యార్థి ఉద్యమం గురించి మాట్లాడేందుకు ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తరపున కామ్రేడ్ సునీత్ చోప్రా, సీతారాం మా యూనివర్శిటీకి వచ్చారు. ఆయన మాట్లాడుతున్నంత సేపూ అలానే చూస్తుండిపోయాం. ఒకరకంగా స్టన్ అయిపోయాం. ఆ ఆలోచనల్లో స్పష్టత, మార్క్సిస్ట్ అవగాహన, ప్రపంచవ్యాప్తంగా వివిధ ఉద్యమాలపై ఉన్న పరిజ్ఞానం, విప్లవాత్మక ఉత్సాహం అన్నీ ఒకదాన్ని మించి ఒకటి కనిపించాయి. అయితే ఇక్కడే ఇంకో గమ్మత్తు. అదే ఆయన మాటల్లో ఉన్న మరో బెస్ట్ క్వాలిటీ. ప్రసంగం చివరికి వచ్చేసరికి, ఉపన్యాసకుడు కాస్తా మాకు మిత్రుడైపోయాడు." అని శాస్త్రవేత్త, ఉర్దూ కవి, సామాజిక వేత్త, డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్ గౌహర్ రజా ఆనాటి సంగతులను గుర్తు చేసుకున్నారు.

సోషలిస్టు ప్రపంచాన్ని స్వప్నించాడు...

అదే గౌహర్ రజా మరో విషయాన్ని కూడా పంచుకున్నారు."ఎమర్జెన్సీ రోజుల్లో పోలీసు దాడులను ఎదుర్కొన్న విద్యార్థులను ఉద్దేశించి జెఎన్‌యు పాత లైబ్రరీలో ఓ రోజు సాయంత్రం సీతా అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. 'పోలీసుల దౌర్జన్యాన్ని వీరోచితంగా ఎదుర్కొన్న నా తోటి కామ్రేడ్లకు ఇవే నా విప్లవ వందనాలు' అంటూ ఆయన అన్న పలుకులు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి. బహుశా అదే ఆయన తొలి నిరసన అనుకుంటా. ఆ తర్వాత దేశ రాజకీయాల్లో మా సీత అంచెలంచెలుగా ఎదిగిపోయాడు. ఎస్‌ఎఫ్ఐ నేత నుంచి కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శిగా ఆయన ఎదిగిన తీరుకు ఎప్పుడూ గర్వపడుతూ ఉంటాను. మార్క్సిస్టు మేధావులు పి.సుందరయ్య, ఇఎంఎస్ నంబూద్రిపాద్, హరికిషన్ సింగ్ సూర్జిత్ వంటి ఉద్ధండుల పక్కన సీతారామ్ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. అపారజ్ఞానం ఉన్న ఏచూరి కావాలనుకుంటే గొప్ప హోదా, దర్జా ఉన్న వృత్తిలో రాణించేవాడు.ఆయన శ్రామికవర్గ నేతృత్వంలో సమసమాజాన్ని విశ్వసించే పార్టీలో చేరాడు. సోషలిస్టు ప్రపంచం గురించి కలలు గన్నాడు. జీవితాంతం అందుకోసం పనిచేసి, కార్యకర్తలకు, మేధావులకు, రాజకీయ నాయకు లకు గొప్ప స్ఫూర్తిగా నిలిచాడు. ఎంతోమందికి మార్గనిర్దేశం చేసిన నా కామ్రేడ్ సీతకు రెడ్ సెల్యూట్' ఇలా చెమర్చిన కళ్లతో రజా తన మాటలను ముగించారు.

రాష్ట్రపతికి, ప్రధానికి వైద్యుల లేఖ

కొల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లోని ఆర్‌జి కార్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన హత్యాచారాన్ని నిరసిస్తూ వైద్యులు చేపట్టిన ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయి. వెంటనే విధుల్లో చేరాలని అటు సుప్రీంకోర్టు ఆదేశించినా, ఇటు బెదిరింపు చర్యలకు బెంగాల్ ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నా.. వైద్యులు వెనక్కి తగ్గడం లేదు. ఈ క్రమంలో తాజాగా నిరసనలు చేస్తున్న జూనియర్ వైద్యులు, వైద్య సిబ్బంది రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాశారు. ఈ ఘటనపై జోక్యం చేసుకొని ప్రతిష్టంభను ముగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేఖ సారాంశం ఇలా ఉంది. 'కామాంధుడి చేతిలో బలైన మా సహోద్యోగికి త్వరగా న్యాయం జరగాలని కోరుకుంటున్నాం. నిరసనలు ప్రారంభించినప్పటి నుంచి వైద్యులుపై బెదిరింపులు, హింసలు, ఆస్పత్రులను ధ్వంసం చేయడం వంటి ఘటనలు పెరిగాయి. ఈ క్లిష్ట సమయాల్లో మీ జోక్యం మార్గదర్శనం చేయగలదు' అని వైద్యులు తమ లేఖలో పేర్కొన్నారు.

కేజ్రీవాల్‌కు బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

బెయిలు వచ్చినా, కేజ్రీవాల్‌ను ఇంకొంత కాలం కటకటాల వెనక ఉంచాలన్న దుర్బుద్ధితోనే కేంద్రం ఇదంతా చేస్తోం దని అన్నారు. లిక్కర్ పాలసీ కేసులో కేజ్రీవాల్ మార్చి 21న అరెస్టయ్యారు.

స్వేచ్ఛను హరించొద్దు: జస్టిస్ సూర్యకాంత్

ఎలాంటి విచారణ లేకుండా ఒక వ్యక్తిని సుదీర్ఘ కాలం జైలులో ఉంచడమంటే అన్యాయంగా స్వేచ్ఛను హరించడమేనని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కేజ్రీవాల్ అరెస్టు చెల్లుబాటు అవుతుందని అంటూనే విచారణ పట్టాలు తప్పినప్పుడు న్యాయస్థానం స్వేచ్ఛ వైపు వంగి ఉంటుందని ఆయన అన్నారు.

సిబిఐ పంజరంలో చిలుకలా వ్యవహరించకూడదు: జస్టిస్ ఉజ్జల్ భుయాన్

సిబిఐ అరెస్టు "అన్యాయమైనది" అనిజస్టిస్ ఉజ్జల్ భుయాన్ చెప్పారు. సిబిఐ పంజరంలో బంధించిన చిలుకలా వ్యవహరించకూడదని, అనుమానాలకు అతీతంగా ఉండాలని ఆయన అన్నారు. ఇడి కేసులో బెయిల్ పొందిన తరువాత కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్టు చేయడంలో ఔచిత్యమేమిటని జస్టిస్ భుయాన్ ప్రశ్నించారు.

స్విస్‌లో రూ.2600 కోట్ల అదానీ సొమ్ము జప్తు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

నిరాధార ఆరోపణలు : అదానీ గ్రూపు

హిండెబన్‌బర్గ్ ఆరోపణలను అదానీ గ్రూపు ఖండించింది. ఆ ఆరోపణలు నిరాధారమైనవని తెలిపింది. అదానీ గ్రూపునకు స్విస్ కోర్టు విచారణలతో సంబంధం లేదని పేర్కొంది.

జిల్లాలు, ఎంపికైన ఇన్సూరెన్స్ కంపెనీలు

జిల్లాలు	కంపెనీ
ఫసల్ బీమా	
అనంతపురం, తిరుపతి	ఫ్యూచర్ జనరలి ఇండియా
నంద్యాల, విశాఖ, గుంటూరు	ఫ్యూచర్ జనరలి ఇండియా
కృష్ణా, చిత్తూరు, నెల్లూరు	టాటా ఎఐజి
ప్రకాశం, అన్నమయ్య, ఏలూరు	ఐసిఐసిఐ లాంబార్డ్
శ్రీకాకుళం, పల్నాడు, కడప	ఫ్యూచర్ జనరలి ఇండియా
పశ్చిమగోదావరి, శ్రీసత్యసాయి, విజయనగరం	ఏఐసి
కర్నూలు, అనకాపల్లి, కోనసీమ	టాటా ఎఐజి
ఎన్‌టిఆర్, మన్యం, బాపట్ల	టాటా ఎఐజి
తూర్పుగోదావరి, అల్లూరి, కాకినాడ	ఎస్‌బిఐ జనరల్
వాతావరణ బీమా	
అనంతపురం	ఎఐసి
కర్నూలు	రిలయన్స్ జనరల్
ఎన్‌టిఆర్, గుంటూరు, కాకినాడ, కడప, అన్నమయ్య, విశాఖ, నెల్లూరు, చిత్తూరు	ఇఫ్‌కో టోకియో
శ్రీకాకుళం, శ్రీసత్యసాయి, తిరుపతి, తూర్పుగోదావరి, మన్యం	ఇఫ్‌కో టోకియో
పల్నాడు, అల్లూరి, కోనసీమ, నంద్యాల, బాపట్ల, అనకాపల్లి, ప్రకాశం, ఏలూరు	ఎఐసి



గురువు




ముత్యం వంటి తెల్ల మనసుతో
కోకిల వంటి తీయని గొంతుతో
చంద్రబింబం వంటి వెలుగు నిచ్చే మోముతో
సముద్రం వంటి విశాలమైన మదితో
అమృతం వంటి స్ఫూర్తినిచ్చే నీతి మాటలతో
భూదేవి వంటి ఓర్పుతో
చదువునిచ్చే గురువు
జ్ఞానాన్ని అందించేది గురువు
సీతాకోకచిలుక వలె ఎన్నో విద్యలు నేర్పేది గురువు
పచ్చని చెట్టు వలె సర్వదా కష్టపడేది గురువు
పిల్లల ఉత్సాహం చూసి ఉత్సాహపడేది గురువు
పిల్లలను గొప్పస్థాయిలో చూసి
ఆనందపడేది గురువు
దీపం వలే విద్యార్థుల జీవితంలో
కాంతిని కలగజేసేది గురువు
ప్రాణాలను సైతం లెక్కచేయకుండా
కృషి చేసేది గురువు
గురువే మన ఆదర్శం
గురువే మన సర్వస్వం
గురువే మన నిదర్శనం
గురువే మన జీవిత మార్గదర్శకం!



వి. జస్మితారెడ్డి,
10వ తరగతి,
అరవింద మోడల్ స్కూలు,
మంగళగిరి.

దారి చూపండి

పిల్లలూ, గణేష్‌కు ఫుట్‌బాల్ కావాలట. దారి చూపరూ?



నేను గీసిన బొమ్మ





మోరు గౌతమ్ కోటేశ్వరరావు

5వ తరగతి, ఎంపిపిఎస్ చటాకాయ, ఏలూరు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

జీవన the family

అనుకోని ఉపద్రవం చుట్టుముట్టినప్పుడు, అనారోగ్యాలు ప్రబలినప్పుడు, వరదలు, విపత్తులు ముంచెత్తినప్పుడు ఎన్నో వేలమంది సహాయక చర్యల్లో పాల్గొంటారు. అయితే వారందరిలో పారిశుద్ధ్య కార్మికుల సేవ మాత్రం వెలకట్టలేనిది. వీళ్లు చేసే పని జీతం కోసమే అనుకుంటారు చాలామంది. కానీ, అది పొరబాటని, వాళ్లు కేవలం డబ్బులు కోసం పనిచేసే ఉద్యోగులు కాదని ఎన్నో సందర్భాలు మనకు రుజువు చేశాయి. విపత్తుల వేళ అరకొరా సదుపాయాలున్నా, తిండి దొరక్కపోయినా, నీళ్లు లేకున్నా, నిద్ర పట్టకపోయినా, అనారోగ్యాల బారిన పడుతున్నా బాధితులకు సేవ చేసేందుకు ఎప్పుడూ వాళ్లు ముందు వరుసలో నిలబడతారు. మొన్న కరోనా సమయంలో అది రుజువైంది. ఇప్పుడు వరద ముప్పులో మరోసారి స్పష్టమైంది.

వారి సేవలు నిరుపమానం

విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో సేవ చేసేందుకు రాష్ట్ర నలుమూలల నుండి 8 వేల మందికి పైగా పారిశుధ్య కార్మికులు తరలి వచ్చారు. కుటుంబాలకు దూరంగా పది రోజులుగా ఇక్కడే ఉండిపోయారు. వారిలో చిన్న పిల్లల తల్లులు ఉన్నారు. అనారోగ్యంతో బాధపడే భర్తలను ఇంటి వద్దే ఉంచి, వారి ఆరోగ్యం కోసం తల్లడిల్లే ఇల్లాళ్లు ఉన్నారు. ఇంత వేదన ఉన్నా, వరద బాధితుల కష్టాన్ని చూసి చలించిపోతున్నారు. తిన్నా, తినకపోయినా, విశ్రాంతి తీసుకోకుండా అదనపు పని గంటలు పనిచేస్తున్నారు. శక్తికి మించి శ్రమిస్తున్నా, వారిలో ఏమాత్రం విసుగు కనిపించడం లేదు.

ప్రస్తుత పరిస్థితి.. దుస్థితి..

ఇప్పుడక్కడ వీధులన్నీ చెత్తతో నిండిపోయాయి. మంచాలు, కుర్చీలు, పరుపులు, బీరువాలు, పుస్తకాలు, బట్టలు, వంటసామాను.. ఒకటా రెండా, ఇంట్లో సామానంతా బురద కొట్టుకుపోయి ఎందుకూ పనికిరాకుండా పోయింది. ఇంటిని శుభ్రం చేసుకునే ప్రక్రియలో విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో ప్రస్తుతం కనిపిస్తున్న దృశ్యాలివి. ఆ ప్రాంతంలోనే ఆ ఇంటి వారితో పాటు వారికి సాయంగా కొన్ని వేల మంది పారిశుధ్య కార్మికులు ఇళ్లు, వీధులు శుభ్రం చేస్తూ తీరిక లేకుండా గడుపుతున్నారు.

ఈ కష్టం మళ్లీ రాకూడదు

విశాఖపట్నం నుండి విజయవాడలో పనిచేయడానికి పది రోజుల క్రితం వచ్చింది జ్యోత్స్న. పదేళ్ల కొడుకుని ఇంటి వద్దే వదిలి రెండు జతల బట్టలు సర్దుకుని బయల్దేరింది. పిల్లాడు ఒక్కడే





ఉన్నాడని చెప్పి, రెండు రోజులు పనిచేసి వెళ్లిపోదామనుకుంది. కానీ, ఇక్కడికి వచ్చాక.. 'ఈ ప్రజలు చాలా కష్టంలో ఉన్నారు. కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలు చాలా ఉన్నాయి. వీరిని చూస్తుంటే గుండె చెరువై పోతోంది. తాగడానికి మంచి నీళ్లు కూడా లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ కష్టం ఎవరికీ రాకూడదు' అని చాలా బాధగా చెబుతోంది. ప్రస్తుతం ఆమె సింగ్‌నగర్ కృష్ణా హోటల్ సెంటర్‌లో పనిచేస్తోంది.

సిపిఎం పార్టీ కార్యాలయం పెడుతున్న భోజనమే తింటున్నాం

'మేమంతా భీమవరం నుండి వచ్చాం. విజయవాడ వరదతో మునిగిపోయింది. రెండు రోజులు పని ఉంటుందని చెబితే ఒంటి మీద ఒక జత, సంచిలో మరో జత పెట్టుకుని వచ్చేశాం. కానీ ఇక్కడికి వచ్చి పది రోజులైంది. వేలమందికి ఒకే చోట వసతులు కల్పించారు. నీళ్ల లేవు. సమయానికి భోజనం అందడం లేదు. ఆ భోజనం కూడా పాడైపోయింది



ఇస్తున్నారు. రోగాలు వస్తాయని తినడం మానేశాం. ఒక రోజంతా అలానే ఉన్నాం. ఆ తరువాత కొన్ని స్వచ్ఛంద సంస్థలు భోజనం ఏర్పాటుచేశాయి. స్థానికంగా ఉన్న సిపిఎం పార్టీ కార్యాలయం వారు పెడుతున్న భోజనం తినే ఇక్కడ పని చేయగలుగుతున్నాం' అని కృష్ణా హోటల్ సెంటర్ నాలుగో వీధిలో పనిచేస్తున్న కార్మికులు చెప్పారు.

చాలా బాధగా ఉంది

'పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. ప్రజలు దారుణమైన పరిస్థితిలో ఉన్నారు. సామానంతా బురద కొట్టుకుపోయింది. ఎందుకూ పనికిరాదు. రోడ్లన్నీ చెత్తతో నిండిపోయాయి. ఒక్కో సందులో రోజుకు 7,8 ట్రాక్టర్లు చెత్త తొలగిస్తున్నాం. సర్వస్వం కోల్పోయినా, ఈ ప్రజలు మేము చేస్తున్న పనికి చాలా సహకరిస్తున్నారు' అని సింగ్‌నగర్ డాబా కొట్టు సెంటర్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికులు చెప్పారు.

ఆరోగ్యాలు పాడైనా పనిచేస్తున్నాం

'ఇక్కడికి వచ్చి పది రోజులైంది. బృందాలు బృందాలుగా విడిపోయి పనులు చేస్తున్నాం. వసతులు సరిగ్గా లేవు. సరైన తిండి లేదు. తీరిక లేకుండా రోజంతా పని చేయడం వల్ల చాలా మందికి ఆరోగ్యాలు దెబ్బతిన్నాయి. వైద్య సదుపాయం అందడం లేదు. అయినా పని చేస్తున్నాం. ఈ ప్రజలంతా చాలా బాధలో ఉన్నారు. వీళ్లకి సాయం చేయడానికే వచ్చాం. కాబట్టి కష్టమైనా చేస్తున్నాం' అంటున్నారు కృష్ణా హోటల్ మెయిన్ రోడ్డులో పనిచేస్తున్న అడపా బాలకృష్ణ.



సాయంగా ఉండాలని

బుడమేరు మధ్యకట్ట విజయదుర్గానగర్‌లో, మధురానగర్, వాంబేకాలనీలో విశాఖపట్నం నుండి వచ్చిన కార్మికులు పనిచేస్తున్నారు. 'మోకాల్లోతు బురద పేరుకుపోయింది. ఒకటే వాసన. పాములు కూడా ఉన్నాయి. అంతా డ్రైనేజీ నీళ్లు. ఎక్కువ సేపు ఆ నీళ్లల్లో పనిచేయడం వల్ల కాళ్లు పాసిపోతున్నాయి. జలుబు, దగ్గు, జ్వరంతో చాలామందిమి ఇబ్బంది పడుతున్నాం. దీనికితోడు కుక్కల బెడద ఎక్కువ. కొంతమందిని కుక్కలు కరిచాయి కూడా. ఇన్ని ఇబ్బందులు పడుతున్నా పనిచేస్తున్నాం. కష్టం వచ్చినప్పుడే కదా అందరం సాయంగా నిలబడాలి' అంటున్నారు విశాఖపట్నం నుండి వచ్చిన రాజు, రమేష్.





- జ్యోతిర్మయి

జ్వరాలు, ప్రమాదాలు వచ్చినా

భీమవరం నుండి వచ్చిన ఓ కార్మికుడు రోడ్డుపై బ్లీచింగ్ చల్లేందుకు సిద్ధమయ్యాడు. పొరబాటున బ్లీచ్ పౌడర్ చెయ్యిపై పడింది. అయినా తన పని తాను చేసుకుపోతున్నాడు. ఉన్నట్లుండి ఒక్కసారిగా 'చెయ్యి మండిపోతోంది' అంటూ అరిచాడు. చెయ్యంతా నల్లగా మారిపోయి, బొబ్బలెక్కింది. ఎవరో ఒక ఆయింట్‌మెంట్ తీసుకొచ్చి రాశారు. ఇంకొకరు పసుపు చల్లారు. వైద్యుని సలహా తీసుకుని ఏదైనా చికిత్స తీసుకుందామంటే 'దగ్గర్లో ఆస్పత్రి లేదు. ఒక వేళ ఉన్నా ఆస్పత్రిలో మందులు లేవ'ని స్థానికులు చెప్పారు. ఇక చేసేదేమీ లేక ఆ మండుతున్న చెయ్యితోనే అతడు పనిచేయడం మొదలుపెట్టాడు.

ఇంటి దగ్గర మూడో తరగతి చదువుతున్న పిల్లాడిని పక్కింట్లో వాళ్లకి అప్పచెప్పి వచ్చింది భీమవరం నుండి వచ్చిన సోయమ్మ. వచ్చిన దగ్గర నుండి విశ్రాంతి లేకుండా పనిచేయడం వల్ల ఆరోగ్యం



దెబ్బతింది. మూడు రోజులుగా జలుబు, జ్వరంతో బాధపడుతోంది. అయినా పనికి మాత్రం విరామం తీసుకోలేదు. 'ఈ జనాలకి వచ్చిన కష్టం ముందు నా బాధ ఎంత? ఒక్కో ఇంటి ముందు పాడైపోయిన సామాను చూస్తుంటే ఏడుపొచ్చేస్తోంది' అంటూ ఆమె కన్నీళ్లపర్యంతమైంది.

భీమవరం నుండి పది రోజుల క్రితం వచ్చాడు నరేష్. 'వచ్చిన దగ్గర నుండి పగలంతా ఒకటే పని. తిండి, నిద్ర లేదు. దీంతో ఆరోగ్యం దెబ్బతింది. రెండురోజుల నుండి ఒళ్లునొప్పులు, జ్వరం. అయినా పనిచేస్తున్నాను' అని జ్వరంతో బాధపడుతూ చెబుతున్నాడు.



ఇబ్బందులు చాలా ఉన్నాయి

రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన 8 వేల మంది కార్మికులకు సరైన వసతులు కల్పించలేదు. రెండు రోజుల పని ఉందని చెప్పి 12 రోజులుగా పనులు చేయిస్తున్నారు. పీకల్లోతు నీళ్లల్లో పనులు చేశారు. ఆరోగ్యాలు దెబ్బతిన్నాయి. చాలా అవస్థలు పడ్డారు. విజయవాడ ముంపు ప్రాంతంలోనే దాదాపు 2 వేల మంది కార్మికులు బాధితులుగా ఉన్నారు. వారు కూడా విధుల్లో పాల్గొనాల్సివచ్చింది. ఊరంతా శుభ్రం చేస్తున్నా, వాళ్ల ఇళ్లు ఇంకా శుభ్రం చేసుకోలేని స్థితిలో ఇక్కడి కార్మికులు ఉన్నారు. నిస్వార్థంగా సేవ చేసిన ఈ మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం అండగా నిలబడాలి. ప్రోత్సాహకాలు ఇవ్వాలి. అనారోగ్యం పాలైన వారికి చికిత్స ఖర్చులు చెల్లించాలి. ముంపు ప్రాంతంలో పనిచేసినన్ని రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలి.

కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు)

'బందీ' టీజర్ విడుదల




హీరో ఆదిత్య ఓం నటించిన చిత్రం 'బందీ'. శుక్రవారంనాడు ఈ సినిమా నుంచి టీజర్ విడుదలయ్యింది. తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నారు. వెంకటేశ్వరరావు దగ్గుతో కలిసి గల్లీ సినిమా బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మించారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత రఘు తిరుమల మాట్లాడుతూ 'ఇది నాకు మొదటి చిత్రం. ఈ ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నాను.ఆదిత్యం ఓం సపోర్ట్ వల్లే ఈ సినిమాను చేయగలిగా. సినిమా కేవలం ఒక్క క్యారెక్టర్‌తో ఉంటుంది. ఆదిత్య వర్మ అనే పాత్రతోనే ఈ మూవీ ఉంటుంది. ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు సపోర్టు చేసే పాత్రలో ఆదిత్య కనిపిస్తారు. అలాంటి లీగల్ అడ్వైజర్ పాత్రని అడవిలో వదిలేస్తే ఏమి జరుగుతుంది? అనేది ఆసక్తి కరంగా ఉంటుంది. ప్రకృతిని ఎలా కాపాడుతాడు? అన్నది చివరకు చూస్తారు' అని వివరించారు. నిర్మాత కారుమూరు, యూఎస్ డిస్ట్రిబ్యూటర్, వీఎఫ్ఎక్స్ హెడ్ జాకబ్ మాట్లాడారు.

సూర్యకు జోడీగా శ్రియచరణ్



తమిళ హీరో సూర్య నటిస్తున్న కొత్త సినిమాలో హీరోయిన్ శ్రియచరణ్ నటించబోతున్నారు. ఆమె గతంలో తమిళం, తెలుగు, కన్నడ, హిందీ బాషల్లో కథానాయికిగా రాణించిన విషయం తెలిసిందే. రజనీకాంత్‌కు జంటగా శివాజీ చిత్రంలో నటించారు. పెళ్లి తర్వాత కొంత విరామం తీసుకున్నారు. అయితే నటకు మాత్రం దూరం కాలేదు. సూర్య హీరోగా నటిస్తున్న 44 చిత్రంలో శ్రియ నటిస్తున్నారు. ఈ సినిమాకు కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించారు. ఇందులో పూజాహెగ్డే కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. మాదేశ్ దర్శకత్వం వహిస్తున్న సండైక్కారి అనే చిత్రంలో కూడా ఆమె నటించనున్నారు. ఇందులో నటుడు విమల్ కథానాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 31న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇటీవల వెల్లడించింది.

'దేవర'లో ఆ నాలుగు సీన్లు మార్చాల్సిందే!



జూనియర్ ఎన్టీఆర్ హీరోగా, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహించారు. జనతాగ్యారేజ్ తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ఇదే. ఇప్పటికే షూటింగ్ చేసుకున్న ఈ సినిమా ఈనెల 27న థియేటర్లలో సందడి చేయనుంది. ఇటీవల ట్రైలర్ కూడా విడుదలైన విషయం తెలిసిందే. సెన్సార్ కూడా పూర్తయ్యింది. యూ/ఎ సర్టిఫికెట్ జారీచేసేందుకు సెన్సార్ బోర్డు అంగీకరించింది. అయితే నాలుగు మార్పులు చేయాలని సూచించినట్లుగా సమాచారం. ఇందులో ప్రధానంగా భార్య, తల్లిని కడుపులో తన్నడం లాంటి రెండు సీన్లు మార్చాలని ఆదేశించింది. మరో ఫైట్ సీక్వెన్స్‌లో కత్తిపై మనిషి వేలాడుతున్న సీన్ మార్పులు చేయాలని కోరింది. జూనియర్ ఎన్టీఆర్ సొరచేపను స్వారీ చేస్తున్న సీన్‌కు మేడ్ విత్ సీజీఐ అనే డిస్‌క్లైమర్ వేయాలని, ఈ సన్నివేశంలో ఎలాంటి జంతుహింస జరగలేదని టిక్కర్ వేయాలని దేవర బృందానికి సూచించింది. ఈ సినిమా రన్‌టైమ్ 2.58 గంటలు ఉండనుంది. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కీలకపాత్ర పోషిస్తున్నారు. నందమూరి కళ్యాణ రామ్ సమర్పణలో యువసుధ ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఇప్పటికే అడ్వాన్స్ టికెట్ బుకింగ్స్ ఓపెన్ కాగా.. యూఎస్‌లో రికార్డ్ స్థాయిలో అమ్ముడయ్యాయి. సముద్రం బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కించిన ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయనున్నారు.

అక్టోబరు 31న 'బఘీరా'



కన్నడ నటుడు శ్రీమురళి హీరోగా వస్తున్న తాజా చిత్రం 'బఘీరా' ఈ సినిమాకు 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ కథను అందిస్తున్నారు. డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నారు. హెూంబలే ఫిల్మ్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాను 2024 అక్టోబర్ 31న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి పోస్టర్ విడుదలచేశారు.

మనసున్న తల్లి కథ



ఓ మధ్య తరగతి తల్లి చుట్టూ తిరిగే కుటుంబ కథతో 'తల్లి మనసు' చిత్రం తెరకెక్కుతోంది. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా ఈ చిత్రం రూపొందిస్తున్నారు. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. ఈ సినిమాతో వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. హైదరాబాద్ లోని వివిధ లొకేషన్స్‌లో శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం రెండు పాటలతో పాటు 80 శాతం పూర్తయింది. ఈ విషయాన్ని నిర్మాత ముత్యాల అనంత కిషోర్ తెలియజేశారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, 'ఓ మంచి చిత్రాన్ని అందించాలన్న తపనతో మా అబ్బాయి నిర్మాతగా చేస్తున్న చిత్రమిదని, ఫ్యామిలీ ప్రేక్షకులతో పాటు యూత్‌ను ఆకట్టుకునేలా ఈ చిత్రం ఉంటుందని అన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ, వాస్తవ జీవితానికి దగ్గరగా, ఓ మధ్య తరగతి తల్లి పడే తపన, సంఘర్షణను ఇందులో ఆవిష్కరిస్తున్నామని చెప్పారు.

రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు మూసివేత

- మార్చిలో ఒకటి.. తాజాగా మరొకటి
- మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్‌తో కేంద్రం దాగుడుమూతలు



ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉక్కు ఉత్పత్తిలో కీలకమైన బ్లాస్ట్ ఫర్నేస్ -3ని గురువారం రాత్రి యాజమాన్యం మూసివేసింది. ప్లాంట్ మూతపడుతుందా ? అన్న అనుమానాలు అందరిలోనూ తలెత్తుతున్నాయి. 2021 జనవరిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ విషయమై నిర్ణయం చేయగా నాటి నుంచి కార్మికవర్గం పోరాడుతూనే ఉంది. 1310 రోజులుగా మోడీ సర్కారు నిర్ణయాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నా కేంద్రంలో చలనం లేదు. సెయిల్ అధికారులు, ఎన్‌ఎండిసి అధికారులతో తాజాగా కేంద్రం చర్చలు చేపట్టింది. ఈ క్రమంలో ప్లాంట్‌కు చెందిన డైరెక్టర్ పర్సనల్, డైరెక్టర్ ఫైనాన్స్, డైరెక్టర్ కమర్షియల్ అంతా వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లోనే ఉండగా, గతంలో బ్లాస్ట్ ఫర్నేస్‌ను మూసేసిన పాత ఆపరేషన్స్ డైరెక్టర్ సక్సేనాను తాజా చర్చల్లో కేంద్రం కూర్చోబెట్టడంపై కార్మికులు భగ్గుమంటున్నారు.

సింగిల్ ఫర్నేస్ ఆపరేషన్స్ ఎన్నాళ్లు...!

2021లో కేంద్రం స్టీల్‌ప్లాంట్‌ను వ్యూహాత్మక అమ్మకానికి పెట్టింది మొదలు బ్లాస్ట్ ఫర్నేస్‌ల విషయంలో దాగుడుమూతలు ఆడుతూనే ఉంది. 2022 జనవరిలో బిఎఫ్-3ను మూసేసింది. తర్వాత 2024 ప్రారంభంలో కార్మికుల నిరసనలతో దీన్ని పున:ప్రారంభించింది. బిఎఫ్-1ను ఈ ఏడాది మార్చిలో యాజమాన్యం మూసేసింది. తాజాగా బిఎఫ్-3ని గురువారం రాత్రి మూసివేసింది. బిఎఫ్-2 మాత్రమే ప్రస్తుతం రన్ అవుతోంది. దీంతో రోజువారీ ఉత్పత్తి మరింత తగ్గనుంది. పరిమితమైన రా మెటీరియల్‌తో నెల రోజులుపాటు ఒక్క ఫర్నేస్‌పై ప్లాంట్‌ను నడపొచ్చు. ఈ క్రమంలో కేంద్రం చేసే ఆర్థిక సాయం, అందించాల్సిన ముడిసరుకుపైనే ప్లాంట్ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి : అయోధ్యరామ్


కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యాన జరుగుతున్న చర్చల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జోక్యం చేసుకుని ప్లాంట్ ప్రయివేటీకరణను నిలువరించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో - కన్వీనర్ జె.అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. విశాఖ ఎంపి శ్రీభరత్, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్లాంట్ రక్షణకు కట్టుబడాలన్నారు.

భయపడినంతా అయ్యింది : ఎంపి విజయసాయిరెడ్డి

చంద్రబాబు హయాంలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు అనుకున్నంత పనీ అయ్యిందని, బ్లాస్ట్ ఫర్నేస్ - 3ని మూసేసి ఉద్యోగుల గొంతు కోయాలని చూడడం దారుణమని, స్టీల్‌పై ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయని వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి తన సోషల్ మీడియాలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఇండియా-సి 525/10

- తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్
- కుప్పకూలిన ఇండియా-డి
- ఇండియా-ఎ బౌలర్ల ధాటికి 183కు ఆలౌట్
- దీటుగా ఆడుతున్న ఇండియా-బి
- దులీప్ ట్రోఫీ మ్యాచ్



ప్రజాశక్తి - అనంతపురం

అనంతపురం : దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో ఇండియా-సి భారీ స్కోరు చేసింది. ఇషాన్ కిషన్ (111), రుతురాజ్ (58), సాయి సుదర్శన్ (43), పాటిదార్ (40) సహా ఇంద్రజిత్ (78), మానవ్ (82), అన్షుల్ (38) మెరవటంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 525 పరుగులు చేసింది.

ఇండియా-ఎ బౌలర్ల ధాటికి ఇండియా-డి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 183 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఇండియా-ఎ జట్టుకు 107 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఇండియా-ఎ జట్టు బ్యాట్స్‌మెన్లు ప్రతమ్ సింగ్, మయాంక్ అగర్వాల్ అర్ధ సెంచరీలు చేశారు. మరో మ్యాచ్‌లో ఇండియా-సి జట్టు భారీ స్కోర్ చేసింది. ఇండియా-బి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో దీటుగా జవాబిచ్చింది. శుక్రవారం అనంతపురం ఆర్‌డిటి స్పోర్ట్స్ విలేజ్‌లో ఉన్న రెండు మైదానాల్లో రెండో రౌండ్ దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో భాగంగా ఇండియా-ఎ, డి ఒక గ్రౌండ్‌లో , ఇండియా బి, సి జట్లు మరో గ్రౌండ్‌లో తలపడ్డాయి.

రాణించిన అఖీబ్, ఖలీల్

ఇండియా-ఎ జట్టు బౌలర్లు ఖలీల్ అహ్మద్, అఖీబ్ ఖాన్ చెరో మూడు వికెట్లు తీసుకుని ఇండియా-డి జట్టును స్వల్పస్కోర్‌కు పరిమితం చేశారు. మిగతా బౌలర్లు ప్రసిద్ధ్ కృష్ణ, తనుష్, సామ్స్ చెరో వికెట్ తీసుకున్నారు. ఇండియా-డి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 52.1 ఓవర్లలో 183 పరుగులు చేసింది. జట్టులో దేవదత్ పడిక్కల్ 92 (15 ఫోర్లు), హర్షిత్ రాణా 31, రికీ బుయీ 23 పరుగులు చేయగా, మిగితా వారు పెద్దగా రాణించలేదు. ఇండియా-ఎ జట్టుకు 107 పరుగుల ఆధిక్యత లభించింది.

మయాంక్, ప్రతమ్ సింగ్ అర్ధసెంచరీలు

అనంతరం ఇండియా-ఎ జట్టు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి ఆటముగిసే సమయానికి వికెట్ నష్టానికి 115 పరుగులు చేసింది. ఓపెనర్లు ప్రతమ్ సింగ్ 82 బంతుల్లో 6 బౌండరీలతో 59 పరుగులు, కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 87 బంతుల్లో ఎనిమిది ఫోర్లతో మెత్తం 56 పరుగులు చేశారు.

ఇండియా- సి భారీ స్కోర్

ఇండియా-సి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 525 పరుగుల భారీ స్కోర్ చేసింది. జట్టులో ఆల్‌రౌండర్ మవన్ సుతార్ 156 బంతుల్లో 11 బౌండరీలు, మూడు సిక్సర్ల సహాయంతో 82 పరుగులు చేశారు. అన్షుల్ కాంబోజ్ 38, మయాంక్ మార్కండే 17 పరుగులు చేశారు. ఇండియా-బి జట్టు బౌలర్లలో ముకేష్ కుమార్ నాలుగు, రాహుల్ చాహర్ నాలుగు , నవదీప్‌షైనీ, నితీష్‌కుమార్‌రెడ్డి చెరో వికెట్ తీసుకున్నారు. ఇండియా-బి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో దీటుగా జవాబిచ్చింది. కెప్టెన్ అభిమన్యు మిథున్ 91 బంతుల్లో నాలుగు ఫోర్లు, సిక్సర్‌తో 51 పరుగులు, నారాయణ్ జగదీశన్ 126 బంతుల్లో 8 ఫోర్లతో 67 పరుగులు చేశారు. ఇండియా బి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 124 పరుగులు చేసింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68